ఆదివారం
గత వారంలోని జిల్లాల వార్తలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM


30-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 300, పేజీలు : 10+4 వెల : 6.50

ఉజ్జయిని బయలు దేరిన రాహుల్ జోడోయాత్ర

కులాల కుమ్ములాటలో ఆప్ సిఎం అభ్యర్థి గాద్వి ఎదురీత

5లో

## కరోనా వాక్సిన్‌తో మరణిస్తే మా బాధ్యత కాదు



'సుప్రీం'లో కేంద్రం అఫిడవిట్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** కరోనా రక్షణ టీకా తీసుకున్న తర్వాత ఏవైనా తీవ్ర దుష్ప్రభావాలు ఎదురైతే అందుకు తమ బాధ్యత ఉండబోదని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కరోనా టీకా తీసుకున్న వ్యక్తి ≫2

## రేపటి నుంచి రిటైల్ డిజిటల్ రూపాయి



పైలట్ ప్రాజెక్టుగా 4 బ్యాంకుల్లో షురూ

**ముంబయి:** దేశంలో డిజిటల్ రూపాయిని వాడుకలోకి తెచ్చేందుకు ఆర్‌బిఐ మరో అడుగు ముందుకు వేయనున్నది. డిసెంబర్ 1 నుంచి రిటైల్ డిజిటల్ రూపాయిని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించనున్నట్లు ఆర్‌బిఐ ≫2

# కొలువుల జాతర

## 16,940 పోస్టుల భర్తీకి ఉత్తర్వులు



వచ్చే నెలలో 3 నోటిఫికేషన్లు...

8 నుంచి పోలీసు అభ్యర్థుల ఫిజికల్ టెస్టులు

వరుసగా ఖాళీల భర్తీకి కార్యాచరణ

జనార్ధన్‌రెడ్డితో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్29:** ఇకవరుస నోటిఫికేషన్లతో నిరుద్యోగులకు రాష్ట్రంలో ప్రభుత్వం శుభవార్త ప్రకటించే దిశగా సన్నాహాలు చేస్తోంది. సిఎం కెసిఆర్ ప్రకటించిన 80వేల పోస్టుల ఖాళీలను గడువులోగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు తుది దశకు చేరుకున్నాయి. ఆర్థిక శాఖ అనుమతులతో అన్ని నియామక సంస్థలు కార్యాచరణ వేగవంతం చేస్తున్నాయి. డిసెంబర్ 8 నుంచి పోలీస్ నియామక అర్హత అభ్యర్థుల ఫిజికల్ టెస్టులు ప్రారంభం కానుండగా, త్వరలో గ్రూప్-1 మెయిన్స్ నిర్వహించనున్నారు. గ్రూప్-1 మెయిన్స్‌ను జనవరి,ఫిబ్రవరిలో నిర్వహించేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. మొత్తంగా 60,929 పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతులు జారీ చేయడంతో నోటిఫికేషన్ల జారీ దిశగా ప్రభుత్వం విస్తృత చర్యలు తీసుకుంటోంది. మిగిలిన 16,940 ఉద్యోగాలకు త్వరలో ఆర్థికశాఖ పరిపాలనా అనుమతులకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో వచ్చే డిసెంబర్ నెలలోనే గ్రూప్ 2,గ్రూప్3,గ్రూప్4 ఉద్యోగ నోటిఫికేషన్లను జారీ చేయనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. నోటిఫికేషన్ల జారీకి వీలుగా టిఎస్‌పిఎస్సీ రోజు సమావేశాలను నిర్వహిస్తోంది.34శాఖల అధికారులతోసంప్రదింపులతో పోస్టుల భర్తీకి ఉన్న అన్ని అడ్డంకులను తొలగించుకుంటూ ముందుకు సాగుతున్నది. ≫2



భైంసాలో మంగళవారం నిర్వహించిన బిజెపి బహిరంగ సభకు హాజరైన జనం

# వచ్చేది బిజెపి సర్కారే

## భైంసా రావాలంటే వీసా కావాలా?



సభలో ప్రసంగిస్తున్న బండి సంజయ్

రాష్ట్రంలో తలసరి అప్పు 1.2 లక్షలు

అధికారంలోకి వస్తే అల్లర్ల కేసులు ఎత్తివేస్తాం.. ఉద్యోగాలిస్తాం..

నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తాం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా 5వ విడత మహాపాదయాత్ర బహిరంగ సభను భైంసాకు మూడు కిలోమీటర్ల దూరంలో మంగళవారం రోజు నిర్వహించారు. కేసీఆర్‌కు మూడిందని.. వచ్చేది బీజేపీ సర్కారే అని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్ పేర్కొన్నారు. భైంసా సమీపంలో జరిగిన బహిరంగ సభలో బండిసంజయ్ మాట్లాడుతూ వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని, బీజేపీ అధికారంలోకి రాగానే భైంసా పేరును ≫7



వివేకా హత్య కేసు

## తెలంగాణకు బదిలీ

సుప్రీం కోర్టు ఆదేశం

**విజయవాడ, నవంబరు29, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ తెలంగాణాకు బదిలీ అయింది.ఈ కేసులో మంగళవారం సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. కేసును హైదరాబాద్‌లోని సీబీఐకోర్టుకు బదిలీ చేస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది.ఈ విచారణపై హతుడైన వివేకానందరెడ్డి కుమార్తె,భార్య అసంతృప్తిగా ఉన్నందున ప్రాథమిక హక్కులను పరిగణనలోకి తీసుకుని కేసును కడప న్యాయస్థానం నుంచి హైదరాబాద్ బదిలీ చేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఆర్‌షా వెల్లడించారు.ఈ తీర్పు సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మరణించిన వ్యక్తిత కుమార్తె.భార్యత ≫2

ఫాం హౌస్ కుట్ర కేసు:


## విచారణకు విరామం

రఘురామ విచారణ వాయిదా వేసిన సిట్

హైకోర్టుకు నివేదిక

**హైదరాబాద్, నవంబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ విచారణకు తాత్కాలిక విరామం ఏర్పడింది. గడచిన వారం రోజులుగా పలువురిని విచారించిన సిట్ అధికారులు మంగళవారం విచారణకు విరామం ఇచ్చారు. మంగళవారం నాటి విచారణకు ముందుగా అనుకున్న ప్రకారం ఏపిలోని నర్సాపురం వైకాపా రెబల్ ఎంపి రఘురామ కృష్ణంరాజు రావాల్సి వుంది. అయితే చివరి నిమిషంలో ఆయనను విచారణకు ప్రస్తుతం రావాల్సిన అవసరం లేదని, అవసరం వున్నపుడు ముందుగా సమాచారం ఇస్తామని, అప్పుడు రావాలని సిట్ అధికారులు మెయిల్ ద్వారా సమాచారం పంపారు. ఈ విషయాన్ని ఢిల్లీలో వున్న రఘురామ కృష్ణంరాజు ≫7

# 3 ప్రాజెక్టులకు ఓకే



ముక్తేశ్వర ఎత్తిపోతల, చనాక కోరాట బ్యారేజీ, చౌటుపల్లి ఎత్తిపోతల స్కీంలకు కేంద్ర జలశక్తి శాఖ ఆమోదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్29:** గత ఏడాది జులైలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్లలో కేంద్ర ప్రభుత్వం ఆమోదం లేని ప్రాజెక్టుల జాబితాలో ఉన్న మూడు ప్రాజెక్టులకు మంగళవారం కేంద్ర టెక్నికల్ అడ్వైజరీ కమిటీ (టిఏసీ) ఆమోదం తెలిపింది. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మూడు ప్రాజెక్టులకు ఆమోదం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఆమోదం పొందిన ప్రాజెక్టుల వివరాలు ఇలా ఉన్నాయి. ముక్తేశ్వర(చిన్న కాళేశ్వరం) ఎత్తిపోతల పథకం(భూపాలపల్లి జిల్లా), ఛనాక కోరాట బ్యారేజీ(ఆదిలాబాద్ జిల్లా), చౌటుపల్లి హనుమంతరెడ్డి ఎత్తిపోతల పథకం(నిజామాబాద్ జిల్లా).ఈ ప్రాజెక్టుల ఆమోదానికి సంబంధించి అడ్వైజరీ కమిటీ మినిట్స్ త్వరలోనే జారీ చేయనున్నట్లు కేంద్రం ఓ ప్రకటనలో పేర్కొంది. చిన్న కాళేశ్వరం ద్వారా నాలుగున్నర టిఎంసీల నీటిని ఎత్తిపోసి చెరువులను నింపి మహదేవ్‌పూర్,కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు మండలాలకు సాగు,తాగునీరు ఇవ్వాలన్నది లక్ష్యం. కమ్మర్‌పల్లి,మోర్తాడ్,వైరా మండలాల్లోని 11వేల ఎకరాలకు సాగునీరు అందించేలా చౌటుపల్లి హన్మంతరెడ్డి ఎత్తిపోతలను చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లాలోని 13వేల ఎకరాలకు తాగునీరు,81గ్రామాలకు తాగునీరు ఇచ్చేలా పెన్‌గంగ నదిపై ఛనాకా-కోరాట ఆనకట్టను చేపట్టారు. ఈ ప్రాజెక్టులపై ఏపీ లేవనెత్తిన అభ్యంతరాలపై మరోసారి సమీక్షించిన కేంద్ర జల సంఘం.. మూడు ప్రాజెక్టులకు సాంకేతిక,ఆర్థిక అనుమతులు ఇవ్వవచ్చునని సిఫారసు చేస్తూ సలహా మండలికి పంపింది. ఈ సిఫార్సులపై టీఏసీ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గెజిట్ నోటిఫికేషన్‌లో ఆమోదం పొందని ప్రాజెక్టుల జాబితాలో ఉన్న ప్రాజెక్టులకు సంబంధించి డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)లను సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం సూచించిన విషయం తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం 2021 సెప్టెంబర్‌లో కేంద్ర జల సంఘానికి,గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డుకు డీపీఆర్లను రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. కేంద్ర జల సంఘంలోని వివిధ విభాగాలు ఈ డీపీఆర్లను కూలంకశంగా పరిశీలించి చివరకు ఆమోదం తెలిపాయి. అనంతరం గోదావరి బోర్డు పరిశీలన కోసం పంపించగా, ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిన 13వ బోర్డు సమావేశంలో ఈ ప్రాజెక్టుల గురించి చర్చ జరిగింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ మూడు ప్రాజెక్టులను వ్యతిరేకించినప్పటికీ, బోర్డు తన రిమార్కులతో మళ్లీ కేంద్ర జల సంఘానికి పంపించింది. మంగళవారం జరిగిన అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఈ మూడు ప్రాజెక్టులపై వివరమైన చర్చ జరిగింది. సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు సమాధానాలిచ్చారు.
ఈ సమాధానాలకు సంతృప్తి చెంది ఈ మూడు ప్రాజెక్టులకు ఆమోదం తెలుపనున్నట్లు కమిటీ ≫2



మంగళవారం హైదరాబాద్‌లో షర్మిలను అరెస్టు చేస్తున్న పోలీసులు



షర్మిల కారులో ఉండగానే టోయింగ్ వెహికిల్‌తో తరలిస్తున్న దృశ్యం

# షర్మిల అరెస్టు, బెయిల్

ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తం

మధ్యాహ్నం నుంచి హైదరాబాద్‌లో హైటెన్షన్

షర్మిల కారులో ఉండగానే టోయింగ్ వాహనంతో పిఎస్‌కు తరలింపు

పంజాగుట్ట పిఎస్‌లో షర్మిల సహా ఆరుగురిపై కేసు

పాదయాత్రకు హైకోర్టు అనుమతి, సిఎం కెసిఆర్‌పై వ్యాఖ్యలు చేయొద్దని సూచన

న్యాయం గెలిచింది: విజయమ్మ దీక్ష విరమణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్29:** నాంపల్లి కోర్టులో వైయస్సార్ టిపి అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు ఊరట దక్కింది. మంగళవారం రాత్రి కోర్టు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది. షర్మిలతో పాటు మరో ఐదుగురికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. సిఎం క్యాంప్ ఆఫీస్ ముందు న్యూసెన్స్ క్రియేట్ చేయడంతో పాటు డ్యూటీలో ఉన్న పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసులు పెట్టారు. షర్మిలతో పాటు వైఎస్ఆర్‌టీపీకి చెందిన మరో ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. షర్మిలకు బెయిల్ మంజూరు కావడంతో విజయమ్మ దీక్షను విరమించారు. న్యాయం గెలిచిందని చెప్పారు. దీంతో లోటస్‌పాండ్‌లో వైఎస్సార్టీపీ కార్యకర్తలు సంతోషంతో కేరింతలు, నినాదాలు చేశారు. షర్మిల అరెస్ట్‌తో రోజంతా హైదరాబాద్‌లో హైటెన్షన్ క్రియేట్ అయ్యింది. సోమవారం వరంగల్ జిల్లా నర్సంపేట్‌లో టిఆర్ఎస్ దాడి ఘటన నేపథ్యంలో ఆమె ప్రగతిభవన్ ముట్టడికి యత్నించగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. నర్సంపేట దాడిలో ధ్వంసమైన కారును సెల్ఫ్‌డ్రైవింగ్ చేస్తూ ప్రగతిభవన్ వెళ్తున్న షర్మిలను సోమాజిగూడ చౌరస్తాలో పోలీసులు ≫2

ఐఇడి బాంబు పేలి

## జవాన్‌కు గాయాలు

**చర్ల, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా గూసూరు బ్లాక్ పరిధిలో వెల్గంమ్ అటవీ ప్రాంతంలో కూంబింగ్‌కు వెళ్ళిన పోలీసులనే లక్ష్యంగా చేసుకుని అమర్చిన ఐఈడీ బాంబు పేలి ఓ జవాన్ గాయపడ్డాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వెల్గం అటవీప్రాంతంలో మావోయిస్టులు ఉనికిని పసిగట్టిన సిఆర్‌పీఎఫ్ జవాన్లు మావోయిస్టులే లక్ష్యంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పోలీసుల రాకను ముందుగానే పసిగట్టిన మావోలు ఆ ప్రాంతంలో ఐఈడీ బాంబులను అమర్చారు. కూంబింగ్ నిర్వహించే క్రమంలో ఐఈడీ బాంబుపై అనుకోకుండా కాలువేయడంతో అది ప్రమాదవశాత్తు పేలింది. ఈ ఘటనలో దీపక్‌పస్వాన్ అనే జవాన్ గాయపడ్డారు. దీంతో సహచరులు దగ్గరలోని వైద్యశాలకు తరలించారు. ఇతను బీహార్‌వా సిగా తెలిసింది. ఆ ప్రాంతంలో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

# కోటిన్నర మందికి కంటి పరీక్షలు

జనవరి 18 నుంచి ప్రారంభించాలి

1500 బృందాలతో వైద్య శిబిరాలు

రెండో దశ 'కంటి వెలుగు' సమీక్షలో మంత్రి హారీష్



**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జనవరి 18 నుంచి ప్రారంభించనున్న కంటి వెలుగు రెండో దఫా కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని.. ఎక్కడ ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 వైద్య బృందాల ద్వారా కోటిన్నర మందికి ఉచిత కంటి పరీక్షలను నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కంటివెలుగు రెండోదఫా అమలుపై మంత్రి హరీష్ రావు మంగళవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కార్యాలయంలో సమీక్షసమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో టీఎస్ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఏఎం రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, సీఎం ఓఎస్డీ గంగాధర్, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, సరోజినిదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ నివారించదగిన అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంలో భాగంగా వచ్చే ఏడాది జనవరి 18న ప్రారంభించనున్న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేసేందుకు అన్ని విధాలా సన్నద్ధమై ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజల కంటి సమస్యలను దూరం చేయాలని సీఎం కేసీఆర్ ఆగస్టు15, 2018లో కంటి వెలుగు మొదటి దఫా కార్యక్రమం ప్రారంభించారని మంత్రి గుర్తు చేశారు. మొదటి విడతలో సత్ఫలితాలను ఇవ్వడంతో ఇప్పుడు మరోసారి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కంటి వెలుగు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 200 కోట్లు ఖర్చు చేయనుందన్నారు. మొదటి విడతలో1.50 కోట్ల మందికి కంటి పరీక్షలు చేసి 50 లక్షల మందికి కళ్ళద్దాలను పంపిణీ చేయగా.. రెండో దఫా కంటి వెలుగులో 1.50 కోట్ల మందికి పరీక్షలు నిర్వహించి 55 లక్షల మందికి అద్దాలు పంపిణీ చేయాలని ≫2



## మాదక ద్రవ్యాలతో భారత్‌లోకి పాక్ డ్రోన్

కూల్చివేసిన భారత మహిళా బలగాలు

**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఇరు దేశాల మధ్య శాంతి స్థాపనకు భారత్ ఎంతగా ప్రయత్నిస్తున్నదో, పాకిస్థాన్ అంతగా ఉగ్రవాద చర్యలకు పాల్పడుతూనే ఉంది. భారత సరిహద్దు ప్రాంతాలకు తన డ్రోనులను పంపుతూ సరిహద్దు బలగాలపై దాడుల చేయడం, ≫2



న్యూఢిల్లీలో జరిగిన 59వ ఆసియా పసిఫిక్ బ్రాడ్‌కాస్టింగ్ యూనియన్ సమావేశంలో కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్

# కొలువుల జాతర

≫ మరో 16,940 పోస్టులకు త్వరలోనే నియామకానికి ఉత్తర్వులు జారీ చేసేందుకు సిద్దంగా ఉన్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ వెల్లడించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు వివిధ శాఖల్లో వివిధ కేటగిరి కింద 60,929 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. మంగళవారం బిఆర్‌కెఆర్ భవన్‌లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌పై టిపిపిఎస్‌సి చైర్మన్ డా.బి.జనార్థన్‌రెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశమై పలు శాఖల్లో నియామక ప్రక్రియను సమీక్షించారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉద్యోగ నియామకాలు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు, రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ రిక్రూట్‌మెంట్ బోర్డు తదితర రిక్రూట్‌మెంట్ ఏజెన్సీల ద్వారా భర్తీ జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. నియామకాల ప్రక్రియలో సమయపాలన ఖచ్చితంగా పాటించడంతో పాటు, రిక్రూట్‌మెంట్ ప్రక్రియ త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సర్వీస్ రూల్స్‌లో చేపట్టాల్సిన మార్పులు పూర్తి చేసి అవసరమైన అన్ని వివరాలను టిఎస్‌పిఎస్‌కి వెంటనే సమాచారం అందిస్తే, వాటి ఆధారంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ వచ్చే నెలలో నోటిఫికేషన్ జారీచేస్తుందన్నారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియను ప్రతి రోజు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమక్షా సమావేశంలో ఆర్థిక శాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, స్పెషల్ సిఎస్ శాంతికుమారి, జిఏడి కార్యదర్శి శేషాద్రి, పిపిసిఎఫ్ ఆర్ఎం.డోబ్రియాల్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి రవిగుప్తా, ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఎస్‌పిడి రాహుల్‌బొజ్జలతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**గ్రౌండ్ వాటర్ శాఖలో 57 పోస్టులకు నోటిఫికేషన్**

తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు మరో శుభవార్త, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం మరో రెండు నోటిఫికేషన్లు వెలువడ్డాయి. గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌లో ఖాళీల భర్తీ కోసం రెండు నోటిఫికేషన్లు వెలువడ్డాయి. గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌లో గెజిటెడ్ మరియు నాన్ గెజిటెడ్ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరో రెండు నోటిఫికేషన్లను జారీ చేసింది. గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాల భర్తీ కోసం మంగళవారం ఈ రెండు నోటిఫికేషన్లను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసింది. 32 గెజిటెడ్ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ నంబర్ 17/2022ను 25నాన్ గెజిటెడ్ పోస్టులకు గానూ నోటిఫికేషన్ నంబర్ 18/2022ను కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ మంగళవారం జారీ చేశారు. అభ్యర్థులు నోటిఫికేషన్ల పూర్తి వివరాలకు కమిషన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని కమిషన్ కార్యదర్శి సూచించారు.

# భారత్‌లోకి పాక్ డ్రోన్

≫ లేదా మన దేశంలోని తన అనుచరులకు ఆయుధాలు, మాదకద్రవ్యాల సరఫరాను కొనసాగిస్తూనే ఉంది పాక్. సోమవారం రాత్రి కూడా అదే తరహాలో మాదక ద్రవ్యాలను మన దేశంలోకి తరలించేందుకు ప్రయత్నించింది పాక్. అయితే సరిహద్దు భద్రతా దళానికి చెందిన మహిళా బృందం పాక్‌కు చెందిన డ్రోన్‌ను కూల్చివేశారు. పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లాలో 3.1 కిలోల మాదక ద్రవ్యాలతో భారత్‌లోకి దూసుకెళ్తున్న పాక్ డ్రోన్‌ను కాల్చివేసి డ్రగ్స్ స్మగ్లింగ్ ప్రయత్నాన్ని విఫలం చేసినట్లు బిఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. సోమవారం రాత్రి 11 గంటలకు అమృత్‌సర్ నగరానికి ఉత్తరాన 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న చహర్‌పూర్ గ్రామ సమీపంలోని భారత భూభాగంలోకి ప్రవేశించడాన్ని బిఎస్ఎఫ్ మహిళా బృందం గమనించారు. వెంటనే దానిపై కాల్పులు జరిపామని వారు తెలిపారు. బిఎస్ఎఫ్ మహిళా బలగాలు గస్తీ కాస్తున్న సమయంలో వారు అమృత్‌సర్ ప్రాంతంలో ఈ డ్రోన్‌ను వారు గుర్తించారు. దానిలో సుమారు 3.11 కిలోల మాదక ద్రవ్యాలు ఉన్నాయని, ఆ డ్రోన్ 18 కిలోల బరువు ఉందని వారు తెలిపారు. డ్రోన్ కింద భాగంలో తల్లటి పాలథిన్ కవర్‌లో మాదక ద్రవ్యాలను పెట్టారని వారు అన్నారు. అమృత్‌సర్ సరిహద్దు ప్రాంతంలో డ్రోన్ ఎగరడాన్ని బిఎస్ఎఫ్ మహిళా బలగాలు గమనించాయి. వెంటనే అప్రమత్తమైన దళాలు డ్రోన్‌ను పట్టుకుని డ్రగ్స్ స్మగ్లింగ్ ప్రయత్నాన్ని విఫలం చేయగలిగాయి. డ్రోన్‌ను మహిళా సిబ్బంది కూల్చివేశారు అని ఫోర్స్ ప్రతినిధి తెలిపారు. కాగా నవంబరు 25న అమృత్‌సర్‌లోని దేశ సరిహద్దు సమీపంలో కూడా బిఎస్ఎఫ్ దళాలు పాకిస్థాన్ డ్రోన్‌ను కూల్చివేశాయి.

# తెలంగాణ ద్రోహుల అడ్డా కాంగ్రెస్ పార్టీ: కల్వకుంట్ల కవిత ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్29:** తెలంగాణ కోసం జరిగిన ప్రతీ బలిదానం కాంగ్రెస్‌పార్టీ చేసిన హత్యేనని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ట్వీట్ చేశారు. తెలంగాణ ద్రోహులకు అడ్డా కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ బిడ్డల బలిదానాలకు కారణమే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. రాష్ట్రాన్ని ఇస్తామని చెప్పి వెనక్కి తగ్గి రాష్ట్ర ఏర్పాటుపై కాలయాపన చేసినందుకే వేలాది మంది తెలంగాణ యువకులు రాష్ట్రసాధన కోసం బలిదానంచేశారన్నారు.ప్రజా పోరాటాలను అపహాస్యం చేయడంఅలవాటుగా మార్చుకున్న కాంగ్రెస్ పార్టీని దేశమంతా ప్రజలు తిరస్కరిస్తున్నా బుద్ధి రావడం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కోసం పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం ప్రారంభించిన కెసిఆర్.. దేశంలోని 39 పార్టీల మద్దతు కూడగట్టి,యుపిఏ ప్రభుత్వం మెడలు వంచి, తెలంగాణ తెచ్చారని కవిత అన్నారు.సొంత నియోజకవర్గం అమేథీలో గెలుస్తానని నమ్మకం లేక మీ నాయకుడు రాహుల్ కేరళ రాష్ట్రం వాయినాడ్ వెళ్లారని ఆరోపించారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:29/11/22

DAY - SINGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 143638
2nd Prize Rs.7000/- 30107
3rd Prize Rs.3500/-
17071 20191 32253 35433 42939
63457 67131 69853 71763 87716
4th Prize Rs.200/-
0521 1703 3682 4984 6983 7277 8251
8411 9295 9487
5th Prize Rs.100/-
0614 3248 4473 4810 6178 6786 7364
8043 9102 9293
6th Prize Rs.50/-
0050 1459 2689 4152 5906 7600 9059
0093 1558 2882 4394 5945 7693 9082
0355 1649 2893 4410 5965 7754 9152
0510 1739 3009 4514 6032 7798 9158
0560 1821 3034 4518 6529 7987 9341
0650 1912 3159 4777 6557 8030 9360
0727 1935 3404 5011 6607 8054 9389
0838 2123 3699 5083 6767 8176 9427
0920 2208 3731 5090 7134 8183 9602
0926 2259 3790 5152 7209 8370 9901
0963 2265 3826 5261 7213 8531
0989 2545 3843 5358 7438 8555
1051 2596 3892 5464 7545 8707
1096 2661 3908 5616 7560 8825
1125 2677 4131 5800 7597 8911

DAY - KUIL SERIES Dr No:163
1st Prize Rs.100000/- 675124
2nd Prize Rs.7000/- 52538
3rd Prize Rs.3500/-
00579 05870 16404 18379 23772
51650 52073 74026 84428 85919
4th Prize Rs.200/-
0712 1191 1415 3893 5802 6289 7843
8559 9075 9674
5th Prize Rs.100/-
1061 2902 3526 5474 5864 6293 6881
7267 7825 9768
6th Prize Rs.50/-
0055 1487 3169 4419 5992 7120 8518
0074 1651 3226 4472 6008 7140 8672
0245 1775 3334 4552 6127 7146 8722
0377 1800 3363 4556 6211 7151 8792
0391 1806 3548 4626 6248 7251 8916
0563 1951 3554 5053 6260 7401 9132
0604 2072 3649 5101 6280 7430 9378
0807 2106 3874 5408 6334 7477 9408
0828 2466 3894 5490 6424 7486 9618
0914 2576 3998 5592 6645 7531 9914
0962 2609 4147 5715 6752 7789
1128 2807 4171 5737 6776 7901
1157 2811 4310 5793 6833 8169
1188 2819 4340 5810 6888 8293
1353 3072 4418 5820 7060 8435

**ROSA DEER SUPER TUESDAY**
DrawDate on:29/11/22

DAY - ROSA SERIES Dr No:163
1st Prize Rs.100000/- 295685
2nd Prize Rs.7000/- 38846
3rd Prize Rs.3500/-
01318 36654 60487 66092 79256
83860 84179 94230 95738 95837
4th Prize Rs.200/-
2567 2924 4417 5018 5072 5782 6252
7184 8955 9677
5th Prize Rs.100/-
0035 0603 0835 2240 3417 3550 3586
4834 5785 6400
6th Prize Rs.50/-
0065 1126 3067 4615 6295 7499 8803
0073 1257 3327 4639 6385 7505 8860
0116 1265 3419 4729 6526 7767 8964
0124 1428 3636 5114 6539 7881 9073
0148 2206 3837 5191 6544 7917 9136
0216 2301 3904 5269 6570 8091 9283
0304 2357 4106 5654 6723 8220 9351
0315 2496 4111 5667 6725 8337 9394
0385 2498 4192 5709 6740 8382 9484
0643 2649 4305 5899 6744 8538 9505
0755 2745 4341 5965 6781 8578
0800 2873 4355 6011 6837 8579
0820 2892 4489 6197 6897 8611
0895 2918 4512 6225 7357 8615
1001 3023 4553 6255 7393 8658

DAY - DEER SERIES Dr No:163
1st Prize Rs.100000/- 593612
2nd Prize Rs.7000/- 42910
3rd Prize Rs.3500/-
06769 21113 25639 34796 53888
56634 58447 67473 85389 92133
4th Prize Rs.200/-
0199 0743 2476 2719 3334 5730 6401
8114 8706 9743
5th Prize Rs.100/-
0395 1321 1510 2832 3490 3574 3747
6426 7149 9013
6th Prize Rs.50/-
0108 1361 2925 4744 6213 7481 8933
0146 1556 3140 4879 6259 7516 8988
0227 1600 3219 5076 6638 7550 9006
0263 1635 3270 5237 6643 7762 9187
0268 1739 3625 5303 6758 7902 9312
0382 1909 3663 5353 6801 7950 9439
0427 2051 3825 5519 6919 7986 9485
0513 2213 3980 5645 6929 8012 9624
0523 2365 4085 5731 6992 8073 9769
0791 2375 4145 5774 7138 8280 9854
1066 2377 4177 5804 7151 8315
1071 2447 4202 5812 7173 8427
1167 2603 4275 5910 7188 8491
1231 2634 4439 5927 7297 8634
1257 2845 4589 6067 7397 8808

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:29/11/22

DAY - THANGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 787596
2nd Prize Rs.7000/- 01632
3rd Prize Rs.3500/-
06807 11491 23000 27004 27625
27763 29783 73802 94216 97689
4th Prize Rs.200/-
0021 0172 0402 1266 1946 5247 6361
7564 9049 9886
5th Prize Rs.100/-
0673 1207 2882 3253 3746 6520 6668
7355 7873 9648
6th Prize Rs.50/-
0088 1503 3286 4199 6112 7398 9155
0174 1541 3313 4549 6144 7403 9232
0227 1952 3370 4560 6329 7438 9249
0258 2018 3375 4630 6336 7465 9450
0274 2030 3398 4831 6482 7524 9719
0309 2082 3454 5232 6488 7952 9725
0404 2149 3487 5313 6532 7974 9865
0706 2263 3496 5425 6543 7991 9876
0878 2278 3502 5668 6918 8063 9893
0960 2303 3634 5735 6953 8100 9952
1118 2338 3867 5791 7001 8261
1264 2394 3947 5839 7110 8365
1271 2733 3953 5978 7170 8822
1327 2919 3998 5981 7352 9055
1335 3043 4195 6045 7379 9128

DAY - VAIRAM SERIES Dr No:22
1st Prize Rs.50000/- 482759
2nd Prize Rs.7000/- 03039
3rd Prize Rs.3500/-
16203 19518 29132 30265 34351
40672 59468 74654 82222 85676
4th Prize Rs.200/-
2251 4205 5198 5788 6000 8141 8671
8788 9224 9762
5th Prize Rs.100/-
0313 0371 0995 1290 1386 4779 5723
7160 7762 7972
6th Prize Rs.50/-
0028 1565 2704 4115 6049 7940 8924
0080 1627 2858 4260 6155 7971 9010
0175 1697 3014 4425 6197 8008 9014
0310 1717 3115 4521 6500 8011 9165
0333 1741 3116 4634 6615 8207 9373
0354 1820 3164 4758 7067 8217 9442
0422 1886 3176 4803 7084 8218 9593
0546 1892 3223 5011 7161 8282 9751
0975 2160 3298 5039 7221 8293 9765
1076 2237 3335 5080 7602 8442 9821
1111 2291 3468 5214 7647 8502
1250 2334 3494 5388 7724 8784
1281 2389 3499 5556 7804 8818
1428 2601 3940 5569 7814 8820
1489 2649 4066 5657 7910 8874

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:29/11/22

DAY - NALLANERAM SERIES Dr No:163
1st Prize Rs.50000/- 428185
2nd Prize Rs.7000/- 64102
3rd Prize Rs.3500/-
19074 22294 42118 47636 53896
64600 69815 70871 94336 94751
4th Prize Rs.200/-
1158 1557 1714 3582 3619 5068 5098
7700 8832 9596
5th Prize Rs.100/-
0093 0252 0980 4562 5405 5590 8281
8828 8969 9424
6th Prize Rs.50/-
0136 1863 2763 4068 6127 7783 9174
0201 2010 2862 4216 6181 7900 9218
0282 2034 3056 4315 6222 7904 9241
0446 2139 3141 4377 6229 7983 9279
0885 2207 3205 4386 6439 8055 9583
1011 2219 3250 4394 6464 8126 9671
1016 2231 3481 4511 6551 8134 9696
1031 2302 3496 4514 6773 8158 9774
1061 2374 3573 4639 6776 8225 9848
1116 2383 3632 4880 6910 8270 9909
1128 2473 3642 4991 7211 8409
1281 2525 3712 5196 7237 8410
1343 2597 3797 5338 7258 8451
1366 2678 3834 5901 7487 8632
1468 2679 4008 6070 7743 8752

DAY - MANI SERIES Dr No:22
1st Prize Rs.50000/- 533674
2nd Prize Rs.7000/- 26414
3rd Prize Rs.3500/-
00159 00659 14150 51710 61373
63094 64657 64958 66645 76456
4th Prize Rs.200/-
2561 2754 3678 5284 5298 6962 7647
7879 8161 8521
5th Prize Rs.100/-
0885 1053 1056 1211 1642 1723 2412
6011 7381 9362
6th Prize Rs.50/-
0089 1001 2788 4357 5013 6917 8671
0167 1002 3059 4363 5023 6926 8672
0225 1093 3068 4414 5024 7061 8700
0307 1121 3079 4473 5175 7417 8779
0422 1444 3081 4531 5513 7463 9208
0464 1624 3168 4581 5660 7493 9454
0580 1771 3200 4587 5855 7613 9748
0600 1817 3415 4702 5886 7798 9782
0623 1821 3490 4832 6043 7863 9973
0649 1937 3527 4847 6044 8143 9977
0771 2136 3616 4877 6344 8244
0814 2410 3644 4907 6506 8259
0831 2508 3899 4917 6561 8427
0929 2611 4031 4922 6686 8616
0930 2740 4285 4962 6845 8638

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:29/11/22

DAY - KUMARAN SERIES Dr No:163
1st Prize Rs.50000/- 835938
2nd Prize Rs.7000/- 23795
3rd Prize Rs.3500/-
07269 11662 15376 25681 26378
43175 62913 75906 76403 99971
4th Prize Rs.200/-
2209 2742 4436 5258 5514 5783 7946
8715 9034 9740
5th Prize Rs.100/-
0724 0796 1074 2653 3967 4856 8588
8839 9302 9450
6th Prize Rs.50/-
0205 1240 2788 4669 6232 7382 8961
0239 1351 2888 4726 6381 7505 9061
0290 1389 2895 4819 6388 7604 9401
0348 1424 2903 4924 6397 7609 9521
0408 1478 2915 5125 6462 7667 9594
0446 1836 2983 5338 6728 7901 9654
0457 1892 3297 5472 6760 7908 9729
0494 1926 3333 5539 6766 8028 9861
0531 2072 3335 5628 6772 8057 9910
0601 2294 3432 5678 7005 8072 9960
0823 2304 3655 5721 7084 8150
0914 2329 3802 5790 7137 8250
0949 2375 4101 6081 7211 8280
1082 2381 4196 6106 7222 8699
1209 2760 4619 6156 7373 8805

DAY - VISHNU SERIES Dr No:163
1st Prize Rs.50000/- 838162
2nd Prize Rs.7000/- 56747
3rd Prize Rs.3500/-
04734 06399 36013 43363 48248
60589 67595 71025 83689 95979
4th Prize Rs.200/-
0112 1394 1588 2340 3368 5045 6736
6816 7201 8847
5th Prize Rs.100/-
0152 0818 2044 2099 3112 3537 6033
7049 8627 9349
6th Prize Rs.50/-
0123 0922 2640 4319 5732 7163 8548
0191 0923 2696 4335 5739 7183 8629
0275 1017 2763 4507 5754 7391 8862
0288 1126 2937 4793 5881 7448 8882
0364 1225 3332 4853 6140 7482 8916
0523 1702 3433 4854 6171 7574 9141
0549 1721 3555 4903 6203 7714 9170
0663 1750 3609 4918 6221 7770 9423
0695 1839 3920 5073 6234 7777 9441
0699 1941 3999 5265 6374 7822 9450
0777 2125 4181 5292 6476 7871
0823 2140 4186 5487 6874 7884
0834 2171 4193 5575 6927 8438
0843 2522 4254 5692 6948 8443
0882 2588 4315 5703 7005 8466

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:29/11/22

SWARNALAXMI SERIES Dr No:163
1st Prize Rs.50000/- 468808
2nd Prize Rs.7000/- 92528
3rd Prize Rs.3500/-
13439 13812 24115 35247 46116
57681 68321 79413 81217 81535
4th Prize Rs.200/-
0960 1054 2058 6911 7793 8013 8887
9069 9153 9154
5th Prize Rs.100/-
0169 1133 1487 3906 5193 6244 7515
7964 8080 8879
6th Prize Rs.50/-
0033 2113 3530 5291 6486 7624 9077
0124 2274 3563 5518 6575 7647 9139
0144 2343 3582 5587 6807 7732 9214
0264 2463 3629 5600 6862 7823 9274
0301 2473 3651 5643 6901 7897 9381
0331 2494 3711 5771 6910 7905 9416
0504 2696 3953 5885 7120 8056 9471
0513 2819 4095 5914 7138 8176 9509
0684 2939 4237 5968 7185 8278 9725
0724 2975 4287 6016 7256 8351 9950
0757 3005 4366 6142 7327 8434
0928 3096 4704 6146 7333 8477
1471 3309 5074 6237 7350 8521
1776 3420 5154 6271 7451 8688
1946 3499 5202 6295 7564 8807

DAY - LION SERIES Dr No:22
1st Prize Rs.50000/- 745673
2nd Prize Rs.7000/- 91351
3rd Prize Rs.3500/-
12248 12667 23444 34445 34991
45979 56769 67170 78852 89680
4th Prize Rs.200/-
0003 1246 1678 2728 2887 3592 3968
8706 9002 9761
5th Prize Rs.100/-
0226 2061 3585 3707 5772 6150 6885
7050 8090 8739
6th Prize Rs.50/-
0089 1458 3296 4806 5646 7507 9001
0200 1523 3409 4878 5757 7558 9105
0217 1607 3453 4886 5867 7629 9124
0237 1688 3506 4993 5892 7725 9161
0324 1690 3529 4998 5915 7954 9436
0526 1748 3532 5136 5966 7995 9442
0610 1886 3557 5149 6084 8099 9465
0643 2045 3988 5160 6301 8257 9614
0690 2243 4017 5236 6414 8376 9670
0813 2317 4094 5297 6519 8382 9910
1074 2600 4147 5327 6770 8411
1238 2701 4428 5407 7045 8472
1345 2924 4484 5433 7177 8628
1356 2960 4561 5473 7265 8854
1391 3246 4790 5585 7319 8855

# వివేకా హత్య కేసు తెలంగాణకు బదలీ

≫ సుప్రీం కోర్టు వరకు రావడమంటే ఈ కేసులో ఎన్ని కుట్ర కోణాలు దాగి ఉన్నాయో అర్ధమవుతాయని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది.దీనిపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.విచారణపై హతుడి భార్య,కుమార్తెలు అసంతృప్తిగా ఉన్నందున ప్రాథమిక హక్కులను పరిగణనలోకి తీసుకుని కేసును బదిలీ చేస్తున్నామన్నారు.హత్య కేసులో సాక్ష్యాధారాలను ధ్వంసం చేసిన ఆధారాలున్నాయని కోర్టు వ్యాఖ్యానించింది.ఇలాంటి పరిస్థితి రావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించింది.ఈ కేసులో దురాలోచనతో కూడిన కీలక కుట్ర ఉందని కోర్టు అభిప్రాయపడింది. అదే సమయంలో కేసును తారుమారు చేయడంతో పాటు అన్ని రకాల సాక్ష్యాలను ధ్వంసం చేసారన్నది.ఈ పరిణాయాలన్నింటిలో ఉన్న కుట్ర కోణం బయటకు రావాలంటే తదుపరి విచారణ కొనసాగాలన్నారు.కడపలో స్థానికంగా ఉన్న పరిస్థితుల్లో విచారణ జరగడం కంటే బయట రాష్ట్రంలో కొనసాగమే సముచితంగా భావిస్తున్నామని కోర్టు వ్యాఖ్యానించింది.అందుకే కేసును హైదరాబాద్‌కు బదిలీ చేస్తున్నాయని తీర్పులో సుప్రీం కోర్టు తెలిపింది.వివేకా హత్య కేసు విచారణకు స్థానిక యంత్రాంగం సహకరించడం లేదని సీబీఐ సుప్రీం కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో సీబీఐ పేర్కొంది.దీంతో పాటు సాక్షులు బెదిరింపు సహా ఇతరంశాలను వివేకా కుమార్తె వైఎస్ సునీత,భార్య సౌభాగ్యమ్మ సైతం తన పిటిషన్‌లో ప్రస్తావించారు.ఈ పరిణామాల నేపథ్యంలో కేసు విచారణను హైదారాబాద్ సీబీఐ కోర్టుకు సుప్రీం కోర్టు బదిలీ చేసింది.

# కోటిన్నర మందికి కంటి పరీక్షలు

≫ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అందులో భాగంగా 30 లక్షలు రీడింగ్ గ్లాసెస్, 25 లక్షల ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ అవసరం ఉంటుందని అంచనా వేస్తున్నట్టు మంత్రి చెప్పారు. 5 నెలల పాటు 1500 ప్రత్యేక వైద్య బృందాలతో ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్టు మంత్రి హరీష్ స్పష్టం చేశారు. కంటి వెలుగు కోసం అవసరమైన యంత్ర పరికరాల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సిబ్బంది నియామకానికి సంబంధించి కూడా చర్యలు తీసుకోవాలన్నారు. 1500 అప్టో మెట్రిషన్స్, 1500 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం పూర్తి చేయాలన్నారు. కంటి వెలుగుకు సంబంధించి అన్ని సబ్ సెంటర్లు, పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, జిల్లాస్థాయి వైద్య సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. 100 పని దినాల్లో లక్ష్యం పూర్తి చేసేలా పనిచేయాలన్నారు. ఇందుకుగాను మొదటి దఫాలో 827 బృందాలు పనిచేయగా.. ఇప్పుడు 1500కి పెంచుతున్నట్టు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమం పర్యవేక్షణ కోసం రాష్ట్రస్థాయిలో 10 క్వాలిటీ కంట్రోల్ టీం, జిల్లాల్లోకొక క్వాలిటీ కంట్రోల్ టీమ్ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కంటి చూపుతో ఏ ఒక్కరూ బాధపడకుండా చూడాలనే ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రారంభించిందని.. అందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, జడ్‌పీ చైర్మన్లు, ఎంపీటీలు, సర్పంచ్‌లు అందరూ ప్రజా ప్రతినిధులు సహకరించి ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు కోరారు.

# రిటైల్ డిజిటల్ రూపాయి

≫ తెలిపింది. ఎస్‌బిఐ, ఐసిఐసిఐసహా నాలుగు బ్యాంకులు ఇందులో పాల్గొంటాయి. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ(సిబిడిసి)గా వ్యవహరించే డిజిటల్ రూపాయికి సంబంధించిన పైలట్ ప్రాజెక్ట్‌ను టోకు విభాగంలో నవంబర్ 1న ప్రారంభించింది. తాజాగా రిటైల్ విభాగంలో దీనిని ప్రారంభించనున్నారు.
రిటైల్ డిజిటల్ రూపాయి ప్రయోగంలో భాగంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లోని వినియోగదారులు, వ్యాపారుల సమూహాల మధ్య ఈ లావాదేవీలను నిర్వహించనున్నారు. వీటిని బ్యాంకుల ద్వారా జారీ చేస్తామని, బ్యాంకులు అందించే డిజిటల్ వ్యాలెట్ సాయంతో వ్యక్తులు లావాదేవీలు నిర్వహించాలని ఆర్‌బిఐ తెలిపింది. వ్యక్తులు, వ్యక్తుల మధ్య..వ్యక్తులు, వ్యాపారుల మధ్య ఈ లావాదేవీలు నిర్వహించవచ్చునని ఆర్‌బిఐ పేర్కొంది. నగదు లావాదేవీల పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకం, భద్రతనూ రిటైల్ డిజిటల్ రూపాయి విషయంలోనూ తీసుకురానున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది. తొలుత ముంబయి, ఢిల్లీ, బెంగళూర్, భువనేశ్వర్ నగరాల్లో ఈ ప్రయోగాలు నిర్వహించనున్నారు. భవిష్యత్‌లో మరిన్ని బ్యాంకులు, మరిన్ని ప్రాంతాలకు ఈ ప్రయోగాలను విస్తరించనున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది. సిబిడిసి అనేది ప్రస్తుత కరెన్సీ నోట్లకు డిజిటల్ రూపం మాత్రమేనని, వాటికి ప్రత్యామ్నాయం కాదని, ప్రస్తుత నగదు కూడా కొనసాగుతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. అదనపు చెల్లింపు సౌకర్యాల కల్పనకే సిబిడిసిని తీసుకువస్తున్నట్లు ఆర్‌బిఐ ఇప్పటికే వెల్లడించింది. ప్రపంచంలోని పలు దేశాల కేంద్ర బ్యాంకులు సిబిడిసిలపై ఆసక్తి చూపుతున్నాయి. కొన్ని దేశాల్లో ఇప్పటికే టోకు, రిటైల్ విభాగాల్లో ప్రయోగాత్మక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి.



ఆగ్రాలో మంగళవారం 'మానవతాసాయం-ఉపద్రవనివారణ కసరత్తు సమన్వయ్ 22' సిబ్బందితో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాటామంతి

# షర్మిల అరెస్టు, బెయిల్

≫ అడ్డుకున్నారు. ఈక్రమంలో వాహనం దిగాలని పోలీసుల కోరినా ఆమె వినలేదు. డోర్‌లాక్ చేసుకుని కారులోనే ఉండిపోయారు. అయితే షర్మిలకు పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఆమె వినిపించుకోలేదు. దీంతో పోలీసులు షర్మిల డ్రైవింగ్ సీట్‌లో కూర్చుని ఉండగానే టోయింగ్ వెహికల్ సాయంతో కారును మధ్యాహ్నం 2 గంటలకు ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
షర్మిలను ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో అక్కడ కూడా హైటెన్షన్ ఏర్పడింది. స్టేషన్ దగ్గరకు వైఎస్సార్టీపీ కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చారు. అక్కడికి చేరుకున్న తర్వాత కూడా కారు డోరు తీయడానికి షర్మిల నిరాకరించడంతో అద్దాలు ధ్వంసంచేసి కారు తలుపులు తీసి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోపలికి తరలించారు. ఇంతలో వైఎస్సార్‌టిపి కార్యకర్తలు, షర్మిల అభిమానులు పోలీసులు తీరుకు నిరసనగా ఆందోళనకు దిగారు. ఆమెను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో వైఎస్సార్‌టిపి కార్యకర్తలపై లాఠీఛార్జి చేశారు. దీంతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు కార్యకర్తల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న బిల్డింగ్‌పై ఇద్దరు యువకులు షర్మిలను విడిచిపెట్టాలంటూ, వదలకపోతే బిల్డింగ్‌పై నుండి కిందకు దూకేస్తామంటూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు నానా తంటాలు పడి వారిని కిందకు దించారు.
ఇలా మధ్యాహ్నం 12.30 గంటల నుండి సాయంత్రం 7:30 వరకు ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. మరోవైపు రోడ్డుపై షర్మిల ట్రాఫిక్ అంతరాయం కలిగించారంటూ 3 సెక్షన్ల (ఐపిసి 353,333, 321) కింద ఆమెపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. షర్మిలతో పాటు మరో ఆరుగురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

**షర్మిలను చూసేందుకు వచ్చిన అనిల్**

షర్మిల అరెస్ట్ విషయం తెలుసుకున్న ఆమె భర్త అనిల్ కుమార్ షర్మిలను చూడటానికి ఎస్ఆర్‌నగర్ పిఎస్‌కు వచ్చారు. పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్ళి దాదాపుగా రెండు గంటలపైనే ఉండి వచ్చారు. ఆమెకు అమీర్‌పేట గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది మెడికల్ పరీక్షలు నిర్వహించారని ఆయన తెలిపారు. బంగారు తెలంగాణ కాదు అవినీతి తెలంగాణ అయ్యిందని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మహిళపై ఇలాంటి చర్యలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని షర్మిల భర్త అనిల్‌కుమార్ మండిపడ్డారు.

**విజయమ్మ హౌజ్ అరెస్ట్....ఇంటి వద్దే దీక్ష**

ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తంగా మారడటంతో వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్ట్ చేయగా..ఎస్సార్‌నగర్ పిఎస్‌లో ఉన్న షర్మిలను చూడటానికి బయలుదేరిన విజయమ్మను లోటస్‌పాండ్ దగ్గర పోలీసులు అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఆమె అటు వరంగల్‌లో దాడి, హైదరాబాద్‌లో కారును క్రేన్‌తో ఈడ్చుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. పోలీసులు దురహంకారంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తనకూతురు దగ్గరకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారంటూ నిరాహారదీక్షకు దిగారు. పాదయాత్ర చేయడం రాజ్యాంగ విరుద్ధమా అని ప్రశ్నించారు. పోలీసులు ఒప్పుకోవడం లేదన్నారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే దాడులు చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.
వైఎస్ షర్మిల పాదయాత్రకు తెలంగాణ హైకోర్టు అనుమతిచ్చింది. సిఎం కెసిఆర్‌పై రాజకీయ,మతపరమైన అంశాలపై అభ్యంతకర వ్యాఖ్యలు చేయొద్దని కోర్టు సూచించింది. వైఎస్ షర్మిల పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని హైకోర్టులో షర్మిల తరఫున పిటిషన్ దాఖలు చేశారు. దీంతో వాదనలు విన్న కోర్టు, వెంటనే షర్మిల పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. పాదయాత్ర కోసం షర్మిల పోలీసులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

## వారం - వర్జ్యం

**30-11-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తె అనూరాధ
సప్తమి మ.01-18; ధనిష్ఠ ఉ.11-56
వర్జ్యం సా.06-43 ల 08-13
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

**మిథునం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కర్కాటకం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. నూతన వ్యక్తులతో పరిచయం.

**కన్య:** విలువైన వస్తువులు కొనుగోలు చిరు వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది.

**తుల:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు.

**మకరం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. సొంతింటి కల నెరవేరే సూచన.

**మీనం:** ఆలోచనలు ఫలిస్తాయి. అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 3 ప్రాజెక్టులకు ఓకే

≫ చైర్మన్ పంకజ్‌కుమార్ ప్రకటించారు. సమావేశంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ కేంద్ర జల సంఘం చైర్మన్ ఆర్కే గుప్త, సభ్యులు చంద్ర శేఖర అయ్యర్,రుష్వేందర్ వోరా, కేంద్ర జల సంఘంచీఫ్ ఇంజనీర్లు,పైథాంకర్,బిపి పాండే, వివిధ విభాగాల డైరెక్టర్లు,ఆర్థిక, వ్యవసాయ, ఇంధన మంత్రిత్వ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ తరఫున నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఇంజనీర్ ఇన్ చీఫ్ సి.మురళీధర్, ఎన్.వెంకటేశ్వర్లు (రామగుండం),చీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్(ఆదిలాబాద్),మధుసూధన్(నిజామాబాద్),సిఎంఓ ఓఎస్డీ శ్రీధర్‌రావ్ దేశ్‌పాండే పాల్గొన్నారు.

# మా బాధ్యత కాదు

≫ మరణించినట్లయితే సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలుచేసి పరిహారం కోరడమే మార్గమని పేర్కొంది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసింది. గతేడాది కరోనా టీకా తీసుకున్న అనంతరం ఇద్దరు వేర్వేరు యువతులు మరణించారు. దీంతో వారి తల్లిదండ్రులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనికి స్పందనగా కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ చేసింది. కరోనా టీకాలు తీసుకున్న అనంతరం చోటు చేసుకున్న మరణాలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని పిటిషనర్లు కోరారు. టీకాలు తీసుకున్న తర్వాత తీవ్ర దుష్ప్రభావాలు ఎదురైతే వెంటనే గుర్తించి సత్వర చికిత్స అందించే ప్రోటోకాల్ కోసం డిమాండ్ చేశారు. ఇద్దరు యువతుల మరణాలపై కేంద్రం సంతాపం వ్యక్తం చేసింది. ఈ మరణాలు కరోనా టీకాల వల్లేనని ఈ ఒక్క కేసులోనే నేషనల్ ఎఇఎఫ్ఐ కమిటీ గుర్తించినట్లు పేర్కొంది. జరిగిన నష్టంపై సివిల్ కోర్టును ఆశ్రయించి, పరిహారం కోరే హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. 2022 నవంబరు 19 నాటికి 219.86 కోట్ల కరోనా టీకా డోసులు ఇవ్వగా, 92,114 కేసుల్లో దుష్ప్రభావాలు కనిపించినట్లు తెలిపింది. ఇందులో 89,332 కేసులు స్వల్ప స్థాయివేనని వివరించింది. 2,782 కేసుల్లో తీవ్ర దుష్ప్రభావాలు తలెత్తాయని తెలిపింది.

# రాష్ట్రంలో తాజా కేసులు 9

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్29:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 9 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,41,085 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6033 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.

## బాలికపై సహచర విద్యార్థుల అత్యాచారం

### నిందితులపై పోక్సో కింద కేసు నమోదు

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), నవంబరు 29 ప్రభాతవార్త :** మైనర్ బాలికపై సహచర విద్యార్థుల అత్యాచారం చేసిన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ ప్రాంతం లో ఓ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బాలికపై తనతోపాటు చదువుతున్న ఐదుగురు విద్యార్థులు అత్యాచారానికి పాల్పడటమే కాకుండా ఆ ఘటనను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి స్నేహితుల వాట్సాప్ గ్రూపుల్లో పంపారు. ఈ విషయం బాధితక బాలిక తల్లిదండ్రులకు తెలియడంతో హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసుకున్న పోలీ సులు దర్యాప్తు చేయగా ఐదుగురు విద్యార్థులు పాఠశాల ముగిసిన అనంతరం జులాయిగా తిరుగుతూ సెల్ ఫోన్లలో నీలిచిత్రాలు చూస్తూ ఉండేవారని, ఈ క్రమంలో వారు ఓ అమ్మాయిపై కన్నేసి ఆగస్టులో అమ్మాయి ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి విద్యార్థులు ఆమెపై అత్యాచారానికి పాల్పడి దాన్ని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. ఈ క్రమంలో మరోసారి మరోవిద్యార్థితో కలిసి ఆ అమ్మాయిని బెదిరించి అత్యాచారానికి పాల్పడి సంఘటనను చిత్రీ కరించిన విడియోలను వారి స్నేహితులకు వాట్సాప్ గ్రూప్‌లో చేరవేసారు. దీంతో పోలీసులు ఆ ఐదుగురు విద్యార్థులను అదుపులోకి విచారించి వారిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి వారి నుండి మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని జువైనల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఆ విడియోలు ఎవరికైనా వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆ విడియోలను ఇతరులకు ఫార్వార్డు చేయవద్దని చేసిన యెడల చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.

### కౌన్సెలింగ్, భద్రత కోసం పోలీసులకు అప్పగిస్తే

## సఖి సెంటర్‌లో బాలిక ఆత్మహత్య

**నాగర్‌కర్నూల్, నవంబరు 29, ప్రభాతవార్త :** పోక్సో కేసులో బాధిత బాలిక సంరక్షణ నిమిత్తం ఆమెను పోలీసులు సఖి సెంటర్‌కు అప్పగించారు. కానీ వారి నిర్లక్ష్యం కారణంగా అధికారులు ఉండగానే ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆ బాలిక ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో కలకలం సృష్టిస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాంతానికి చెందిన వంశీ అనే వ్యక్తి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నాడు. కాగా పాలెం గ్రామా నికి చెందిన 17 ఏళ్ల బాలికతో అతడికి పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. విషయం తెలుసుకున్న బంధువులు వారికి సర్దిచెప్పి పంపినట్లు తెలిసింది. ఈ ఘటనలో బాధితురాలు నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోక్సో కేసు కింద కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిసింది. కాగా బాధిత బాలికకు కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు భద్రత కల్పించేందుకు బిజినేపల్లి మండల పోలీసులు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లా పూర్ చౌరస్తాలో నూతనంగా ప్రారంభించిన సఖి సెంటర్‌లో అప్పగించారు. ఉదయం 11.30 గంటల వరకు వారి కళ్లముందే ఉన్న బాలిక అధికారులంతా భోజనం కోసం వెళ్లడం చూసి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. దీనిపై పోలీసులు అధికారిక ప్రకటన చేయలేదు.

# పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు యూనిఫామ్స్

- 1200 స్కూళ్లలో 'మన ఊరు-మన బడి' పనులు పూర్తి
- పాఠశాల విద్య అధికారులతో మంత్రి సబితాఇంద్రారెడ్డి సమీక్ష

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** 2023-24 విద్యా సంవత్సరంలో పాఠశాలలు ప్రారంభించేకంటే ముందుగానే విద్యార్థులకు యూనిఫామ్స్ అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన ఊరు-మన బడి' కార్యక్రమంపై మంత్రి సబిత మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు రానున్న విద్యా సంవత్సరం పాఠశాలల పునః ప్రారంభ సమయంలోనే ఏకరూప దుస్తుల(యూనిఫామ్స్)ను అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యార్థులు యూనిఫామ్ ధరించి తరగతులకు హాజరైతే వారిలో క్రమశిక్షణ ఏర్పడుతుందన్నారు. మంగళవారం పాఠశాల విద్య డైరక్టర్ కార్యాలయంలో ఏకరూప దుస్తుల పంపిణీ, మన ఊరు- మన బడి పనులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మంత్రి మాట్లా డుతూ రానున్న విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి 25 లక్షల మంది విద్యార్థులకు రూ. 121 కోట్లతో యూనిఫామ్స్‌ను రూపొం దించాలన్నారు. విద్యార్థులందరూ ఒకేరకమైన దుస్తులు ధరించడం ద్వారా వారి మధ్య తారతమ్యాలు, కల్మషాలకు తావులేకుండా ఉండే అవకాశం కలుగుతుందని మంత్రి అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ఏప్రిల్ నాటికి విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేసేందుకు జిల్లాస్థాయిలో సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 'మన ఊరు-మన బడి' కార్యక్రమం మొదటిదశలో చేపట్టిన పాఠశాలల్లో 1200 పాఠశాలల్లో నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. వీటిలో సీసీ కెమెరాలు, ఫర్నీచర్, ఉన్నత



పాఠశాలల్లో క్రీడా మైదానాలను డిసెంబర్ 15నాటికి సిద్ధం చేయాలని మంత్రి సబిత అధికారులను ఆదేశించారు. మిగిలిన పాఠశాలల్లో కూడా పనులు వేగవంతంచేసి త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు.

# సిసిఎస్‌కు చిక్కిన బైక్ దొంగలు

### 16 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



దొంగల నుంచి జప్తు చేసిన ద్విచక్ర వాహనాలు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను దొంగిలించి వాటిని మహబూబ్ నగర్‌లో అమ్మకాలు చేస్తున్న ఒక పాత నేరగాడిని, వీటిని కొన్న వ్యక్తిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి పది లక్షల రూపాయల విలువచేసే 16 ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి డాక్టర్ గజారావు భూపాల్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని ఉప్పుగూడకు చెందిన ఆకాష్ (22) కొంతకాలంగా జంట నగరాలు, శివార్లలో రోడ్డు పక్కన పార్కింగ్‌చేసి వున్న ద్విచక్ర వాహనాలను నేర్పుగా దొంగిలించసాగాడు. అనంతరం వీటిని జడ్చర్లలోని తన స్నేహితుడు మహమ్మద్ సోహైల్ అనే వ్యక్తికి అమ్మసాగాడు. ఆకాష్ మైనర్‌గా వున్న సమయంలోనే దొంగతనాలు చేయడం అలవాటు చేసుకున్నాడు. అ ప్పట్లో ఇతన్ని కొంత కాలం జువైనల్ హోంలో వుంచి శిక్షాకాలం పూర్తయ్యాక తిరిగి అతని తల్లిదండ్రులకు అప్పగించారు. అయితే మేజర్ అయ్యాక కూడా ఆకాష్ నేరా లను వీడకుండా చోరీలబాటను ఎంచుకున్నాడు. ఈ క్రమంలో కొద్ది నెలలుగా ఛత్రినాక పరిధిలో ఐదు, షా..ఇనాయత్ గంజ్ పరిధిలో మూడు, కామాటిపురా, కాచిగూ డ, మొగల్‌పురా, మాదన్నాపేట్, రాజేంద్రనగర్ పరిధుల్లో ఒక్కో వాహనం దొంగిలించాడు. ఇతను దొంగిలించిన వాహనాలలో హోండా యాక్టీవా 10, ఫ్యాషన్ మూడు, యునికాం, హోండా స్ప్లెండర్, హోండా షైన్ ఒక్కోటి వున్నాయి. మొత్తం 16 ద్విచక్ర వాహనాలను ఇతను దొంగిలించాడు. కాగా ఆకాష్ నేరాలపై నిఘా వుంచిన సిసి ఎస్ ప్రత్యేక బృందం పోలీసులు సోమవారం రాత్రి అతన్ని పట్టుకోగా చోరీల విషయం వెలుగు చూసింది. దీంతో 16 వాహనాలతో పాటు వీటిని కొన్న సోహైల్‌ను కూ డా అరెస్టు చేశారు. నిందితులను రిమాండుకు తరలించారు. దక్షిణ మండల క్రైం విభాగం ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం ఇద్దరు నేరగాళ్లను పట్టుకుంది.

## ఆర్టీసిలో యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలి

### కార్మికులకు పిఆర్‌సి అమలు చేయాలి

### సిఎంకు సిపిఎం కార్యదర్శి తమ్మినేని లేఖ

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆర్టీసీలో యూనియన్లపై ఉన్న ఆంక్షలను ఎత్తివేయాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులకు పీఆర్‌సీని అమలు చేయాలన్నారు. ఈ మేరకు తమ్మినేని మంగళవారం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు లేఖ రాశారు. మునుగోడు శాసనసభ ఉప ఎన్నిక సందర్భంగా ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను తీసుకొచ్చినట్టు సీఎంకి రాసిన లేఖలో తమ్మినేని గుర్తు చేశారు. వివిధ సందర్భాల్లో సంబంధిత శాఖ మంత్రి, ఆర్టీసీ ఛైర్మన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు చెప్పారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆర్టీసీ అధికారులు చర్చించినట్టు కూడా తెలిసిందన్నారు. చర్చలు జరిగి కూడా నెల రోజులు దాటిందని.. నేటికి సమస్యలు పరిష్కరించడంలో ఎటువంటి పురోగతి లేదన్నారు. ఈ నేపథ్యంలోనే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ లేఖ రాస్తున్నట్టు తెలిపారు. ఆర్టీసీలో యూనియన్లపై ఆంక్షలను ఎత్తివేసి యూనియన్ల కార్య కలాపాలకు అనుమతించాలన్నారు. 2017, 2018 వేతన ఒప్పందాలను వెంటనే అమలు చేయాలన్నారు. గతంలో చేసిన వేతన ఒప్పంద బకాయిలను చెల్లించాలని, ఆర్టీసీ యాజమాన్యం కార్మికుల నుంచి రికవరీ చేసిన రూ. 850 కోట్లను సీసీఎస్‌కు తక్షణమే చెల్లించాలని సీఎంకి రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1ST FLOOR, TRIVENI COMPLEX
ABIDS, AT: HYDERABAD
OA No. 660 of 2022
HDFC BANK LIMITED ...Applicant
And
Mr. ERUGADINDLA JOSEPH ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1.Erugadindla Joseph, S/o.Venkulu Erugadindla, Age: Major, Occ: Business, D No.2-3-692/1/A, Flat No 104, 1st Floor, Sri Mahalakshmi Tirumala, Sephire Apts, Zindatilismath Road, Hyderabad-500013, Telangana State. josepherugadindla@gmail.com Also at: Erugadindla Joseph, S/o. Venkulu Erugadindla, Age: Major, Occ: Business, M/S Tarun Bricks, D.No 3-5-68/5, Shivanagar, Hyderguda, Attapur, Rajendranagar Mandal, Hyderabad-500013, Telangana State (Proprietor)...Defendants
Please take the summons in the above O.A.No.660 of 2022 filed by the Applicant for Recovery of money of Rs. 32,52,622.88 Ps against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to 30.12.2022.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 30.12.2022 at 10.30a.m at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 14th Day of November, 2022.
(By Order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.

# రాష్ట్రంలో తగ్గిన మాతృ మరణాలు

- ఎంఎంఆర్‌లో తెలంగాణ 3వ స్థానం
- మంత్రి హరీశ్‌రావు హర్షం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మాతృ మరణాల రేటు బాగా తగ్గింది. దేశంలో జరుగుతున్న మెటర్నల్ మోర్టాలిటీ రేషియో(ఎంఎంఆర్)రేటు తెలంగాణలో గణనీయంగా తగ్గింది. రాష్ట్రంలో ఎంఎంఆర్ 13 పాయింట్లు తగ్గి దేశంలో 3వ స్థానంలో ఉంది. శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టం(ఎస్‌ఆర్‌ఎస్) బులె టిన్ 2018-20 ప్రకారం రాష్ట్రంలో ఎంఎంఆర్ 43కి తగ్గినట్టు పేర్కొంది. 2017-19లో ఇది 56 ఉన్నది. వైద్య, ఆరోగ్య శాఖ తీసుకుంటున్న చర్యల మూలంగా ఎంఎంఆర్ 56 నుంచి 13 పాయింట్లు తగ్గి 43కి చేరినట్టు బులెటిన్‌లో పేర్కొంది. తద్వారా అతి తక్కువ మరణాలతో దేశంలో తెలంగాణ మూడో స్థానంలో నిలిచింది. మొదటి రెండు స్థానాల్లో కేరళ, మహారాష్ట్రలు ఉన్నాయి.

జాతీయ సగటు 97గా నమోదైంది. సీఎం కేసీఆర్ ఆలోచనతో రాష్ట్రంలో అమలు చేస్తున్న మాతాశిశు సంరక్షణ చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావు తెలిపారు. మాతృమరణాలు తగ్గించడంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నా యన్నారు. కేసీఆర్ కిట్స్, అమ్మ ఒడి వాహనాలతో పాటు, ఇతర సంరక్షణ చర్యలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఎంఎంఆర్ 56 నుంచి 43కి తగ్గటం గొప్ప విషయమన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో ఉండి వైద్య సేవలు అందించే ఆశాలు, ఏఎన్ఎంల నుంచి నుంచి జిల్లా, రాష్ట్రాస్థాయి వైద్యాధికారుల నిరంతర కృషి ఉందన్నారు. ఇందులో పాల్గొన్న వారందరికీ మంత్రి హరీశ్‌రావు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో..

## రెండువైపులా లక్ష చొప్పున సైనికుల మృతి

### మృతుల్లో 1500 మందికిపైగా రష్యా అధికారులు

**మాస్కో, నవంబరు 29:** తొమ్మిది నెలలుగా సాగుతున్న యుద్ధంలో రష్యాకు చెందిన వేలమంది సైనికులు చనిపోయినట్లు పలు నివేదికల్లో వెల్లడవుతోంది. తాజా నివేదిక ప్రకారం చనిపోయినవారిలో 1500మందికిపైగా రష్యా సైనికాధికారులున్నారు. వారిలో 160మందికిపైగా జనరల్‌స్థాయి అధికారులు. ఉక్రెయిన్‌తో జరిగిన యుద్ధంలో ఇప్పటివరకూ లక్షకుపైగా రష్యా సైనికులు మరణించడమో లేదా తీవ్రంగా గాయపడటమో జరిగిందని అమెరికా జనరల్ మార్క్‌మిల్లే తెలిపారు. అటు ఉక్రెయిన్ కూడా దాదాపు ఇదే సంఖ్యలో సైన్యాన్ని కోల్పోయినట్లు ఆయన అంచనా వేశారు. యుద్ధం వల్ల 40 వేలమంది ఉక్రెయిన్ పౌరులు కూడా చనిపోయారు. ఉక్రెయిన్ నుంచి వలస వెళ్లినవారి సంఖ్య 3 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. కాగా, పాశ్చాత్య దేశాల అంచనాలను రష్యా తిరస్కరిస్తోంది. సెప్టెంబర్ వరకు తమ సైనికులు 5397మంది మాత్రమే చనిపోయారని రష్యా చెబుతోంది. దాదాపు 87 వేలమంది రష్యా సైనికులు చనిపోయారని ఉక్రెయిన్ సైన్యం చెబుతోంది. భారీగా ప్రాణ నష్టం జరుగుతున్నందున యుద్ధం వల్ల ఎవరికీ విజయం లభించదని, చర్చల ద్వారా యుద్ధానికి ముగింపు పలికే అవకాశాలను పరిశీలించాలని అమెరికా జనరల్ మార్క్‌మిల్లే సూచించారు.

# సీజన్‌లో జోరందుకున్న వరి కోతలు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం సీజన్ వరి కోతలు జోరందుకున్నాయి. ఈ వరి కోతలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతుండడంతో కూలీలు, యంత్రాలకు డిమాండ్ పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వానాకాలం సీజనులో 65.20 లక్షల ఎకరాలకు పైగా వరి పంట సాగైంది. తద్వారా 1.40 కోట్ల టన్నుల వరకూ ధాన్యం దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మరోపక్క రాష్ట్రంలలో వరి చేలు అన్నీ ఒకేసారి కోత దశకు చేరడంతో కూలీల కొరత, వరి కోత యంత్రాలకు గిరాకీ పెరిగింది. రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ వరి కోతలు కోయడానికి కూలీలు దొరకడం లేదు. మరికొన్ని ప్రాంతాల్లో కోతలకు ఒక్కో కూలి రోజుకు 500 రూపాయల నుండి 800 రూపాయల వరకూ అడుగుతున్నారు. మనుషులతో పంటను కోయిస్తే కూలి ఖర్చు పెరగడంతో పాటు, ఎక్కువ సమయం పడుతుండడంతో రైతులు ఎక్కువగా హార్వెస్టర్లపైనే ఆధారపడుతున్నారు. డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె పెంచ తప్పడం లేదని యంత్రాల యజమానులు చెబుతున్నారు. కోతలు దాదాపు ఒకే సమయంలోమొదలై సుమారు 20 రోజుల వరకూ కొనసాగుతాయి. వరి కోతలు షురూ కావడంతో వరి హార్వెస్టర్లకు భారీగా డిమాండ్ పెరిగింది. గతంతో పోల్చితే హార్వెస్టర్ల యజమానులు వాటి అద్దె ధరలను భారీ పెంచారు. ఈ ఏడాది కురిసిన అత్యధిక వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లడంతో అనేక చోట్ల కోతకు సిద్ధంగా ఉన్న పంట పొలాల్లో వరి కోత యంత్రాలు దిగబడుతుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫోర్ వీలర్, చైన్ మిషన్‌లకు గిరాకీ పెరిగింది. సాధారణంగా కోత దశలో ఉన్న పంట పొలాలు పొడిగా ఉంటే హార్వెస్టర్‌కు గంటకు 2,200 రూపాయల లెక్కన ఎకరా విస్తీర్ణాన్ని దాదాపు 1.20 గంటల్లో కోస్తున్నాయి. అదే బురద మయంగా ఉన్న తడి పొలాల్లో చైన్ మిషన్ ట్రాక్ మిషన్, ఫోర్ వీలర్ సాయంతో గంటకు సుమారు 3,500 రూపాయల లెక్కన ఎకరా విస్తీర్ణాన్ని దాదాపు 1.30 గంటల సమయానికి పైగా నూర్పిడి జరుగుతోంది. కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, పంజాబ్, హర్యానా, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి వరి కోతలకు హార్వెస్టర్లను తెప్పిస్తూ వరి కోతలు జరుపుతున్నారు. దీంతో గత ఏడాది కంటే పెంచి రేట్లు వసూలు చేస్తున్నారు. బురదతో కూడిన భూముల్లో గంటకు 3,500 రూపాయల నుండి 4 వేల రూపాయల వరకూ అవకాశాన్ని బట్టి వరి కోత యంత్రాలకు అద్దె తీసుకుంటున్నారు. గత ఏడాది 2,600 రూపాయల నుండి 2,800 రూపాయల వరకూ వరి కోత యంత్రానికి వసూలు చేశారు. అలాగే బురద లేని భూముల్లో గత ఏడాది గంటకు 1,700 రూపాయల నుండి 1,800 రూపాయలు ఉండేది. ప్రస్తుతం గంటకు 2,100 రూపాయల నుండి 2,700 రూపాయల వరకూ వసూలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో మరింత భారంగా తయారైందని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

> యంత్రాలు, కూలీలకు పెరిగిన డిమాండ్
> ఇతర రాష్ట్రాల నుండి రప్పిస్తున్న హార్వెస్టర్లు
> భారీగా పెరిగిన కూలి రేట్లు, యంత్రాల అద్దె

## రాష్ట్రంలో ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ ఉద్యోగాలు

### ఉస్మానియా ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్లుగా నియామకం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ట్రాన్స్‌జెండర్లు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ట్రాన్స్‌జెండర్లు తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం తొలిసారి. ట్రాన్స్‌జెండర్లు అయిన ప్రాచీ రాథోడ్, రూత్ జాన్‌పాల్ కొయ్యాల ప్రభుత్వ ఉద్యోగాలు పొం దారు. వారు ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్లుగా నియమితులయ్యారు. 2018లోనే వారు ఎంబీబీఎస్‌ను పూర్తి చేసినప్పటికీ వారు అప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డట్టు చెబుతున్నారు. వారికి ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉద్యోగాలు ఇవ్వడానికి కూడా నిరాకరించినట్టు వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ జారీ చేసిన ప్రభుత్వ వైద్యుల నియామకం కోసం వారు దరఖాస్తు చేసుకొని.. మెరిట్ లిస్టులో ఉండి.. అనంతరం వారు ఉస్మానియా ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్లుగా నియమితులయ్యారు.

కేంద్రీయ కుటీర పరిశ్రమల కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ, జౌళి మంత్రిత్వ శాఖ)
Cottage
జవహర్ వ్యాపార్ భవన్, జన్‌పథ్
న్యూఢిల్లీ-110001, టెలిఫోన్: 011-23311964
CCIC వారు వారి యొక్క ఢిల్లీ మరియు హైదరాబాద్ ప్రధాన కార్యాలయములలో డిప్యూటీ మేనేజర్ల పదవుల భర్తీ కోసం ఫిక్స్‌డ్ టర్మ్ కాంట్రాక్టు ప్రాతిపదికన దరఖాస్తులను ఆహ్వానించుచున్నారు. దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ: 19.12.2022. ఉద్యోగ తరహా, దరఖాస్తుల నమూనా, నియమ నిబంధనలు మరియు ఇతర వివరములకు దయచేసి CCIC వారి వెబ్‌సైటు: www.thecottage.in ను చూడగలరు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1ST FLOOR, TRIVENI COMPLEX
ABIDS, AT: HYDERABAD
OA No. 670 of 2022
HDFC BANK LIMITED ...Applicant
And
MR. MOHAMMED ABDUL KHADEER ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1.Mohammed Abdul Khadeer, S/o. Abdul Jabbar Mohammed, Aged 38years, Occ: Business, H.NO.1-7-36/A, Risala Azamabad, Musheerabad, Hyderabad, Hyderabad - 500020, Telangana State. Also at: Mohammed Abdul Khadeer, S/o. Abdul Jabbar Mohammed, C/o. Royal Enterprises, Aged 38years, Occ: Business, R/o.1-2-608/A/5, Beside Vaartha Office, Lower Tankbund, Hyderabad -500029, Telangana State (Borrower) ...Defendants
Please take the summons in the above O.A.No.670 of 2022 filed by the Applicant for Recovery of money of Rs. 38,38,591.96 Ps against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to 30.12.2022.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 30.12.2022 at 10.30a.m at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 15th Day of November, 2022.
(By Order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన దోపిడీదొంగలు





టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన దోపిడీదొంగలు. వారి వద్ద లభించిన వాహనాలు, సెల్‌ఫోన్లు

### ఖరీదైన సెల్‌ఫోన్లు, కారు, ద్విచక్ర వాహనం జప్తు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ఓఎల్‌ఎక్స్ అనే ఆన్‌లైన్ యాప్ ద్వారా సెల్‌ఫోన్లను విక్రయించే వ్యక్తులను టార్గెట్ చేస్తూ వారిని దారి మళ్లించి వారి వద్ద వున్న ఖరీదైన సెల్‌ఫోన్లను దొంగిలి స్తున్న ఇద్దరు దొంగలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఐదు ఖరీదైన ఫోన్లతో పాటు ఒక స్విఫ్ట్ కారు, ఇంకో ద్విచక్ర వాహనాన్ని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు మంగళవారం మీడియాకు వెల్లడించారు. గోల్కొండ పరిధిలో నివసించే మహమ్మద్ ఇక్రాముద్దీన్ అలియాస్ ఇక్రం, మహమ్మద్ హసన్ అనే యువకులు కొన్ని నెలలుగా దారి దోపిడీలు చేయసాగా రు. వీరితో పాటు రిజ్వాన్ (ఇతను పరారీలో వున్నాడు) కూడా ఈ ముఠాలో సభ్యుడుగా వున్నాడు. ఇలా ముగ్గురు కలిసి ఒక పథకం ప్రకారం ఓఎల్‌ఎక్స్ యాప్ ద్వా రా ఖరీదైన సెల్‌ఫోన్లను అమ్మాలనుకునే వారిని టార్గెట్ చేసి వారి వద్ద నుంచి ఫోన్లను దొంగిలించసాగారు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఈ ముఠాలోని నేర గాళ్లు సెల్‌ఫోన్లను అమ్మాలనుకునే వారిని తాము ఎంపిక చేసిన ప్రాంతాలకు రప్పించి నేరాలకు పాల్పడుతున్నారు. ఇందులో మొదటి ఘటన మూడు నెలల క్రితం రా యదుర్గం పరిధిలో గల ఐకియా షోరూం వద్ద జరిగింది. ఇక్రంతో పాటు హసన్ ఈ షోరూం వద్దకు ద్విచక్ర వాహనంపై వచ్చారు. ఇదే సమయంలో సెల్ ఫోన్ అమ్మేందుకు వచ్చిన వ్యక్తిని మాటల్లో వుంచి అతనివద్ద నుంచి రెండుఫోన్లను దొంగిలించారు. దీనిపై రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. కాగా మరో ఘటనలో బంజారాహిల్స్ పరిధిలో గల బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వద్దకు ఓఎల్‌ఎక్స్ యాప్ ద్వారా సెల్‌ఫోన్ అమ్మేందుకు వచ్చిన వ్యక్తిపై ఇక్రంతో పాటు రిజ్వాన్‌లు దాడిచేసి అతని వద్ద నుంచి ఒక ఫోన్‌ను దొంగిలించారు. ఈ ఘటనలో ఇక్రం రిజ్వాన్‌లు మొదట నంబర్ ప్లేట్‌లేని స్విఫ్ట్ కారులో వచ్చారు. సెల్‌ఫోన్ అమ్మేందుకు అక్కడికి వచ్చిన వ్యక్తిని కారులో కూర్చోవాలని కోరగా అందుకు బాధితుడు అంగీకరించాడు. అనంతరం అతని వద్ద వున్న సెల్‌ఫోన్‌ను తీసుకుని వెంటనే ఇక్రం, రిజ్వాన్‌లు కారులో నుంచి బయటకు తోసేసి ఉడాయించారు. ఈ ఘటనలో బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదయ్యింది. ఈ రెండు ఘటనలపై విచారించేందుకు రంగంలో దిగిన సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృందం కొంత సమాచారం సేకరించి, ఈ నేరాలకు ఇక్రం ముఠా కారణమని తేల్చింది. వీరిపై నిఘా వుంచగా మంగళవారం నాడు ఇక్రం, హసన్‌లు దొరికిపోయారు. రిజ్వాన్ పారిపోయాడు. పట్టుబడ్డ నిం దితుల నుంచి ఐదు సెల్‌ఫోన్లతో పాటు దారి దోపిడీల స మయంలో వాడిన స్విఫ్ట్ కారు, ద్విచక్ర వాహనాన్ని జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండరు ప్రకటన
"ఇ"నిట్ నం.21/ENC(R)/MDK/EE(R)/DEE6/AEE/2022, తేదీ:28.11.2022
మెదక్ జిల్లాలో నాన్‌ప్లాన్ (MDR) 2022-23 క్రింద "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. (11) రోడ్ పనులు. టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్‌ను "tender.telangana.gov.in" నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ: 16.12.2022 మ.3.30గం.ల వరకు.
సం/-. ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ (R&B) తరఫున, స్టేట్ రోడ్స్&CRN
DIPR.No.2461-DP/CL/Advt/1/2022-23 తేదీ: 29.11.2022

రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ
(భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వశాఖ క్రింద చట్టబద్ధమైన అథారిటీ), యూనిట్ నం.702-బి, 7వ అంతస్తు, కొన్నిక్స్ టవర్-II, DMRC భవనం, అజ్మీరీ గేట్, న్యూఢిల్లీ-110002, ఫోన్:+91-11-23232854, ఫ్యాక్స్:+91-11-23232835.
ఇ-టెండరు ద్వారా ప్రతిపాదనకు అభ్యర్థన
(RFP నోటీస్ నం.2022 యొక్క RLDA/RFP/CT-47, తేదీ:24.11.2022)
సికింద్రాబాద్, గౌహతి మరియు రాజ్‌కోట్ వద్ద రైల్వే కాలనీల యొక్క తిరిగి అభివృద్ధి నిమిత్తం ప్రాజెక్టు మేనేజింగ్ సర్వీసుల ఏర్పాటుకు అథారిటీ ఇంజనీర్ నియామకం కొరకు ప్రతిపాదనకు అభ్యర్థన RFP

| సైట్ | సర్వీసుల పూర్తికి అంచనా కాలం | బిడ్ సెక్యూరిటీ | ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ సర్వీసులకు అంచనా ధర |
| --- | --- | --- | --- |
| సికింద్రాబాద్, గౌహతి మరియు రాజ్‌కోట్ వద్ద రైల్వే కాలనీల తిరిగి అభివృద్ధి | నిర్మాణ కాలం 36 నెలలు మరియు లోపాల బాధ్యత కాలం 24 నెలలు | రూ.2,96,600/ | రూ.2,93,19,900/- |

ఆన్‌లైన్ ఇ-బిడ్ దాఖలుకు చివరి తేదీ: 28.12.2022 మ.15.00గం.వరకు.
ఇ-బిడ్స్ తెరచుట: 28.12.2022 మ.15.30 గం.ల వద్ద
ప్రాజెక్టు సంబంధిత తదుపరి వివరాలకు మా వెబ్‌సైట్ www.rlda.indianrailways.gov.in లేదా 'e-tender' హెడ్డింగ్ క్రింద ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ www.tenderwizard.in/RLDA పైన దర్శించండి. మరియు ఏ స్పష్టీకరణకైనా, సంప్రదించవచ్చును.

| | | | |
| --- | --- | --- | --- |
| జాయింట్ జనరల్ మేనేజర్/ ప్రాజెక్ట్,SC.M:94404 67999 kurrasr@gmail.com | జాయింట్ జనరల్ మేనేజర్/ ప్రాజెక్ట్-1,M:94317 76577 jgm.p1@rlda.railnet.gov.in | జాయింట్ జనరల్ మేనేజర్/ప్రాజెక్ట్/ADI M:94291 36384 jgmrldaadi@gmail.com | ఇ-బిడ్ విచారణల కొరకు: శ్రీ సూరజ్‌సింగ్,M:95996 53865 suraj@etenderwizard.com |

గమనిక: ఏ సవరణ లేదా చేర్పు అయినా RLDA యొక్క వెబ్‌సైట్‌పైన మాత్రమే ప్రచురించబడును. AM టెండర్,(M) 87505 54811

వార్త

రాజకీయాలలో ఆత్మహత్యలు తప్ప హత్యలు ఉండవు.
-జాన్ లాసెటర్

-జలగం వెంగళరావు

# కాలుష్యమేఘాలు!

కాలుష్యనివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను జటిలం చేస్తున్నాయి.ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది.దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. కాలుష్యమేఘాలు అంతకంతకు కమ్ముకోవడం ఆందోళన కలిగిస్తున్నది. నగరాల పరిస్థితి రోజురోజుకు మరింత దారుణంగా తయారవుతున్నది. వాయు, నీటికాలుష్యం నగర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరొకపక్క రోజు రోజుకు గ్రామాల నుండి నగరాలకు వలస వచ్చేవారు ఎక్కువ కావడం సమస్యను మరింత జటిలం చేస్తున్నది. ఇక మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంత ప్రయత్నం చేస్తున్నా మరొకపక్క కొత్తకొత్తవి పుట్టుకు వస్తూనే ఉన్నాయి. స్వచ్ఛభారత్ పేరుతో కేంద్రం దేశంలో పరిశుభ్రతను ఒక ఉద్యమంలా చేపడుతున్నాసాక్షాత్తు దేశరాజధాని ఢిల్లీతోపాటు ఇరవై రెండు నగరాలు మురికి వాడల జాబితాలో చేరడం దురదృష్టకరం. ప్రపంచ వ్యాప్తంగా గుర్తించిన ముప్పైకాలుష్య పీడిత నగరాలలో ఇరవైరెండు భారతదేశంలోనే ఉన్నాయి. అత్యంత కాలుష్యపీడిత రాజధాని నగరంగా ఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్డు-2020 పేరిట ఒక సంస్థ రూపొందించిన ఆ నివేదిక గతంలో ప్రపంచవ్యాప్తంగా విడుదలై విస్తుపోయే విషయాలు వెల్లడించింది.ఢిల్లీ వాయుకాలుష్యం రానురాను పెరిగిపోతున్నదనే విషయాన్ని స్పష్టం చేసింది. ఢిల్లీ వాయువు నాణ్యత 2019 కంటే ఆ మరుసటి యేడాది 15 శాతం పెరిగింది. దేశంలో ఆరుమెట్రో నగరాలు ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, ముంబయి, హైదరాబాద్‌లలో జరిపిన సర్వేలలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. నీటి, గాలి నాణ్యత, వాతావరణంలో మార్పులు, అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఆ సర్వేలో వాయు కాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు పోట్లుపొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం పరిమితికి మించి తీవ్రస్థాయిలో ఉన్నట్లుగా బయటపడింది. ఇంకొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతో పాటు నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. ఇక వాహనకాలుష్య పరిస్థితి పరిమితులు దాటిపోయింది. హైదరాబాద్ నగర శివారులోని పరిశ్రమలు,గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఆపు లేకుండాపోతున్నది. దాదాపు నాలుగైదు దశాబ్దాలుగా కొనసాగుతున్న మూసీ ప్రక్షాళన ఇంకా ఒక కొలిక్కిరాలేదు. ఇప్పటికీ కొన్ని పరిశ్రమలు మూసీలో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి.ఒకనాడు తాగునీరు అందించిన అనేక నీటి వనరులు ఇప్పుడు పూర్తిస్థాయిలో కాలుష్య కాసారంగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టు పక్కల ప్రాంతాల వారికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇక హైదరాబాద్ నగరమే కాదు దేశంలోని అనేక నగరాల్లో వాహన కాలుష్యం అదుపుతప్పుతున్నది. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు. ఎప్పటికప్పుడు చట్టాలు మారుస్తున్నా,జరిమానాలు విధిస్తున్నా వాహన కాలుష్యం మాత్రం అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతున్నది. వాస్తవంగా 1993లో మొదటిసారిగా వాహన కాలుష్య నియంత్రణకు కాలుష్య నియంత్రణ మండలి ఎసిబిని ఏర్పాటు చేశారు.అప్పటి నుంచి అధికారుల మీద అధికారులను నియమిస్తున్నా, నిబంధనలను రూపొందిస్తున్నా, మార్పులు చేస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. చట్టాలన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్,దుమ్ముధూళి పెరిగిపోతున్నది. వాహనాల సంఖ్య పెరిగే కొద్దీపర్యావరణం అంతా కలుషితమైపోతున్నది. పెట్రోలు లాంటిఇంధనాలలో జరుగుతున్న కల్తీ ఈ కాలుష్యాన్ని మరింత పెంచిపోషిస్తున్నది. ఈ కల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వడంలేదు. మొత్తంమీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న వాయుకాలుష్యంతో పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేక వ్యాధులబారిన పడుతున్నారు.భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం తీవ్రసమస్యగా తయారవుతున్నది. వాయుకాలుష్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా దాదాపు తొంభైలక్షల వరకు అర్థాంతర మరణాలు సంభవిస్తున్నట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. అల్పాదాయ, మధ్యాదాయ దేశాలకు ఈ కాలుష్య ప్రభావం తీవ్రంగా ఉంది. అంతకుముందు ఒక విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో భారత్ 132 దేశాలకంటే అట్టడుగునున్నట్లు బయటపడింది. భారత్‌లో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికంటే ఐదురెట్లు అధికంగా ఉంది. శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేకవ్యాధులకు కారణమవుతున్నది. ప్రత్యేకించి భావితరం బాలబాలికల బతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు వెల్లడయింది. అయిదేళ్ల లోపు బాలబాలి కల్లో పద్నాలుగుశాతం శ్వాససంబంధిత వ్యాధులకు చికిత్స పొందుతూ ఆస్పత్రుల్లోనే కన్నుమూస్తున్నారు.వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు, పక్షవాతానికి, ఊపిరితిత్తుల కేన్సర్‌కు మూలం అవుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి జరగాలి.

> వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవన్‌సన్

> పాలకులు సాధారణంగా ప్రజల వంటివారు కారు. పాలకులు మంచివారైతే ప్రజలు కూడా మంచివారుగా ఉంటారు.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### చైనాని వదలని కరోనా భూతం

కరోనా మహమ్మారి తాను మూడేళ్ల క్రితం తొలుత ఉనికిలోకి వచ్చిన దేశం చైనాని ఇంకా వీడిపోవడం లేదు. ప్రపంచదేశాల్ని రెండేళ్ల పట్టిపీడించిన మహమ్మారి ప్రస్తుతానికి అన్ని చోట్లా అదుపులోనే ఉన్నా చైనాలో మాత్రం వేలకొద్దీ కేసులు ఇప్పటికీ నమోదవుతున్నాయి. మిగతా దేశాలు కరోనాతో సహజీవనం అన్న లైన్‌లో దాన్నిఎదుర్కొగా చైనా మాత్రం దాన్ని ఢీకొట్టడం అన్నలైన్ తీసుకుంది. జీరో కొవిడ్ విధానం అమలు చేస్తూ అందులో భాగంగా పెద్దఎత్తున టెస్టింగ్ చేయడం, లాక్‌డౌన్‌లు అమలు చేయడంలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తోంది. బహుశా ఆ విధానం సరైనది కాదు. తాత్కాలికంగా బాగా పనిచేసిన విధానాన్ని దీర్ఘకాలికంగా అమలు చేయడంవల్ల నష్టమే ఎక్కువ. నెలల తరబడి లక్షలాది మంది ఇళ్ల దాటలేని స్థితిలోనే ఉండడం,ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా చిక్కుల్ని తెస్తుంది.మిగతా దేశాలు భిన్నమైన విధానం పాటించడం వల్ల ప్రజల్లో వైరస్‌చెలామణి అయి తన ప్రభావాన్ని కోల్పోయింది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఉద్యోగులంటే చులకన భావం తగదు!

అవసరమైతే కాళ్ల పట్టుకునే నైపుణ్యం ఉండాలని సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ ఉద్యోగులకు సూచించడం వారి అధికార దురహంకారానికి అద్దంపడుతున్నది. ఉద్యోగుల్లో మంత్రిగారికంటే ఉన్నత విద్యావంతులుంటారు.వారి మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం మంత్రులకు తగదు. మంత్రులు ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు వారిసొంత డబ్బులు ఇవ్వడంలేదు.ప్రజలు చెల్లించినపన్నుల నుంచి ఇస్తున్నారు. ఆ ఇచ్చే వేతనాలు ఎప్పుడు వస్తాయో తెలి యదు. డి.ఎ బకాయిలు పేరుకుపోతున్నాయి. బాధ్యతారాహిత్యపాలనతో ఉద్యోగులకు నీతులుచెప్పే నైతికహక్కు కోల్పోయారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### స్పష్టత లేని జనసేన!

రానున్న ఎన్నికల్లో తన వ్యూహంపై జనసేన పార్టీకి స్పష్టత లేనట్లు అర్థమవుతుంది. ప్రభుత్వవ్యతిరేక ఓటు చీలనీయమన్నారు.నాకే అధికారం ఇవ్వమని తాజాగా కోరుతున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో పూర్తికాలం పనిచేస్తున్న ప్రతిపక్షం గత ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకిదిగి నలభైశాతం ఓట్లు సాధించిన విషయం పవన్ కళ్యాణ్‌కు తెలియనిది కాదు.ప్రధాని రోడ్ మ్యాప్ కోసం ఎదురు చూస్తున్నామని చెప్పి, ఇప్పుడు బిజెపి సహకారం అవసరం లేదన్నట్లు మాట్లాడుతున్నారు. నిలకడలేని ఆలోచనలతో ప్రజావిశ్వాసం పొందలేరు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వైట్‌పేపర్ రివల్యూషన్

చైనీయులు దేశంలో తమకు ఏమాత్రం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవనిచెప్పేందుకు అనుసరిస్తున్నవైట్‌పేపర్ రివల్యూషన్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది. చైనాలో కొవిడ్‌ను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ ప్రభుత్వంతీసుకువచ్చిన జీరోకొవిడ్ పాలసీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.అక్కడివిద్యార్థులు, యువత ప్రభుత్వ తీరుకు నిరసనగా తెల్ల కాగితాలను ప్రదర్శిస్తూ నిరసనకు దిగుతున్నారు. కొవిడ్‌ను కట్టడి చేసేందుకు ఇళ్లకు తాళాలు వేసి నిర్బంధం చేసిన కారణంగా అక్కడి ఒక బహుళ అంతస్తుల భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 10మంది ప్రాణాలు కోల్పోవడం విచారకరం. అక్కడి వాస్తవ పరిస్థితులను ప్రపంచానికి తెలియచేయడానికి ప్రయత్నిస్తున్న విదేశీ మీడియా ప్రతినిధులను తిట్టికొట్టి వేధించడం, తిప్పి పంపడం వంటి చర్యలు దారుణం. నిరసనకారుల హక్కులను కాలరాస్తూ వారిపై ఉక్కుపాదం మోపడాన్ని ఐక్యరాజ్యసమితి అడ్డుకోవాలి.

- చల్లాచంద్రశేఖర్ రెడ్డి కలువాయి, నెల్లూరుజిల్లా

### వెయ్యినోటు ముద్రించాలి

2016లో నోట్లరద్దులో భాగంగా రద్దుఅయిన వెయ్యి రూపాయల నోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవడం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది. రద్దు చేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండు వేల నోటుని వెంటనే ముద్రించినప్పటికీ వెయ్యినోటుని మాత్రంప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థం కావడం లేదు. గత రెండేళ్ల క్రితమే రెండువేల నోటుని ముద్రించడం ఆపేశామని రిజర్వు బ్యాంక్ ప్రకటించింది. వెయ్యి నోటు చెలామణిలో లేక అనేక వ్యాపారలావాదేవీల్లో ప్రజలు చాలారకాల ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజల కనీస అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వం వెంటనే కొత్త వెయ్యి రూపాయల నోటుని తయారు చేసి విడుదల చేయాలి.

-పసునూరి శ్రీనివాస్,మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### భర్తీ చేయకుండా బదలీలా?

రాష్ట్ర హైకోర్టులోఇప్పటికే ఆరుగురు న్యాయమూర్తుల పోస్టులు భర్తీ చేయవలసి ఉండగా ఇద్దరు న్యాయమూర్తులను ఆకస్మాత్తుగా బదలీ చేయడం ఆశ్చర్యంగా ఉంది. నిజానికి రాష్ట్ర హైకోర్టులో వ్యాజ్యాలు అనూహ్యంగా పెరిగిపోతున్నాయి. ఆపైన కోర్టుతీర్పుల ఉల్లంఘన కేసులు నాలుగువేల పైమాటే! వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ఈ విధంగా ఆకస్మిక బదలీలు చేయడం సరైన నిర్ణయంకాదు. పారదర్శకత లేని నిర్ణయాలతో వ్యవస్థలపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పటిష్టమైన ఎన్నికల సంస్కరణలే శరణ్యం

**భారతదేశంలో అత్యంతకీలకమైన బాధ్యతలు కల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌లు స్వతంత్రంగా వ్యవహరించడానికి పని చేయడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకానికి కొలీజి యం వ్యవస్థ ఉన్నట్లుగానే ఎన్నికల కమిషనర్లను నియమించడా నికి ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఎన్నికల కమిషన్‌పై వస్తున్న ఆరోపణలకి స్వస్తి పలకడంతోపాటు ఆ వ్యవస్థ మరింత పారదర్శకంగా పనిచేసే అవకాశం కల్పించినట్లు అవుతుంది. మహాకవి ఆరుద్ర చెప్పినట్లు భారతదేశ రాజకీయాలు మేడిపండు లాంటివి కాబట్టి మేడిపండు లాంటి రాజకీయాల నుండి మేలిమి ఆశించడం దురాశ అవుతుందేమో.**



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశం లాంటి ఒక అతిపెద్ద ప్రజాస్వామిక దేశానికి ఎన్నికలను నిర్వహించడానికి ఎన్నికలను నియంత్రించడానికి రాజ్యాంగబద్ధమైన ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్‌ని ఏర్పాటు చేసినవారు 324 ఆర్టికల్ ద్వారా 1950లో ఏర్పాటైన భారత ఎన్నికల కమిషన్ ఇప్పటివరకు 17 పర్యాయాలు లోక్‌సభ ఎన్నికలను రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతో పాటు అనేక ఇతర ఎన్నికలను నిర్వహించింది. 1952 నుండి ఇప్పటివరకు భారత ఎన్నికల కమిషన్‌కి 25మంది ప్రధాన ఎన్నికల కమిషనర్లుగా వ్యవహరించారు.1989 వరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఎన్నికల కమిషన్ తరువాత ప్రధాన ఎన్నికల కమిషనర్‌తోపాటు మరో ఇద్దరు కమిషనర్లను నియమిస్తున్నారు. 72 సంవత్సరాల భారత ఎన్నికల కమిషన్ చరిత్రలో ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్‌పైన ఎన్నికల ప్రధాన కమిషనర్లపైన అనేక రకాల ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. ఎన్నికలను పారదర్శకంగా నిబంధనల మేరకు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలమవుతుందని అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుని ఎన్నికల తేదీలను నిర్ణయిస్తుందనే ప్రధానమైన ఆరోపణలను ఎన్నికల కమిషన్ ఎదుర్కొంటుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలు తమకి అనుకూలంగా వ్యవహరించే అధికారులను ఎన్నికల కమిషనర్లుగా నియమిస్తున్నారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో భారత ఎన్నికల కమిషన్‌కి కమిషనర్లను నియమించడానికి ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థను ఏర్పాటు చేయాలనే పిటిషన్‌పైన కెఎం జోసెఫ్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులుగల సుప్రీంధర్మాసనంలో వాదనలు జరుగుతున్న సందర్భంలోనే ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్‌నీ నియమించడం ఆ నియామకంపై సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేయడంతో మరోసారి ఎన్నికల కమిషనర్ల నియామకంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన సంస్థలు పారదర్శకంగా ప్రభుత్వాల ఒత్తిడికి లోనుకాకుండా నిష్పక్షపాతంగా స్వయం ప్రతిపత్తితో పనిచేసినప్పుడే ఆయా సంస్థల గౌరవం పెరుగుతుంది.రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ఆర్థికసంఘం ఎన్నికల కమిషన్ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అంతరాష్ట్ర మండలి మహిళా కమిషన్‌సుప్రీంకోర్టు లాంటి సంస్థలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీల కనుసన్నలలో వారి ప్రయోజనాలు కాపాడటానికి పనిచేస్తున్నాయనే ఆరోపణలు గతంలో అనేక సందర్భాలలో వస్తూనే ఉన్నాయి. రాజ్యాంగబద్ధమైన ఈ సంస్థలు నిష్పక్షపాతంగా రాజ్యాంగం కల్పించిన అధికారంతో పని చేసినప్పుడు సమాఖ్యస్ఫూర్తికి ప్రమాదం ఏర్పడదు. అలాగే ఆయా సంస్థలు ఔన్నత్యం ఇనుమడిస్తుంది. ప్రజాస్వామిక దేశాలలో ఎన్నికల ద్వారానే ప్రభుత్వాలు ఏర్పడతాయి. కాబట్టి ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధమైన సంస్థలు ఏవిధమైన ఆరోపణలకి తావు లేకుండా ఎన్నికలు నిర్వహించడమే కాదు నిష్పక్షపాతంగా తన విధులను నిర్వర్తించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. పార్టీల ప్రభావాలకు దూరంగా పనిచేసినప్పుడే బహుళ పార్టీ వ్యవస్థ ఉన్న మనలాంటి దేశంలో ఎన్నికలు సక్రమంగా నిర్వహించబడతాయి. భారత ఎన్నికల కమిషన్‌కి 10వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా వ్యవహరించిన టిఎన్ శేషన్ ఎన్నికల సంస్కరణలను తీసుకురావడంలోనూ ఎన్నికలకమిషన్‌కి ఒక ప్రత్యేకమైన గుర్తింపు తీసుకురావడంలోనూ తనదైన ముద్రవేశారు అనే చెప్పాలి. మూడు దశాబ్దాలక్రితం ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా తాను తీసుకొచ్చిన



అనేక ఎన్నికల సంస్కరణలు రాజకీయ పార్టీలలో రాజకీయ నాయకుల గుండెల్లో రైళ్ల పరిగెత్తించాయి అనటంలో అతిశయోక్తి లేదు. ఓటర్ ఐడికార్డు అనుమతి లేకుండా గోడలపై రాయడం, మైకులు వాడటంపై నిషేధం. ఎన్నికలలో ఖర్చుకి పరిమితి విధించడం మతపరమైన ప్రదేశాలలో, విద్యాసంస్థలలో ఎన్నికల ప్రచారంపై నిషేధం సంస్థాగత ఎన్నికలు నిర్వహించని పార్టీల గుర్తింపు రద్దు లాంటి సంస్కరణలు భారతదేశ ఎన్నికల విధానంలో కొంత మేరకు ప్రక్షాళన జరిగిందనే చెప్పాలి. భారత ఎన్నికల కమిషన్ చరిత్రలో టిఎన్ శేషన్ తీసుకువచ్చినా సంస్కరణలు తన తరువాత ప్రధాన ఎన్నికల కమిషనర్లుగా వ్యవహరించిన ఎంఎస్‌గిల్ జెఎం లింగ్డో టిఎస్ కృష్ణమూర్తిలు కూడా అమలు చేశారు. ప్రస్తుతం ఎన్నికల ప్రధాన కమిషనర్, కమిషనర్ల నియామక ప్రక్రియపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా ఎన్నికల కమిషన్‌కి శేషన్ లాంటి ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్ కావాలని వ్యాఖ్యానించిందంటే ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా టిఎన్ శేషన్ ఎంత సమర్థవంతంగా నిజాయితీగా పనిచేశారో అర్థంచేసుకోవచ్చు. దరిదాపు80 కోట్లకుపైగా ఓటర్లు ఉన్న భారతదేశం లాంటిఅతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల నిర్వహణ అంత తేలికైనవిషయం కాదు. ఎన్నికలను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ మరిన్ని కఠినమైన సంస్కరణలు తీసుకురావలసిన అవసరం ఉందనే భావనవ్యక్తం అవుతుంది. ముఖ్యంగా ఓటర్ల నమోదులో జరుగుతున్న అవకతవకలు ఎన్నికల సమయంలో పార్టీలు అభ్యర్థులు నిబంధనలను అతిక్రమించి పెడుతున్న ఖర్చుని ఓటర్లకి పంచుతున్న మద్యం, డబ్బులను నియంత్రించడంలో ఓటర్లను ఆకర్షించడానికి వివిధ రూపాలలో పెడుతున్న ప్రలోభాలను అసాధ్యమైన హామీలను ఇవ్వడం లాంటి విషయాలలో కేంద్ర ఎన్నికల సంఘం మరిన్ని సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఒక పార్టీ ఐదువేల రూపాయలు, మరొకపార్టీ నాలుగువేల రూపాయలు ఓటర్లకు పంచిందని పార్టీలు ఇచ్చిన డబ్బులు తీసుకున్నామని ప్రచార మాధ్యమాల సాక్షిగా ప్రజలు చెపుతున్నా ఆ పార్టీలపై చర్యలు చేపట్టలేని ఆచేతన స్థితిలో ఎన్నికల కమిషన్ ఉండిపోయిందనే భావన సామాన్య ప్రజలలో కలుగుతుంది. కాబట్టి ప్రస్తుతం ఉన్న నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి పౌర సమాజం ఆశిస్తున్న విధంగా ఎన్నికల సమయంలో పార్టీలు, అభ్యర్థులు ఇస్తున్న హామీలను ప్రలోభాలను నియంత్రించడానికి కొత్త సంస్కరణలు తీసుకురావడానికి ఎన్నికల కమిషన్ కమిషనర్లు స్వతంత్రంగా రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి. దేశంలో తరచూ ఎన్నికలు జరగడం వలన ఎన్నికల నిర్వహణప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుంది.కాబట్టి కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల విధానాన్ని ప్రతిపాదిస్తుంది. అయితే ఈ జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఎన్నికల నిర్వహణ సంస్కరణలను తీసుకొచ్చే బాధ్యత ఎన్నికల కమిషన్‌దే. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పారదర్శకంగా పనిచేయాలన్నా, నిబంధనలను కఠినంగా అమలు చేయాలన్నా సుప్రీంకోర్టు భావిస్తున్నట్లుగా కమిషనర్ల ఎంపిక విధానంలో మార్పులు చేయాల్సిన అవసరంఉంది. రాయ్ బరేలి లోక్‌సభ స్థానంలో ఇందిరాగాంధీపై పోటీ చేసి ఓడిపోయిన రాజ్ నారాయణ ఇందిరాగాంధీ ఓటర్లను ప్రలోభపెట్టి గెలిచింది కాబట్టి తన ఎన్నికను రద్దు చేయాలని అలహాబాద్ హైకోర్టుకి వెళ్లిన సందర్భంలో అలహాబాద్ హైకోర్టు అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఎన్నికను రద్దుచేస్తూ రాజ్ నారాయణ గెలిచినట్టుగా తీర్పునివ్వడంతోపాటు ఇందిరాగాంధీ ఆరు సంవత్సరాల పాటు ఏ ఎన్నికలలో పోటీ చేయరాదని తీర్పుని ఇవ్వడం జరిగింది.ఇప్పుడు సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా అదే ప్రశ్నను లేవనెత్తుతుంది. ప్రధానమంత్రితో ఎన్నికల కమిషన్ తలపడే సందర్భం వస్తే ప్రధానిపై ఆరోపణలు వస్తే ప్రధాన ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోగలరా?భారతదేశంలో అత్యంతకీలకమైన బాధ్యతలు కల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌లు స్వతంత్రంగా వ్యవహరించడానికి పని చేయడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకానికి కొలీజియం వ్యవస్థ ఉన్నట్లుగానే ఎన్నికల కమిషనర్లను నియమించడానికి ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఎన్నికల కమిషన్‌పై వస్తున్న ఆరోపణలకి స్వస్తి పలకడంతోపాటు ఆ వ్యవస్థ మరింత పారదర్శకంగా పనిచేసే అవకాశం కల్పించినట్లు అవుతుంది. మహాకవి ఆరుద్ర చెప్పినట్లు భారతదేశ రాజకీయాలు మేడిపండు లాంటివి కాబట్టి మేడిపండు లాంటి రాజకీయాల నుండి మేలిమి ఆశించడం దురాశ అవుతుందేమో. ●

# అమెరికాతో పోటీపడుతున్న ఉత్తర కొరియా

కనుమ ఎల్లారెడ్డి

ఉత్తర కొరియా ఇది గతంలో రష్యా ఆధీనంలో ఉండేది. 1948 సెప్టెంబర్ 9న కమ్యూనిస్ట్ రాజ్యాంగా గుర్తింపు పొందింది. విశ్వంలోనే అన్నీ రాజ్యాల కన్నా ఇటీవల ఉత్తరకొరియా అణుపరీక్షలు అన్ని దేశాలను కలవరపెడుతున్నాయి. అయితే అమెరికా ఎటువంటి కలవరపాటుకు గురికాలేదు. కాదు కూడా. ఎన్నో మార్లు ఉత్తర కొరియాను అణువిషయంలో ప్రశ్నించిన సరైన సమాధానం ఇవ్వని పరిస్థితి. అంటే ఒక దేశం అదుపు ఆజ్ఞలలో ఉండడం అనే ధోరణి కానవస్తోంది. ఇక్కడ అమెరికా తలచుకుంటే ఉత్తర కొరియాను ఉఫ్ మని ఊదిపారేస్తుంది. కానీ యుద్ధం, బెదిరింపులు మా లక్ష్యం కాదు అనే మిషతో అమెరికా ఉంది. ఉత్తర కొరియా కంటే భయంకరమైన సామర్థ్యం ఉన్న క్షిపణులు, అణుబాంబులు అగ్రరాజ్యం సొంతం. ఉట్టి బాహాట ప్రకటనలు ఆదేశం చేయదు. ఉత్తరకొరియా శక్తివంతమైన హ్యాసాంగ్-17 పరీక్ష విజయవంతం అయిందని చంకలు గుద్దుకుంటోంది. దానిని మించిన క్షిపణులు అమెరికా వద్ద ఉన్నాయి. అందుకే అమెరికా వేచి చూస్తోంది. ఇలాగే రెచ్చిపోతే మాత్రం ఉత్తరకొరియా తీవ్రంగా దెబ్బతినవలసి వస్తుంది. అటువంటి పరిస్థితి రాకూడదని అమెరికా నిర్ణయం ఉత్తర కొరియాను ఒక చూపు చూడాలంటే అమెరికాకు ఎంతో సమయం, కాలం పట్టదు. ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ యుద్ధంవల్ల పరిస్థితులు దారుణంగా తయారైనాయి. రేపు ఉత్తరకొరియా దండెత్తితే ప్రపంచమే అతలాకుతలం అవుతుంది. అందుకే అమెరికా, ఉత్తరకొరియా పట్ల సంయమనంతో వ్యవహరిస్తోంది. అది తెలియక ఉత్తరకొరియా అనేక బాలిస్టిక్ క్షిపణులు పరీక్షలు జరిపి అవి విజయవంతం అయితే మాకు ఎదురులేదు అని పరోక్షంగా అమెరికాను ఉద్దేశించి ఈ ప్రకటనలు చేశారు. ఉత్తర కొరియా వెనుక చైనా హస్తం కూడా ఉన్నట్లు దౌత్యకమవుతోంది. ఇది కాదనలేని సత్యం.



చైనా, ఉత్తరకొరియాను బాగా ప్రోత్సహించడం చేస్తోంది. అందుకు ఉత్తరకొరియా పేట్రేగిపోతోంది. ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా ఉండాలంటే 'యావ' ఉత్తరకొరియాకు ఎక్కువగా ఉన్నట్లు ఉంది. ఉత్తరకొరియా ఏ దేశానికి భయపడని రీతిలో ఆ దేశ శాస్త్రవేత్తలు ఐ.సి.బి.యం క్షిపణి ప్రయోగం అనగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. భూమి ఆధారిత అణు సాయుధ క్షిపణి దాదాపు 5,600కి.మీ పరిధికలిగి ఉంది. ఇది చూసుకునే ఉత్తరకొరియా పేట్రేగిపోతోంది.ప్రస్తుతం విశ్వంలో ఈ క్షిపణులు ఉండేది రష్యా,చైనాలకు మాత్రమేఉన్నాయి. కాకపోతే ఈ క్షిపణి అమెరికాపై ప్రయోగించే సాహసం ఉత్తరకొరియా చేయకపోవచ్చు. ఒకవేళ చేసినా తదనంతర పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి.ఇది చరిత్ర చెప్పేసత్యం. రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికాలోని పెరల్ హార్బర్‌ను నాశనం చేసిన జపాన్ తదుపరి ఏమైందో అందరికి తెలిసిందే. హిరోషిమా, నాగసాకి భస్మీపటలం అయిపోయాయి.అందుకు ఉత్తరకొరియా జంకవచ్చు. మంచి సామర్థ్యం ఉన్న బాలిస్టిక్ క్షిపణిని తయారు చేసిన తమ దేశ శాస్త్రవేత్తలకు పదోన్నతులు ఇవ్వడం, వారి వేతనాలు పెంచడం అనేది ఆ దేశ స్థాయిని బట్టి ఉంటుంది. మంచిదే దేశ రక్షణకు, దేశ సార్వభౌమత్వం, దేశ గౌరవం కాపాడుకోవాలనే ఉత్తర కొరియా ఉండవచ్చు. ఈ దిశలో ఒక బలమైన దృఢమైన సైన్యం తయారు చేస్తున్నాం అని కిమ్ చెప్పడం గమనార్హం. ఇక అగ్రరాజ్యం మాపై కన్నెత్తి కూడా చూడదు అని ఉత్తర కొరియా తెలిపింది. ఉత్తరకొరియా,చైనా ఏరకమైన, ఎన్ని అణు పరీక్షలు జరిపినా అగ్రదేశం తొణకదు. మీరు చెప్పి చేస్తుంటే అది వేచి చూసి దెబ్బతీస్తుంది. ముందు హెచ్చరిక చేస్తుంది. వినకపోతే ఆదేశాలు కష్టాలలో పడవలసిందే. ఆర్థికంగా కూడా ఆయా దేశాలు నష్టపోవచ్చు. ఆ దేశాలు అస్థిరతకు కూడా గురి కావచ్చు. అమెరికా చేసే పని ఇదే. ఇలా అన్ని దేశాలపై దాడి దాని లక్ష్యంకాదు.విధానం కాదు. ప్రతి దేశం సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలి. శాంతికోసం, విశ్వకళ్యాణం కోసం చేసే అణు పరీక్షలు మేము కాదనలేం.అయితే రెచ్చగొట్టే ధోరణి విజృంభిస్తే ఆ దేశం ప్రపంచ పటంలో నుంచి అదృశ్యం కావలసిందే. ఈ విషయాలు దేశాలు గ్రహించాలి. ●

# రోగనిర్ధారణ పరీక్షల దోపిడీని నియంత్రించేదెవరు?

లకావత్ చిరంజీవి నాయక్

ప్రైవేట్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులు ఉన్నదే దోచుకునేందుకు అన్న చందంగా రోజురోజుకు అందిన కాడికి దండుకుంటున్నారు. కొంచెం ఆరోగ్యం బాగోలేక ఆస్పత్రులకు వెళ్తేచాలు జేబుకు చిల్లుపడుతోంది. అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ టెస్టింగ్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు రెచ్చిపోతున్నాయి. కొన్ని చోట్ల వైద్యుల సూచనలు లేకుండానే స్కానింగ్‌లు, టెస్టులు చేసేస్తున్నారు. స్కానింగ్ సెంటర్లు, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్‌లో అమాయక ప్రజలను నిట్ట నిలువునా ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజల దగ్గర నుండి వేలాది రూపాయలు అక్రమంగా, బహిరంగంగా వసూలు చేస్తున్నారు.ఆ దోపిడీని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలి. అనుమతులులేకుండా స్కానింగ్‌సెంటర్ల ఏర్పాటు, అధిక ఫీజులు వసూళ్లు! యథేచ్ఛగా కొనసాగుతున్న దందా! సిటీలో వైద్యారోగ్యశాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో స్కానింగ్ సెంటర్లకు అడ్డూఅదుపు లేకుండాపోతుంది. స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్‌హోమ్స్ నిబంధనలను లెక్క చేయడం లేదు. అధికారులకు వీలున్నప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఆయా సెంటర్ల మీద కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. కొంత మంది సిబ్బంది స్కానింగ్ సెంటర్ల నిర్వాహకుల నుంచి ముడుపులు తీసుకొని వీటివైపు కన్నెత్తి చూడటం లేదు. స్కానింగ్ సెంటర్లు, డయాగ్నోస్టిక్ సెంటర్లకు రెన్యువల్ ఉండదు. స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌ల్లో ధరల పట్టికలను ప్రదర్శించకుండా రిఫరల్ డాక్టర్లకు కమిషన్లు ఇచ్చి అందినంత దోచేస్తున్నారు. ఆర్థికంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కొంతమంది స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు సిండికేట్‌గా మారి ధరలను పెంచారనే మాట అక్కడక్కడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకు ప్రజలకు సేవలందించాల్సిన ప్రైవేట్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులు అందినంత దోచుకుంటున్నాయి. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించినా సరే వారి దోపిడీ మాత్రం ఏమాత్రం ఆగడం లేదు. ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని ఈ దోపిడీ దందా భారీగానే సాగుతోంది. అవసరాన్ని బట్టి ధరలను పెంచేసి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. నగరాలలో, పట్టణాలలో, మండల కేంద్రంలోని, వీరి అవినీతికి అడ్డుఅదుపు లేకుండాపోతుంది. జ్వరాల సీజన్ ఉన్నప్పుడు ప్రజలను ముఖ్యంగా డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వివిధరకాల అనారోగ్యాలకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్, ఎం.డి డాక్టర్‌ను ఆశ్రయించడంతో



ప్రతి వైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్నిరకాల పరీక్షలు చేయించాలని వైద్యులకు అనుకూలంగా ఉన్నటువంటి ప్రైవేట్ ల్యాబ్‌కు పంపి పెదోళ్లనడ్డి విరుస్తున్నారు.ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా ప్రజల దగ్గర నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ అటు ప్రైవేట్ వైద్యులకు తమ ల్యాబ్‌ల నుండి కమిషన్ పొందుతున్నారు. పరీక్షలలో ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకున్నా కనీసం 500 రూపాయల నుండి 2000 రూపాయల వరకు మందులు రాస్తూ మెడికల్ షాపులో వచ్చే ఆదాయాన్ని పెంచి, మెడికల్ షాప్ నుండి కూడా కమిషన్ పొందుతున్నారు. కొన్ని ల్యాబ్‌లలో వివిధ పరీక్షలు నిర్వహిస్తే రక్తకణాల సంఖ్య తక్కువగా ఉన్నట్లు, మరికొన్ని పెద్దపెద్ద కార్పొరేట్ ఆస్పత్రులలో పరీక్షలు చేపిస్తే రక్త కణాలు అధికంగా ఉన్నట్లు ల్యాబ్ రిపోర్టులు వస్తున్నాయి. ఆయా ల్యాబ్‌లలో చూసి నిర్ధారించే వైద్యులు, టెక్నీషియన్లు, ప్రామాణికంగా నిర్ధారణ చేయకుండానే రిపోర్టులు ఇస్తూ ఉన్నారని రోగుల దగ్గరనుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదేశాలను తుంగలోతొక్కి వైద్యులు రోగుల్లో భయాన్ని కలిగిస్తూ అక్రమంగా అందినకాడికి దోచుకుంటూ ఉన్నారు. అవసరం లేకుండా వైద్యులు స్కానింగ్, ఎక్సరే తప్పనిసరి అని రోగులనుకోరుతూ బలవంతంగా స్కానింగ్,ఎక్సరే చేయిస్తున్నారు. ఈ మధ్యకాలంలో రోజురోజుకు చిన్నపిల్లలకు విపరీతంగా జ్వరాలు, దగ్గు,జలుబు వివిధ రకాల అనారోగ్యాలకు గురి అవుతున్నారు. అయితే వారు తప్పని పరిస్థితుల్లో పిల్లల డాక్టర్ దగ్గరికి పోయినప్పుడు స్కానింగ్,ఎక్సరే రాస్తూ అక్రమంగా అధికంగా, బలవంతంగా తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తూ బిల్డింగ్‌ల మీద బిల్డింగులు నిర్మించుకుంటున్నారు. కొందరు వైద్యులు స్కానింగ్ ల్యాబ్ నిర్వాహకులు వైద్యాన్ని వ్యాపారంగా మార్చేస్తున్నారు. స్వల్పంగా దగ్గు, జలుబు, జ్వరం ఉంటే చాలు అవసరం లేకున్నా వాటిని ఆసరా చేసుకుంటున్నారు. ఫలితంగా సామాన్య ప్రజల జేబుకు చిల్లుపడుతుంది. అయితే ఇది దోపిడీ పర్వంపై ప్రజలు ఇబ్బందులపై గతంలో అధికారులు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులతో చర్చలు జరిపి తక్కువ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆదేశాలను సైతం తుంగలో తొక్కుతున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ స్కానింగ్ సెంటర్‌లో, ల్యాబ్‌లలో నిర్వాహకులు అడ్డగోలుగా బిల్లులను తీసుకుంటూ ఆర్థికంగా, దోపిడీకి తెగబడుతున్నారు. కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వకుండా ముక్కుపిండి మరీబిల్లులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. లక్షలాది రూపాయలు సంపాదిస్తూ అటు ప్రభుత్వం,ఇటు ప్రజలు, అధికారులను మోసం చేస్తున్న స్కానింగ్ సెంటర్‌లపై జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం తుతూ మంత్రంగానే జరుగుతుంది.తెలుగురాష్ట్రాల్లో అన్ని జిల్లాలలో, పట్టణకేంద్రాలలో స్కానింగ్ సెంటర్‌లో, ప్రైవేట్‌ల్యాబ్‌లో జరుగుతున్న ఈ మోసాన్ని సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి ఈ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి. ●

# కాంగ్రెస్ సభలోకి దూసుకొచ్చిన ఎద్దు
# బిజెపి కుట్రేనని విమర్శలు

**అహ్మదాబాద్, నవంబరు 29:** గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తోంది. డిసెంబర్ 1వ తేదీన తొలి విడత, 5వతేదీన మలి విడత పోలింగ్ జరగనుంది. 8వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఇప్పటికే పోలింగ్‌ను ముగించుకున్న హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో కలిసి



ఓట్లను లెక్కిస్తారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంది. ఈ దఫా ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది 8వ తేదీన తెలిపోతుంది. తొలి విడత పోలింగ్‌కు ఈ సయాంత్రంతో గడువు ముగియబోతోంది. దీంతో అన్ని పార్టీలు తమ ప్రచార ఉధృతిని పెంచాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సొంత రాష్ట్రం కావడం వలకల అందరి దృష్టీ ఈ ఎన్నికలపైనే నిలిచింది. ఫలితాలు ఎలా ఉంటాయనేది ఉత్కంఠభరితంగా మారింది. బిజెపిని అడ్డుకోవడానికి కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ సర్వశక్తులు అడ్డుతున్నాయి. ఈ రాష్ట్రంలో బిజెపిని ఓడించగలిగితే దాని సానుకూల ప్రభావం 2024 నాటి సార్వత్రిక ఎన్నికలపై పడుతుందని భావిస్తోన్నాయి. గుజరాత్‌లో మొత్తం 182 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వాటన్నింటికీ రెండు దశల్లో పోలింగ్ నిర్వహించడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఇదివరకే నోటిఫికేషన్ జారీచేసిన విషయం విదితమే. డిసెంబర్ 1వ తేదీన 89 సీట్లు, 5వ తేదీన మిగిలిన 93 స్థానాలకు పోలింగ్‌ను షెడ్యూల్ చేసింది. మొత్తం 4,90,89,765 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తమ అభ్యర్థులను ఎన్నుకోనున్నారు. ప్రచారం జోరుగా సాగుతోన్న నేపథ్యంలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మోహసానాలో కాంగ్రెస్ ప్రచార సభ కొనసాగుతున్న సమయంలో ఓ ఎద్దు ఉన్నట్టుండి సభలో దూసుకొచ్చింది.

రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ వేదిక మీద ప్రసంగిస్తోన్న సమయంలో అనూహ్యంగా ఎద్దు కలకలం రేపింది. పరుగెత్తుకుంటూ వచ్చిన ఎద్దును చూసి, సభకు హాజరైన వారు గందరగోళానికి గురయ్యారు. తమ వైపు ఎక్కవ వస్తుందోనని భయపడ్డారు. దీనికి సంబంధించిన విడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోన్నాయి. వేదిక ఎదురుగా కాసేపు నిల్చున్న తర్వాత ప్రజల మధ్యకు దూసుకెళ్లింది. దీనితో వారు కుర్చీలను ఎత్తిపట్టుకుని దారి ఇచ్చారు. దీన్ని బిజెపి కుట్రగా అభివర్ణించారు అశోక్ గెహ్లాట్. కాంగ్రెస్ పార్టీ సభలు, సమావేశాలు ఎక్కడ జరిగినా దాన్ని భగ్నం చేయడానికి బిజెపి నాయకులు అవులు, ఎద్దులను ఉద్దేశపూర్వకంగానే ఎదులుతుంటారని విమర్శించారు.

# మోడీజీ మీకేమైనా రావణుడిలా వందతలలున్నాయా?

## ప్రధానిపై ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే



**గాంధీనగర్, నవంబరు 29:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న క్రమంలో రాజకీయ పార్టీలు ప్రచార జోరు కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రధానమంత్రిని రావణుడితో పోలుస్తూ తీవ్ర విమర్శలు చేశారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే. ఎన్నికల ప్రచారం భాగంగా అహ్మదాబాద్‌లోని బెహ్రాంపుర్‌లో నిర్వహించిన ర్యాలీలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. దీంతో ఆయనపై బిజెపి వర్గాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. మేము మీ ముఖాన్ని కార్పొరేషన్ ఎన్నికలు, ఎమ్మెల్యే ఎన్నికలు, ఎంపి ఎన్నికలు సహా ప్రతిచోటా చూస్తున్నాం. మీకేమైనా రావణుడిలా వంద తలల ఉన్నాయా? మున్సిపాలిటీ, కార్పొరేషన్, ఎమ్మెల్యే సహా ఏ ఎన్నికల్లోనైనా మోడీజీ పేరుతో ఓట్లు అడుగుతుండటం గమనించాను. మోడీ మున్సిపాలిటీల్లోకి వెళ్లి పని చేస్తారా? మీకు అవసరమైనప్పుడు మోడీ వచ్చి సాయం చేస్తారా? అని ప్రశ్నించారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే. ఖర్గే వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు బిజెపి ఐటి సెల్ చీఫ్ అమిత్ మాలవియా. ఆయన వ్యాఖ్యలు ప్రధాని మోడీని అవమానించటమేనన్నారు. గుజరాత్ ఎన్నికల వేడిని తట్టుకోలేక కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాటలు అదుపుతప్పుతున్నాయి. దాంతోనే ప్రధాని మోడీని రావణుడితో పోల్చారు.

గుజరాత్‌ను, ఆ రాష్ట్ర బిడ్డను కాంగ్రెస్ అవమానిస్తూనే ఉంది అని ఆయన విమర్శించారు. మరోవైపు బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర సైతం ఖర్గేపై మండిపడ్డారు. పిఎం మోడీని రావణుడితో పోల్చడంతో యావత్ దేశం దిగ్భ్రాంతికి లోనైందన్నారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ తీరును సూచిస్తున్నాయని విమర్శించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 215, ఒక్కరు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,72,068

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 215 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,72,068కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,36,471 మంది కోలుకోగా 4982మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,615కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,35,707కి చేరగా,79,86,861 మంది వరకు కోలుకున్నారు.1,48,406మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,26,118కి చేరింది.అందులో 67,52,899 మంది కోలుకున్నారు.71,492మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,71,162కి చేరింది.అందులో 40,29,259మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు.

# భారత్‌తో కొత్త వాణిజ్య ఒప్పందం: రిషి సునాక్

**లండన్, నవంబరు 29:** భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి తమ దేశం కట్టుబడి ఉందని యుకే ప్రధాని రిషి సునాక్ తెలిపారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో సన్నిహిత సంబంధాలను పెంచుకోవాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని తమ నిర్ణయం ఉండనున్నట్లు పేర్కొన్నారు. ఆయన లండన్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తన విదేశాంగ విధానాన్ని వివరించారు. స్వేచ్ఛా, పారదర్శకతల్లో బ్రిటన్ విధానాలకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. తాను రాజకీయాల్లోకి రాక ముందు ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు పెట్టానని సునాక్ వివరించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడం తప్పనిసరన్నారు. 2050 చివరి నాటికి ఈ ప్రాంతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో సగం విలువ కలిగి ఉంటుందని, అదే ఐరోపా-ఉత్తర అమెరికా కలిపి కేవలం నాలుగో వంతు మాత్రమేనని సునాక్ చెప్పారు. అందుకే యుకే ట్రాన్స్ పసిఫిక్ ఒప్పందం, సిపిటిపిపిల్లో చేరిందని, భారత్, ఇండోనేషియాతో స్వేచ్ఛా



వాణిజ్య ఒప్పందాలను చేసుకొనే అంశాన్ని పరిశీలిస్తోందన్నారు. మా తాతలు భారత్ నుంచి తూర్పు ఆఫ్రికా మీదుగా ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. ఇటీవల కాలంలో హాంకాంగ్, అఫ్గానిస్థాన్, ఉక్రెయిన్‌ల నుంచి పలువురికి దేశంలో స్థానం కల్పించాం. ప్రజాస్వామ్య విలువలకు రక్షణగా మన దేశంలో నిలబడుతుంది అని పేర్కొన్నారు. చైనాతో యుకే సంబంధాలపై రిషి సునాక్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశంతో సంబంధాల విషయంలో స్వర్ణయుగం ముగిసిందని అభివర్ణించారు. అలాగని ప్రచ్ఛన్న యుద్ధ శైలిలో ఉండకూడదని, ఆధునిక ప్రపంచంలో చైనా పాత్రను తక్కువ చేయలేమని పేర్కొన్నారు. చైనా ఆందోళనకు వ్యతిరేకంగా అణచివేత వైఖరిని ఎంచుకొందన్నారు.

## లిఫ్ట్ ఇస్తే కళ్లలో కారం కొట్టి కారుతో పరార్!
### ఢిల్లీలోని నోయిడాలో విచిత్రం

**న్యూఢిల్లీ, నవంబరు29:** ఢిల్లీలో నలుగురు దుండగులు బరి తెగించారు. లిఫ్ట్ ఇచ్చిన వ్యక్తి కారునే కొట్టేశారు. అతడి కళ్లలో కారం కొట్టి, బలవంతంగా కారు ఎత్తుకుపోయారు. ఈ ఘటన నోయిడాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నోయిడాలోని సెక్టార్93లో ఉండే ఓ వ్యక్తి ఢిల్లీలో పని చేస్తున్నాడు. కారులో వెళుతుండగా మధ్యలో నలుగురు వ్యక్తులు ఆపి లిఫ్ట్ అడిగారు. తాము కూడా ఢిల్లీకే వెళుతున్నామని చెప్పారు. ఛార్జీలు ఇవ్వాలన్న ఒప్పందం మేరకు వారిరి ఆ వ్యక్తి కారులోకి ఎక్కించుకున్నాడు. అయితే కొద్ది దూరం వెళ్లేసరికి ఆ నలుగురు కారు యజమాని కళ్లలో కారం కొట్టేసి కారును గురుగ్రామ్, హర్యానా వైపు మళ్లించారు. మధ్యలో కారు యజమానిని బలవంతంగా కిందకు తోసి కారును ఎత్తుకు పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై నోయిడా సెక్టార్ 20 పోలీస్‌స్టేషన్‌లలో సెప్టెంబరు 23న జీరో ఎఫ్ఐఆర్ నమోదయింది. ఫేజ్ 2 పోలీస్‌స్టేషన్ పరిధిలో నిందితులు ఉన్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసు కున్నట్లు నోయిడా పోలీస్ ఖాన్ తెలిపారు.

# చైనాలో మళ్లీ క్వారంటైన్ సెంటర్లు

**చైనా, నవంబరు 29:** కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండడం, రోజు వారీ కేసులు 40వేలకుపైగా అటూ ఇటూగా నమోదవుతుండడంతో చైనా ప్రభుత్వం అప్రమత్తమైంది. పలు నగరాలలో క్వారెంటైన్ గదులు, ప్రత్యేక ఆసుపత్రుల నిర్మాణం చేపట్టింది. మేక్ షిఫ్ట్ పద్ధతిలో నిర్మిస్తున్న ఈ కట్టడాలను కరోనా బాధితులను క్వారెంటైన్‌లో ఉంచేందుకు ఉపయోగించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. సుమారు 1.30 లక్షలకుపైగా జనాభా ఉన్న గ్వాంగ్జూ సిటీ శివార్లలో ప్రత్యేక ఆసుపత్రులను ప్రభుత్వం నిర్మిస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గ్వాంగ్జూ సిటీలో నిర్మిస్తున్న తాత్కాలిక ఆసుపత్రులు, క్వారెంటైన్ సెంటర్లలో 2.5 లక్షల మంది వైరస్ బాధితులకు ఆశ్రయం కల్పించవచ్చని ప్రభుత్వ అధికారులు



వివరించారు. ఇటీవల సిటీలో కరోనా బారిన పడుతున్న వాళ్ల సంఖ్య పెరుగుతోందని, కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం రోజువారీ కేసులు ఈ సిటీలోనే 7వేల దాకా నమోదువుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చైనా రాజధాని బీజింగ్‌తో పాటు ఇతర మెగా సిటీల్లోనూ వైరస్ వ్యాప్తి ప్రమాదకరంగా పెరుగుతోందని సమాచారం. వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడానికి అమలుచేస్తున్న జిరో కొవిడ్ పాలసీతోనూ ఉపయోగం లేకపోయిందని తెలుస్తోంది. పైగా జీరో కొవిడ్ పాలసీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జనం రోడ్లపైకి వస్తున్నారు. దీని వల్ల కేసులు మరింత పెరుగుతున్నాయని, బాధితులలో లక్షణాలు కనిపించట్లేదని అధికారులు చెబుతున్నారు.



## భారత్ ఎదుగుదల టెక్నాలజీతో ముడి పడి ఉంది: జై శంకర్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** భారత ఎదుగుదల దేశీయంగా టెక్నాలజీ అభివృద్ధితో ముడిపడి ఉందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ అన్నారు. విదేశీ వ్యవహారాల శాఖ, కార్నెగి ఇండియా సంయుక్తంగా ఢిల్లీఓ నిర్వహిస్తోన్న' ది గ్లోబల్ టెక్నాలజీ' సదస్సులో ఆయన మాట్లాడుతూ, మన శక్తిని బట్టే సామర్థ్యాలను నిర్ణయించే విభిన్నమైన ప్రపంచంలో మనం ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రపంచంలో డేటా ప్రాముఖ్యాన్ని వెల్లడిస్తూ బ్రిటన్ గణిత శాస్త్రవేత్త క్లైవ్ హంబీ వ్యాఖ్యలను జైశంకర్ ఉటంకించారు. 18వ శతాబ్దంలో చమురు పోషించిన పాత్రను 21వ శతాబ్దంలో డేటా పోషిస్తోందని పేర్కొన్నారు. డేటా అత్యంత విలువైన వనరుగా జైశంకర్ అభివర్ణించారు. దానిని సరైన విధంగా వెలికితీయాలన్నారు. టెక్నాలజీ, గ్లోబలైజేషన్ ఆర్థిక విషయాలన్నది వాస్తవం. కానీ అవి రాజనీతిశాస్త్ర అంశాలు కూడా గత రెండేళ్లుగా మన డేటా ఎక్కడ ఉంటోందన్న అంశంపై భారత్ దృష్టిపెట్టింది అని వెల్లడించారు. టెక్నాలజీకి సంబంధించిన భౌగోళిక రాజకీయాంశాల్లో భారత్‌కు టెక్నాలజీ ఎవరు ఇస్తున్నారు, ఎవరు భాగస్వాములవు తున్నారు, మన మార్కెట్ ఎక్కడ ఉంది అనే అంశాలు నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. ఈ సదస్సు మూడు రోజుల పాటు జరగనుంది.

## కులాల కుమ్ములాటలో గాధ్వి ఎదురీత
# ఖంబాలియా స్థానంలో ముక్కోణపుపోటీ

**ఖంబాలియా(గుజరాత్), నవంబరు 29:** గుజరాత్ అసెంబ్లీఎన్నికల్లో ఇపుడు అందరి ఫోకస్ ఆప్ సిఎం అభ్యర్థిపైనే పడింది. ఇసుగాన్ గాధ్విపోటీచేస్తున్న ఖంబాలియా స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది. ప్రస్తుత సిట్టింగ్ అభ్యర్థి ఎమ్మెల్యే విక్రమ్ మాదమ్, బిజెపి ములుభాయ్ బేరాతో ఆయన గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. ప్రముఖ గుజరాతీ యాంకర్‌గాపేరుపొందిన గాధ్వి ఆప్‌లోచేరకముందు నిరుద్యోగులు, ఉపాధికల్పన, గ్రామీణ సమస్యలపైనే ఎక్కువ కృషిచేసారు. సామాజిక సమీకరణాలపరంగా కూడా ఆయనకు గట్టిపోటీ ఎదురవుతోంది. మాదమ్ రాజకీయాలోట్ల సీనియర్ మాజీ లోక్‌సభ ఎంపి కూడా. అలాగే బేరా కూడా రాష్ట్ర మాజీ మంత్రిగాపనిచేసారు. వీరు ఆహిర్ కులానికి చెందినవారు. నియోజకవర్గంలోముస్లిం ఓట్లు కూడా గణనీయంగా ఉన్న ప్రాంతంలో ఆహిర్ ఓటర్లు కూడా ఎక్కువసంఖ్యలోనే ఉన్నారు. ఇక్క అభ్యర్థి విజయంపై కులప్రభావం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఆప్ అభ్యర్థి గాధ్వి కులస్తులు ఇక్కడ తక్కువగానే ఉన్నారు. అందువల్లనే ఆయనకు



కొంత సవాల్ అనే చెప్పాలి. ముస్లిం ఓటర్లు సహజంగానే కాంగ్రెస్‌వైపు ఎక్కువమందిపనిచేస్తారు. అయితే గాధ్వి తానొకర రైతు బిడ్డనని, ప్రతి ఒక్కరి సంక్షేమంకోసం పనిచేస్తానని, కేవలం కులస్తులకోసం పనిచేయనని అందరి సంక్షేమం తనకు ముఖ్యమని పేర్కొన్నారు. ఆప్ నేత ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ మాట్లాడుతూ రికార్డుస్థాయిలో గాధ్విగెలుస్తారని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్, బిజెపిలు మాత్రం పోటీ మా రెండుపార్టీలమధ్యనే ఉంటుందని, ఆప్ మూడోస్థానంలో ఉంటుందని జోస్యం చెపుతున్నారు. అయితే ఆప్ సభ్యులుమాత్రం మాపార్టీ ప్రవేశంతో రెండుపార్టీలు వణికిపోతున్నాయని చెపుతున్నారు. బిజెపి ఈ స2ఈటును 2007, 2012ల్లోకూడా గెలిచింది. 2014లో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఆ తర్వాత 2017లో కూడా కాంగ్రెస్ పార్టీయే గెలిచింది. కంభాలియా దేవభూమి ద్వారక జిల్లాపరిధిలో ఉంటుంది. సౌరాష్ట్రప్రాంతంలోనికే వస్తుంది. రెండోదశ ఎన్నికల్లో ఈ సీటు పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు డిసెంబరు 8వ తేదీ జరుగుతుంది.

# యూరప్‌లో 33 టన్నుల కొకైన్ పట్టివేత
## 6 దేశాల్లో 49 మంది అరెస్ట్

**దిహేగ్, నవంబర్ 29 :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఐరోపా పోలీసులు ఉక్కుపాదం మోపారు. యూరప్ దేశాల్లో మూడింట ఒకవంతు కొకైన్ వ్యాపారం నిర్వహించే ఓ భారీ మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌ను ఛేదించారు. దీనికి సంబంధించి దుబాయ్‌తోపాటు వివిధ దేశాల్లో 49మందిని అరెస్ట్ చేశామని యూరోపోల్ వెల్లడించింది. ఆపరేషన్ డిజర్ట్ లైట్ పేరుతో నవంబర్ 8 నుంచి 19వరకు చేపట్టిన ఈ ఆపరేషన్‌లో దాదాపు 33 టన్నుల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. ప్రపంచ మార్కెట్‌లో దీని విలువ వేలకోట్ల రూపాయల్లో ఉంటుందని అంచనా.. యూరప్‌లో కొన్ని డ్రగ్స్ ముఠాలు కలిసి ఓ నెట్‌వర్క్‌గా ఏర్పడ్డాయి. ఈ ముఠాల కనుసన్నల్లో యూరప్‌లోకి పెద్దమొత్తంలో కొకైన్ దిగుమతి అవుతోంది. ఈ ఆపరేషన్‌లో దుబాయ్‌లో నెదర్లాండ్స్, స్పెయిన్,ఫ్రాన్స్‌కు చెందిన ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు.



మరోవైపు స్పెయిన్‌లో 13మంది, ఫ్రాన్స్‌లో ఆరుగురు, బెల్జియంలో 10మంది, నెదర్లాండ్స్‌లో 14మందిని స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి సుమారు 33 టన్నుల డ్రగ్స్ జప్తు చేసినట్లు యూరోపోల్ పేర్కొంది. నెదర్లాండ్స్‌కు చెందిన ఓ అనుమానితుడిది ఈ నెట్‌వర్క్‌లో కీలకపాత్రగా భావిస్తున్నామని యూరోపోల్ తెలిపింది. ఆ నిందితుడు 2020,2021ల్లో వేల కిలోల కొకైన్‌ను తమ దేశంలోకి అక్రమంగా రవాణా చేశాడని నెదర్లాండ్స్ అధికారులు తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా కోసం ఈ ముఠాలు తీవ్ర నేరాలకు పాల్పడ్డాయని వారు తెలిపారు. దక్షిణ అమెరికా నుంచి బెల్జియంలోని యాంట్‌వెర్ప్, నెదర్లాండ్స్‌లోని రోటర్‌డ్యామ్ ఓడరేవుల ద్వారా వ్యాపారం సాగుతోందని పేర్కొన్నారు.

## శివసేన పార్టీ చీలిక వర్గాల వివాదంపై వచ్చే నెల 12న వాదనలు వింటాం: ఇసిఐ

**ముంబై, నవంబరు 29:** మహారాష్ట్రలోని రెండు శివసేన పార్టీకి చెందిన చీలిక వర్గాల వివాదంపై వాదనలు వినడానికి వచ్చే నెల 12వ తేదీని నిర్ణయించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం పేర్కొన్నది. శివసేన పార్టీలోని రెండు చీలక వర్గాల వారు పార్టీ పేరు, ఎన్నికల చిహ్నమైన విల్లు, బాణం గుర్తు తమదంటే తమదని వాదులాడుకుంటున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. అయితే శివసేన పార్టీకి చెందిన రెండు వర్గాల వారిని నవంబరు 23వ తేదీకల్లా వారి వారి వాదనలకు బలపరిచే వివరాలు, డాక్యులమెంట్లను సమర్పించాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘం గత నెల 8న, ఈ నెల 12న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఈ రెండు చీలిక వర్గాలకు కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి అవకాశం ఇస్తూ వచ్చే నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఇంకేమైన డాక్యుమెంట్లు ఉంటే సమర్పించడానికి అనుమతి ఇచ్చింది.



## ఉజ్జయినికి బయలుదేరిన రాహుల్ జోడోయాత్ర

**సాన్వేర్(ఎంపి), నవంబరు 29:** రెండురోజుల విరామంతర్వాత భారత్‌జోడో యాత్రను ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ ఇండోర్‌జిల్లాలోని సాన్వేర్ పట్టణం నుంచి ఉజ్జయినికి ప్రారంభించారు. రాహుల్‌తోపాటు ఇతర కాంగ్రెస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్; మాజీ ఎంపి ప్రేంచంద్ గుడ్డు, మాజీ రాష్ట్ర మంత్రి కమలేశ్వర్‌పటేల్‌లు కూడా రాహుల్ వెంట జోడోయాత్రలో పాల్గొన్నారు. ఉదయం ఆరు గంటలకే సాన్వేర్ పట్టణంనుంచి పాద యాత్రను ప్రారంభించారు. రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ప్రతినిదులు నూరిఖాన్, అర్చనా జైస్వాల్‌లు కూడా గాంధీతో జతకలిసారు. పాద యాత్రలో ఆయనతో పార్టీపరమైన చర్చలు జరిపారు. ఉదయం పది గంటలకు అల్పాహారం కోసం నినోరా గ్రామంలో కొద్దిసేపు ఆగింది. నినోరా సమీపంలోని జైన్ ఆధ్మాతిక ప్రాంగణాన్ని సందర్శిస్తారు. అనంతరం ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ దేవాలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం ఉజ్జయినిలో బహిరంగసభలో పాల్గొంటారు. మాల్వానిమార్ ప్రాంతంలో మొత్తం 380 కిలోమీటర్లు జోడోయాత్ర కొనసాగుతుంది. మధ్యప్రదేశ్‌లోనే మొత్తం 12 రోజులు కొనసాగుతుంది. అనంతరం వచ్చేనెల 4న రాజస్థాన్‌లోకి ప్రవేశిస్తుంది.

మహారాష్ట్ర నుంచి ఈనెల 23వ తేదీ గాంధీ కొనసాగిస్తున్న జోడోయాత్ర బుర్హాంపూర్ జిల్లాలోకి ప్రవేశించింది.

## చైనాలో ఫుట్‌బాల్ మ్యాచ్ ప్రసారాల పైనా ఆంక్షలు!

**బీజింగ్, నవంబర్ 29 :** చైనాలో కరోనా కేసుల నియంత్రణ కోసం ఆ దేశ ప్రభుత్వం ఆంక్షల్ని మరింత కఠినం చేస్తోంది. ఖతార్ వేదికగా జరుగుతున్న ఫుట్‌బాల్ మ్యాచ్‌ల ప్రసారాలపైనా ఆంక్షలు విధించింది. అందులో భాగంగా మాస్క్ ధరించని ప్రేక్షకుల ముఖాలను ప్రసారాల్లో దగ్గరగా చూపించొద్దని చైనాలోని బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలను ఆదేశించింది. ఆదివారం జరిగిన జపాన్..కోస్టారికా మ్యాచ్‌కు సంబంధించి మాస్క్ లేకుండా గ్యాలరీలో కేరింతలు కొడుతున్న ప్రేక్షకుల వీడియోలను చూపించకుండా..ఆటగాళ్ళ, స్టేడియంలోని అధికారుల దృశ్యాలను మాత్రమే సిసిటివి స్పోర్ట్స్ ప్రసారం చేసింది. చైనా సోషల్ మీడియా



యాప్‌లలో ప్రత్యక్ష ప్రసారమైన మ్యాచ్‌కీ..టివి ఛానళ్లలో ప్రసారమైన మ్యాచ్‌కీ మధ్య వ్యత్యాసం ఉండటాన్ని పలువురు యూజర్లు సోషల్ మీడియాలో పోల్చి చూపారు. ఇటీవల చైనాలో కరోనా కేసులు పెరుగుతుండటంతో ఆ దేశ ప్రభుత్వం తమ జీరో కొవిడ్ విధానంలో భాగంగా కఠిన ఆంక్షల్ని అమలు చేస్తోంది. లాక్‌డౌన్, క్వారంటైన్ నిబంధనల్ని తిరిగి అమలులోకి తెచ్చింది.

## ప్రపంచంలో 64.67 కోట్ల వైరస్ కేసులు
## 66.38 లక్షలమంది మృతులు

**జెనీవా, నవంబరు 29:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ విస్తరిస్తూనే ఉంది. అగ్రరాజ్యాలకంటే చిన్న దేశాల్లోనే ఈ వైరస్ వ్యాప్తి కలవరం కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 64.67 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.38 లక్షలమందిచనిపోయారు. మరో 36,370 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.51కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.49 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 23.79 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.60 లక్షలమందిచనిపోయారు. మరో 7607 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.91 కోట్లమందికి కరోనాసోకి 15.64 లక్షలమందిచనిపోయారు. మరో 8065 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.45 కోట్లకు పైగా నమోదుకాగా మరో 29.54 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.89 కోట్లమందికివైరస్ సోకి వారిలో 14.97 లక్షలమంది చనిపోయారు. మరో 9545 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 71.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.50 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 13.35 లక్షలమందిచనిపోయారు. 10,167 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31 కోట్లకుపైగా నమోదు కాగా వారిలో 5.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులురన్నారు.

## కాల్పుల విరమణను ఉల్లంఘించిన పాక్ తాలిబన్ టిటిపి

**ఇస్లామాబాద్,నవంబర్ 29 :** పాకిస్థాన్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని విరమిస్తున్నట్లు నిషేధిత తెహ్రీక్ ఎ తాలిబన్ పాకిస్థాన్(టిటిపి) ప్రకటించింది. దేశ వ్యాప్తంగా (పాకిస్థాన్‌లో) దాడులకు పాల్పడా లంటూ తమ ఫైటర్లను ఆ సంస్థ ఆదేశించింది. పాకిస్థాన్ సైన్యం తమ దేశంలోని ముజాహిదీన్లకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టినందున టిటిపి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. సాయుధ పోరాటం ద్వారా పాక్‌లో అధికారంలోకి రావాలని టిటిపి ప్రయత్నిస్తోంది. వరుస దాడులతో పాక్ ప్రభుత్వానికి కునుకులేకుండా చేస్తోంది. ఈ ఏడాది జూన్‌లో పాక్ ప్రభుత్వంతో టిటిపి కాల్పుల విరమణ ఒప్పందం చేసుకుంది. అయితే, ఒప్పందాన్ని ఉల్లంఘించారంటూ ఇరుపక్షాలు పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే టిటిపి ప్రకటన రావడం గమనార్హం. టిటిపి అనేది పలు ఇస్లామిక్ సాయుధ మిలిటెంట్ సంస్థల కూటమి. దీనిని పాకిస్థాన్ తాలిబన్ సంస్థగా అభివర్ణిస్తారు. పాక్ సైన్యానికి వ్యతిరేకంగా 2007లో బైతుల్లా మెహసూద్ దీనిని స్థాపించాడు. అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్లది, టిటిపిది ఒకటే భావజాలం. టిటిపికి అల్‌ఖైదాతోనూ సంబంధాలున్నాయి. టిటిపి ఉగ్రవాదులు అఫ్ఘాన్ సరిహద్దుల్లో ఆశ్రయం పొందుతూ పాక్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఈ సంస్థ పాక్‌లో పదుల సంఖ్యలో హింసాత్మక ఘటనలకు పాల్పడి వందలమందిని బలితీసుకుంది. ముఖ్యంగా పాక్ సైనిక శిబిరాలు, చెక్‌పోస్టులపై టిటిపి మెరుపు దాడులు చేసి పెద్దసంఖ్యలో సైనికులను హతమార్చింది.

# సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకునే వారికి 3 లక్షలు



మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

- పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య సర్కార్ లక్ష్యం
- రాజన్న సిరిసిల్ల జిల్లాను ముందువరుసలో నిలుపుతా
- మంత్రి కల్వకుంట్ల తారకరామారావు

**సిరిసిల్ల బ్యూరో, నవంబరు 29, ప్రభాతవార్త:** త్వరలో సొంత జాగాలో ఇండ్లను నిర్మించుకునే వారికి 3 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వచ్చే సంక్రాంతిలోగా ప్రజాప్రతినిధుల బాగస్వామ్యంతో ఇండ్లు లేని నిరుపేదల లెక్కను తేల్చి అందిస్తే సొంత జాగాలో ఇండ్లను నిర్మించుకునేందుకు మూడు లక్షల రూపాయలను మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం చెప్పిన విదంగా ఎక్కడ జాగా ఉంటే అక్కడ ఇండ్లు నిర్మించుకునే పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక కార్యక్రమాలను తీసుకుంటుందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందించాలనే లక్ష్యంగా మన ఊరు మన బడి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 200 గురుకులాలు మాత్రమే ఉండగా ప్రస్తుతం 1000 గురుకులాలు ఏర్పాటయ్యాయని వీటిని ఏర్పాటు చేసిన ఘణత రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. సిఎం ఆశీస్సులతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందన్నారు. జిల్లాలో మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల, నర్సింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి కెటిఆర్ వివరించారు. మన ఊరు మన బడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జిల్లాలో మొత్తం 516 ప్రభుత్వ పాఠశాలలుండగా మొదటి విడగ 20 కోట్ల 38 లక్షలతో 172 పాఠశాలల్లో ఎలక్ట్రికల్, టాయిలెట్స్, అదనపు తరగతి గదులు తదితర పనులను చేపట్టమన్నారు. తెలంగాణ రాష్ట్రం సాదించుకున్న తరువాత జిల్లాలో ఎక్కడ లేని విదంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణలోని మిగతా జిల్లాల కంటే దీటుగా రాజన్న సిరిసిల్ల జిల్లాను అభివృద్ధి చేస్తానని మంత్రి తెలిపారు. జిల్లాలలోని ప్రగతిని ప్రజలకు వివరించేందుకు ప్రత్యేకంగా నివేదికలను జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో సిద్ధం చేసి రాబోయే మాసాంతంలోగా విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్, సంక్షేమ రంగాలలో సాదించిన ప్రగతిని తెలియజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

## నేడు మళ్లీ ఐటి ముందుకు మల్లారెడ్డి కొడుకు, అల్లుడు

### రెండోరోజు ఐటి అధికారుల ఎదుట 9 మంది హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** మంత్రి మల్లారెడ్డిపై సోదాల కేసులో ఐటీ శాఖ విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. రెండు రోజు ఆదాయపన్ను శాఖ అధికారులు చేపట్టిన విచారణ ముగిసింది. మల్లారెడ్డి కొడుకు భద్రారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి బుధవారం మరోసారి విచారణకు హాజరుకానున్నారు. ఇప్పటికే ఐటీ అధికారులు ఇద్దరికీ నమూనా పత్రాలు ఇచ్చారు. నిర్దేశించిన సమాచారాన్ని సమర్పించాలని ఆదాయపు పన్ను శాఖ అధికారులు సూచించారు. మంగళవారం ఐటీ అధికారుల ఎదుట 9 మంది హాజరయ్యారు. మల్లారెడ్డి ఆడిటర్ సీతారామయ్య సహా కాలేజీకి చెందిన సిబ్బందిని అధికారులు విచారించారు. మల్లారెడ్డి విద్యాసంస్థల అకౌంటెంట్లను ఐటీ అధికారులు ప్రశ్నించారు. సోదాల్లో భాగంగా స్వాధీనం చేసుకున్న ఫైళ్లు, నగదు, హార్డ్ డిస్క్‌లకు సంబంధించిన విషయాలపై మంగళవారంనాడు హాజరైన వారిని ప్రశ్నించారు. విద్యా సంస్థలకు చెందిన ఆదాయ వ్యయాలతో పాటు పన్ను చెల్లింపునకు సంబంధించిన వివరాలను ఐటీ అధికారులు అడిగి తెలుసుకున్నారు. మంత్రి మల్లారెడ్డికి చెందిన రెండు మెడికల్ కాలేజీలకు చెందిన ప్రిన్సిపళ్లను ఐటీ అధికారులు ప్రశించారు. మేనేజ్‌మెంట్ కోటా సీట్ల గురించి ఆరా తీశారు. ఒక్కో సీటు కోసం ఎంత డబ్బు తీసుకున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వీళ్లను ప్రశ్నించి సమాచారం సేకరించిన ఐటీ అధికారులు... దీని ఆధారంగా మరికొంత మందికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. మొదటి రోజు మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో పాటు... ఆయన విద్యాసంస్థల ఇబ్బందిని అధికారులు విచారించారు. మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి... వియ్యంకుడు మర్రి లక్ష్మారెడ్డి, కుమారుడు భద్రారెడ్డి, మల్లారెడ్డి సోదరుడు గోపాల్‌రెడ్డిని ప్రశ్నించారు. లక్ష్మారెడ్డి వెంటనే వెళ్లిపోగా మిగిలిన వారిని 6 గంటలపాటు విచారించారు. వీరితో పాటు మల్లారెడ్డి బంధువైన నర్సింహారెడ్డి, అతని కుమారుడు త్రిశూల్‌రెడ్డిలను సైతం ప్రశ్నించారు.

## చలి గుప్పిట తెలంగాణ

### కొమురంభీంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత కొనసాగుతున్నది. కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సాధారణం కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో చలి తీవ్రత క్రమంగా పెరుగుతున్నది. పలు ప్రాంతాల్లో సాయంత్రం నుంచి మంచు దుప్పటి కమ్మేస్తుంది. రాష్ట్రంలో అత్యల్పంగా కొమురంభీం జిల్లాలో 8.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిర్పూర్(యు)లో 8.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైందని టిఎస్ డీపీఎస్ తెలిపింది. తిర్మాని 9.3, వాంకిడిలో 9.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## వచ్చే 2023-24 బడ్జెట్‌పై సూచనలు ఇవ్వండి

**కేంద్ర సుపరిపాలనలో భాగస్వాములు కండి**

**దేశ ప్రజలకు కేంద్రం విజ్ఞప్తి**

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో విడుదల కానున్న కేంద్ర వార్షిక బడ్జెట్ 2023-24 కోసం తమ అభిప్రాయాలను తెలియ చేయాల్సిందిగా దేశ ప్రజలను కేంద్ర ప్రభుత్వం అభ్యర్థించింది. ఇందుకు డిసెంబరు నెల 10 చివరి తేదీగా పేర్కొంది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. 'కేంద్ర బడ్జెట్ 2023-24 కోసం మీ ఆలోచనలు మరియు సూచనల కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖ ఎదురు చూస్తోంది. సమ్మిళిత వృద్ధితో భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా మార్చడంలో సహాయపడే మీ ఆలోచనలు మరియు సూచనలను దయచేసి పంచుకోండి. అంతేకాకుండా దేశం మరింత ఉన్నతంగా ఎదగడానికి సహాయం చేయండి' అని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ విధంగానే గత వార్షిక బడ్జెట్‌లో ప్రజలు తమతో పంచుకున్న అనేక సూచనలను చేర్చినట్లు తెలిపింది. ఈ సమయంలో ప్రధానంగా మధ్యతరగతి పన్ను రేట్లను తగ్గించాలనే అభ్యర్థనలు, విద్యా రంగానికి సంబంధించిన ఆలోచనలు, పట్టణ నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రణాళికలతో సహా వేలాది సూచనలు స్వీకరించడం జరిగిందని తెలియచేసింది. అదేవిధంగా ఇప్పుడు కూడా వచ్చే వార్షిక బడ్జెట్‌లో కూడా తమ సూచనలను పంచుకోవాలని కోరింది. కసరత్తులో ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతూ అంచనా బడ్జెట్ తయారీ ప్రక్రియను భాగస్వామ్య, సమ్మిళితం చేయాలని కోరింది. కొత్త అంచనా బడ్జెట్‌పై సలహాలు, సూచనలను అందించాలని విజ్ఞప్తి చేసింది. బడ్జెట్ ఎలా ఉండాలనే దానిపై నిర్మాణాత్మకమైన సూచనలు తెలియచేస్తూ కేంద్ర బడ్జెట్‌లో భాగస్వాములు కావాలని పేర్కొంది.

### రైతు, భూమి సమస్యల పరిష్కారం కోసం

## నేడు నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ ధర్నాలు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతు, భూమి సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాలలో ధర్నాలు నిర్వహించనున్నారు. రైతు, భూమి సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న టిపిసిసి ఆధ్వర్యంలో అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కల నేతృత్వంలో టిపిసిసి రాష్ట్ర బృందం సిఎస్‌ను కలిని వినతి పత్రం అందించింది. అప్పటి నుంచి కాంగ్రెస్ ఆధ్వర్యంలో వరుస ఉద్యమాలకు పిలుపు నిచ్చింది. 24న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో మండల కేంద్రాల వద్ద ధర్నాలు చేసింది. బుధవారం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ధర్నాలుకు పిలుపు నిచ్చింది. ధర్నాలను విజయవంతం చేసేందుకు అన్నిచర్యలు తీసుకోవాలంటూ సవన్వయకర్తలను కోరింది.

## సిఎం కెసిఆర్ మళ్లీ దొరలకే భూములు ఇస్తున్నారు!

- చిత్తశుద్ధి ఉంటే భూమి అమ్ముకున్న ప్రతి రైతుకు కోటి రూపాయలు ఇవ్వాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు



**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ మళ్లీ దొరలకే భూములు ఇస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండి పడ్డారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్‌కి చిత్తశుద్ధి ఉంటే భూమి అమ్ముకున్న ప్రతి రైతుకు కోటిరూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కోకాపేట భూముల విక్రయం వల్ల ఎకరానికి నలభై కోట్ల రూపాయలు వచ్చాయన్నారు. ఔటరన రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న భూములు కొందరిని భయపెట్టి కొనుగోలు చేశారన్నారు.

కీసర దయరలో 1981లో పది మందికి 94 ఎకరాలుఎస్సీలకు నాటి ప్రభుత్వం ఇచ్చింది. 1997లో అందులో ఇద్దరు చనిపోతే ఇద్దరు చనిపోతే దొంగ సంతకాలు పెట్టు కుని రాగి కృష్ణారెడ్డి రాయించుకున్నారు. మహిళలకు భూమిలో సమాన హక్కు ఎన్‌టిఆర్ కల్పించారు. కానీ అది అమలు కావడం లేదు. కాంగ్రెస్ పార్టీలో చర్చించి ఒక ఉద్యమంగా ముందుకు తీసుకరావాలన్నారు. మునుగోడు ఫలితాల వల్ల కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన వర్గాలు దూరమౌతున్నారు. కాంగ్రెస్‌బలహీన వర్గాల కోసం పోరాటంచేస్తుంది. ధరణి వల్ల దొరలకే లాభం జరుగుతుందన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్‌లపై రవాణా శాఖ రివర్స్ గేర్

### చిప్‌కార్డుల స్థానంలో పాతపద్ధతిన పివిసి కార్డులు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** డ్రైవింగ్ లైసెన్స్ విషయంలో తెలంగాణ రవాణా శాఖ గేర్ మార్చింది. ఇప్పటి వరకూ అమలు చేసిన పద్ధతిని కాదని రివర్స్ గేర్‌లో పాత పద్ధతిన వెళ్లాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పద్ధతిన 2016 సంవత్సరం నుండి డ్రైవింగ్ లైసెన్సులకు చిప్ కార్డులను ఉపయోగిస్తోంది. ఇప్పుడు వాటిని ఆ సాంకేతిక విధానాన్ని పక్కనపెటినపాలివినైల్ కార్బన్ (పీవీసీ) కార్డులను లైసెన్స్‌దారులకు పంపిణీ చేయాలని రవాణా శాఖ అధికారు లు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. చిప్‌ల కొరత ఉండగా, దాన్ని అధిక మించేందుకు తగిన చర్యలు తీసుకోకుండా ఏకంగా నూతన సాంకేతిక విధానానికి స్వస్తి పలకడం పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇక నుండి చిప్ లేని కార్డులతో డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఆర్‌సిలు జారీ చేసేయడంపై విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. మరోపక్క డ్రైవింగ్ లైసెన్స్‌లకు చిప్‌తో కూడిన కార్డుల నిమిత్తం 200 రూపాయలు, జీఎస్టీని, మరికొన్ని చోట్ల 400 రూపాయల వరకూ వాహనదారుల వద్ద వసూలు చేశారు. నెలల తరబడి అవుతున్నా ఈ చిప్ కార్డులను ఇవ్వకుండా రవాణా శాఖ అధికారులు పెండింగ్‌లో పెట్టారు. ఇప్పుడు చిప్ కార్డుల స్థానంలో పాత విధానంలో పీవీసీ కార్డులను అందచేయనుండడంతో మిగిలిన డబ్బు వాహనదారులకు తిరిగి చెల్లించాల్సి ఉంది. పీవీసీ కార్డులకు కేవలం 20 రూపాయల వరకూ ఉండడంతో మిగిలిన మొత్తాన్ని రవాణాశాఖ అధికారులు వాహనదారులకు చెల్లిస్తారా లేదా అనేది అనుమా నాదాస్పదంగా తయారైంది.

## ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపునకు నేడు తుది గడువు

**డిసెంబర్ 10 వరకు పెంచే అవకాశం!**

**అపరాధ రుసుంతో 22 వరకు అవకాశం**

**ఇప్పటివరకు సుమారు 4.20 లక్షల మంది ఫీజు చెల్లింపు**

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మార్చి-2023లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లించడానికి నేటితో గడువు ముగియనుంది. అపరాధ రుసుంతో విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించడానికి డిసెంబర్ 22 వరకు అవకాశం కల్పించినట్టు వైద్యులు తెలిపారు. ఇంటర్ పరీక్ష ఫీజును ఈ నెల 14 నుంచి స్వీకరిస్తున్నారు. అపరాధ రుసుం రూ. 100తో డిసెంబర్ 2 నుంచి 6 వరకు, రూ. 500తో డిసెంబర్ 8 నుంచి 12 వరకు, రూ. 1000తో డిసెంబర్ 14 నుంచి 17 వరకు, అపరాధ రుసుం రూ. 2000తో డిసెంబర్ 19 నుంచి 22 వరకు స్వీకరించనున్నారు. ఇంటర్ విద్యార్థులకు వార్షిక ఫీజును మంగళవారం సాయంత్రం కేవలం 50 శాతం మంది మాత్రమే చెల్లించినట్టు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు.

ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు సంబంధించి ఈ నెల 27 వరకు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో వారి నుంచి ఫీజు చెల్లించడానికి సమయం అవసరం అయ్యే అవకాశం ఉంటుందని ప్రైవేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు 50 శాతం మంది మాత్రమే ఫీజు చెల్లించిన నేపథ్యంలో అపరాధ రుసుం లేకుండా ఇంటర్ పరీక్ష ఫీజు గడువును మరో 10 రోజుల పాటు పొడిగించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

అపరాధ రుసుం లేకుండా పరీక్ష ఫీజు చెల్లించడానికి డిసెంబర్ 10 వరకు అవకాశం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో 2765 కాలేజీలకు ఇంటర్ బోర్డు ఇప్పటి వరకు 2022-23 విద్యా సంవత్సరంలో గుర్తింపును ఇచ్చింది. వాటిలో ఇప్పటి వరకు ఇంటర్ మొదటి సంవత్సరంలో 4,36,715 మంది అడ్మిషన్లు పొందారు. అఫ్లియేషన్ల కోసం దరఖాస్తు చేసుకోని గుర్తింపు రాని కాలేజీలు సుమారు 518 వరకు ఉన్నాయి. వాటిలో సుమారు 50 వేల నుంచి 70 వేల మంది వరకు ఉంటారు.

ఇంటర్ మొదటి సంవత్సరం రెగ్యులర్ విద్యార్థుల ఫీజు రూ. 500 కాగా ఒకేషనల్ విద్యార్థుల ఫీజు రూ. 710గా నిర్ణయించారు. ఇక ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థుల ఫీజు రూ. 500 కాగా.. సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్‌కి రూ. 210 కలిపి మొత్తం రూ. 710గా నిర్ణయించారు. ఒకేషనల్ విద్యార్థుల ఫీజు రూ. 710గా నిర్ణయించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా హైదరాబాద్ మెట్రోరైల్ 5వ వార్షికోత్సవం

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), నవంబరు 29, ప్రభాతవార్త:** అమీర్‌పేట మెట్రో స్టేషన్ ఎల్ అండ్ టి మెట్రోరైల్ హైదరాబాద్ లిమిటెడ్, హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్‌లు హైదరాబాద్ మెట్రో రైల్ కార్యకలాపాలు నిర్వహణను ప్రారంభించి 5సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం సంప్రదాయ తెలంగాణ జానపద నృత్యాలు, శాస్త్రీయ సంగీత ప్రదర్శనలతో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హెచ్‌ఎంఆర ఆర్‌ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వీ.ఎస్ రెడ్డి హజరుకాగా, అతిథిగా ఎల్ టి ఎంఆర్‌హెచ ఎల్, ఎండీ సిఈఓ కెవీమీ రెడ్డి హాజరయ్యారు.

అనంతరం మెట్రో ప్రయాణికులు ఎల్-టీ ఎంఆర్‌హెచ్‌ఎల , హెచ్‌ఎంఆర్‌ఎల్ కియోలిస్, ఫోన్‌పే ఇతర సంస్థల ప్రతినిధుల సమక్షంలో వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని హెచ్‌ఎంఆర్‌ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌వీఎస్‌రెడ్డి అత్యధికంగా మెట్రో ప్రయాణాలు చేసిన మొదటి 15మంది ప్రయాణికులను గిఫ్ట్ ఓచర్లతో సత్కరించారు.

ఫోన్‌పే మరో 10మంది ప్రయాణీకులను తమ కస్టమర్ లాయల్టీ ప్రోగ్రామ్ ద్వారా గుర్తించి గిఫ్ట్ ఓచర్లను అందజేసింది. తత్వ ఆర్ట్స్‌తో భాగస్వామ్యం చేసుకుని హెచ్‌ఎంఆర్, మెట్రో ప్రయాణికుల కోసం అత్యంత ఉత్సాహపూరితమైన తెలంగాణ జానపద ఒగ్గు కథ, శాస్త్రీయ సంగీత ప్రదర్శనలు ఏర్పాటుచేసింది.

సితార్, సరోద్ తబలతో కెకెసిస్టర్స్ తమ ప్రదర్శన చేశారు. కళలు, సంస్కృతిని ప్రోత్సహించే రీతిలో హైదరాబాద్ మెట్రో రైల్ తీర్చిదిద్దిన ప్రతిష్టాత్మక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ 5సంవత్సరాలు ప్రయాణంలో ప్రయాణికులు మాకందించిన సహకారం వెలకట్టలేనిదన్నారు.

ఈ ప్రయాణంలో మా భాగస్వామ్యం ఎల్‌టి ఎంఆర్‌హెచ్‌ఎల్‌కు ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. హైదరాబాద్‌కు అత్యున్నత శ్రేణి సేవా అనుభవాలను అందిస్తుమన్నారు. మా ప్రయాణికులు రోజు రోజుకి పెరుగుతుండటం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో అత్యద్భుతమైన, అనుసంధానితమైన అనుబవాలను మెట్రో రైల్ సేవలను వినియోగించి వారికి అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ప్రయానికులకు సురక్షితమైన అతి సులభమైన టిక్కెటింగ్ అనుభవాలను అందించే అవకాశం కలిగిందన్నారు.

హైదరాబాద్ మెట్రో స్మార్ట్ కార్డును ఫోన్‌పే స్విచ్‌పై రీచార్జ్ చేయడం, నగరంలో మెట్రో స్టేషన్‌ల వద్ద పేపర్ క్యూఆర్ టిక్కెట్‌ల కోసం స్కాన్ అండ్ పే అవకాశాలను తీసుకువచ్చామన్నారు. ఈ మైలురాయి వేడుక చేసే వేళ మెట్రో అధికారులు, ఫోన్‌పే యొక్క సమ్మిళిత ప్రయత్నాలు అందిస్తున్న ప్రయోజనాలను చూడటం ఆనందంగా ఉందన్నారు.



సిఐడి కార్యాలయంలో చీఫ్ గోవింద్‌సింగ్‌ను సన్మానిస్తున్న అధికారులు

## సిఐడి చీఫ్ గోవింద్‌సింగ్‌కు ఘన సన్మానం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** సిఐడి చీఫ్ గోవింద్ సింగ్‌ను ఆ విభాగం అధికారులు, సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. బుధవారం నాడు గోవింద్ సింగ్ పదవీ విరమణ చేయనుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందుగానే సిఐడి విభాగం అధికారులు, సిబ్బంది గోవింద్ సింగ్‌ను ఆయన ఛాంబ ర్‌లో గజమాలతో సత్కరించి, శాలువ కప్పి మెమెంటో అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐడి డిఐజి శ్రీనివాస్‌తో పాటు ఎస్‌పిలు పరిమణ, పద్మజ, సుబ్బా రాయుడు సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1 నుండి మినీమేడారం జాతర

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** మేడారం మినీ జాతర తేదీలను మేడారం సమక్క, సారలమ్మ జాతర పూజారుల సంఘం ప్రకటించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నుండి 4వ తేదీ వరకూ సమక్క, సారలమ్మ మినీ జాతర నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 1వ తేదీన మండమెలిగే పండుగను నిర్వహిస్తామని పూజారులు ప్రకటించారు. 2వ తేదీన సారలమ్మ అమ్మవారి గద్దె, 3వ తేదీన సమ్మక్క గద్దె శుద్ధి చేసి సమ్మక్క, సారలమ్మలకు భక్తులు మొక్కులు సమర్పించుకునేందుకు అనుమతించనున్నట్లు వివరించారు. కాగా ప్రతీ రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుండగా, ఏటా దీనికి సంబంధించి మినీ మేడారం జాతరను నిర్వహిస్తారు. ఈ మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెల పైకి తీసుకురారు. గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయనున్నారు.

## ముగిసిన నందకుమార్ విచారణ

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ఫాంహౌస్ కుట్ర కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న నందకుమార్ చీటింగ్ కేసుల్లో కూడా నిందితుడుగా వుండడం తో అతన్ని బంజారాహిల్స్ పోలీసులు వరుసగా రెండవ రోజు కూడా విచారించారు. ఎసిబి కోర్టు అనుమతితో సోమవారం నాడు నంద కుమార్‌ను బంజారాహిల్స్ పోలీసులు రెండురోజులపాటు కస్టడీలోకి తీసుకోవడం తెలిసిందే.

చంచల్‌గూడ జైలులో వున్న నందకుమార్‌కు నిబంధ నల ప్రకారం ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి ఆ తరు వాత పోలీసులు కస్టడీలోకి తీసుకోవడం విదితమే. సోమవారం నాడు ఇదే విధంగా చేయగా మంగళవారం కూడా ఇదే పద్ధతిని అనుసరించారు. మ ంగళవారం నాడు నందకుమార్‌ను నాలుగు గంటలకు పైగా బంజా రాహిల్స్ పోలీసులు విచారించి అతనిపై నమోదైన మూడు చీటింగ్ కేసులకు సంబంధించి వివరాలు సేకరించారు.

మూడు కేసుల్లో ముగ్గురు వ్యక్తులను నందకుమార్ కోటి రూపాయలకు పైగా మోసం చేయడంతో ఆ డబ్బుల గురించి పోలీసులు ఆరా తీశారు. ఇదే సమయంలో టాలీవుడ్ నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబుకు చెందిన స్థలాన్ని లీజుకు తీసుకుని, దక్కన్ కిచెన్ పేరిట హోటల్ నిర్మించి, అందులో మిగిలిన స్థలాన్ని సబ్ లీ జుకు వేరే వ్యక్తులకు ఇవ్వడంపైనా కేసు నమోదయ్యింది. దీనిపైనా పోలీసులు నందకుమార్ ను విచారించి కొంత సమాచారం సేకరించారు. రెండు రోజుల కస్టడీ పూర్త యిన తరువాద నందకుమార్‌ను పోలీసులు ఉస్మానియాలో వైద్య పరీక్షలు నిర్వహించి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## అమ్మో.. యాసంగి

**భారీగా పెరిగిన పెట్టుబడులు**

**రెట్టింపైన యంత్రాల ధర, కూలీల ఖర్చు**

**ఆర్థిక సమస్యల్లో అన్నదాతలు**

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సాగు రైతన్నలను ఆర్థిక సమస్యల్లోకి నెట్టివేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే వ్యవసాయ పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. ఒక పక్క పెట్టుబడులు భారీగా పెరగడం, మరోపక్క పంటలకు తెగుళ్లు, చీడ పీడలు సోకడం, ఇంకోపక్క అసలు పంటలను కొనుగోలు చేస్తారో లేదో తెలియక అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. భారీగా పెరిగిన పెట్టుబడులతో రైతులు ప్రధానంగా సన్న, చిన్నకారు, మధ్యతరగతి రైతుల పరిస్థితి దయనీయంమైంది.

ప్రస్తుతం యాసంగి జోరందుకున్న నేపథ్యంలో వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరగడంతో రైతులు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వరి నాట్ల నుండి దాదాపు అన్ని పంటల సాగుకు పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోతు న్నారు. ప్రధానంగా నారుమడి, పొలం దున్నడానికి చదును చేయడం, నాట్లు వేయడం, విత్తనాలు, కలుపు మందు, కలుపు తీయడం, డీఏపీ, జింక్, గుళికలు, యూరియా, మందుల పిచికారీ, కోతలకు పెద్ద ఎత్తున ఖర్చవుతుందని లెక్కలు కడుతున్నారు. దీనికి తగినట్లుగా ఇనుము ధరలు పెరగడం, కూలీల కొరత, డీజిల్ ధరల పెంపుతో రవాణా ఛార్జీలు అధికమై వ్యవసాయ సామాగ్రి ధరలు పెరిగాయి. ఇనుము ధర గత ఏడాదితో పోల్చితే టన్నుకు 22 వేల రూపాయలకు పైగా పెరిగింది. ప్రసుతం వ్యవసాయం ఎక్కువ మంది రైతులు ట్రాక్టర్ ఆధారిత పరికరాలతో చేస్తున్నారు. వీటికి విడి సామాగ్రి, బోల్టులు, పాయింట్లు, పిన్నులు, కర్రలు, నాగళ్ల ధరలతోపాటు, టిల్లర్, పవర్ టిల్లర్, విత్తన గొర్రు, గుంటక, రోటోవేటర్, చదును చేసే పరికరాలు, కలుపు తీసే యంత్రాల ధరలు సైతం భారీగా పెరిగాయి. కాగా నాగలి సెట్‌కి వేసే పాయింట్లు గత ఏడాది 500 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 1,000 రూపాయలు, బొచ్చల సెట్ ఒక్కో ప్లేటు రూ.1,100 ఉండగా అది రూ.2 వేలు, రూ.23,00 ఉండే గొర్రు సెట్ రూ.36,000, రూ.500 ఉండే నాగలి కర్రలు రూ.1,000, రూ.3,200 ఉండే పాయింట్ బోర్టులు (50 కిలోల బస్తా) రూ.4,200, రూ.42,000 ఉండే సీడ్ డ్రిల్ రూ.48,000 రూపాయలు, రూ.85,000 ఉండే పవర్ వీడర్ రూ.98,000, రూ.1,06,000 ఉండే రోటోవేటర్ రూ. 1,20,000, 9 చెక్కల గొర్రు గత ఏడాది 30,000 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 40,000 రూపాయలకు భారీగా పెరిగాయి. మరోపక్క ప్రస్తుత యాసంగి పంటల సాగులో కూలీల కొరత పెద్ద సమస్యగా తయారవుతోంది. సాగు విస్తీర్ణం పెరిగే కొద్దీ కూలీల లభ్యత బాగా తగ్గుతోంది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ వరి నాట్లు వేయడానికి కూలీలు దొరకడం లేదు. మరికొన్ని ప్రాంతాల్లో ఒక్కో కూలి రోజుకు 500 రూపాయల నుండి 700 రూపాయల వరకూ అడుగుతు న్నారు. ఇక యంత్రాలను ఉపయో గిస్తే వాటికి డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె పెంచడం తప్పడం లేదని సంబంధిత యజమానులు చెబుతున్నారు. దీంతో ఈ యాసంగి సీజనులో పంటల సాగుకు సంబంధించి యంత్రాలకు పెద్ద ఎత్తున అవసరం ఏర్పడుతోంది. యం త్రాలు ఉంటేనే సాగు ముందుకు వెళ్లే పరిస్థితి నెలకొంటోందని చెబుతు న్నారు. ఈ పరిస్థితుల్లో రైతులకు ప్రధానంగా చిన్న, సన్న, మధ్య తరగతి వర్గాల వారికి యాసంగి సాగుచేయడం తలకుమించిన భారంగా తయారైంది.


## విద్యుత్ సరఫరా సంఘంలో పేరుకుపోయిన బకాయిలు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘంలో మొండి బకాయిలు పేరుకుపోతున్నాయి. ఈ సహకార సంఘానికి ప్రధానంగా ప్రభుత్వ విభాగాలు కోట్లాది రూపాయల మేర బకాయిలు పడ్డాయి. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీ కూడా పెండింగ్‌లోనే ఉండిపోయింది. సహకార విద్యుత్ సరఫరా సంఘానికి విద్యుత్ బిల్లుల కింద సుమారు 45 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. విద్యుత్ బిల్లులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ యూనిట్లకు గాను ప్రభుత్వం 3.22 కోట్ల రూపాయలు, పవర్‌లూం సబ్సిడీ కింద 42 కోట్ల రూపాయల మేర బాకాయిలు పడ్డాయి. అక్టోబరు, ఈ నెలకు సంబంధించి మరో 3 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఇక గ్రామ పంచాయితీల వాటర్ వర్క్స్, వీధి లైట్లకు వినియోగించిన కరెంటు నిమిత్తం 164.94 కోట్ల రూపాయలు, సిరిసిల్లలోని మున్సిపాలిటీ 88 లక్షల రూపాయలు, వేములవాడ మున్సిపాలిటీ 91 లక్షల రూపాయలు, ప్రభుత్వ కార్యాలయాలు 3.07 కోట్ల రూపాయలు,

### డేంజర్ దోమ..

## ఒక్క కాటుకు 30 ఆపరేషన్లు..చర్మ మార్పిడి!

**న్యూఢిల్లీ, నవంబరు 29:** దోమ కుడితే ఏం జరుగుతుందో అందరికీ తెలుసు. బాగా దురద వస్తుంది, నొప్పిగా ఉంటుంది. అదే కాస్త విషపు దోమ అయితే డెంగీ, మలేరియా లాంటి విషజ్వరాలు వస్తాయి. అయితే వాటికి అంతలా ఖంగారు పడాల్సిన అవసరం లేదు. డాక్టర్లకు చూపించుకుని మెడిసిన్ వాడితే నయం అయిపోతుంది. ఇక్కడ వరకు అందరికీ తెలిసిందే. కానీ తెలియాల్సింది ఒక్కో విషయం ఉంది. అది ఓ వ్యక్తి దోమ కుట్టడం వల్ల కోమాలోకి వెళ్లాడు. అంతేకాకుండా 30 ఆపరేషన్లు చేస్తేనే కానీ అతడు కోలుకోలేక పోయాడు. ఈ వింత సంఘటన జర్మనీలో జరిగింది.



'డైలీ స్టార్' అనే నివేదిక ప్రకారం జర్మనీలోని రోడర్‌మార్క్‌కు చెందిన సెబాస్టియన్ రోట్ష్కే అనే వ్యక్తికి గతేడాది ఆసియా టైగర్ దోమ కుట్టింది. ఆ దోమకాటు వల్ల ఆయన ఒక్కసారిగా అనారోగ్యం బారినపడ్డాడు. ఆస్పత్రికి వెళ్తే బ్లడ్ పాయిజనింగ్ అయ్యి అతడి కాలేయం, మూత్రపిండాలు, గుండె, ఊపిరితిత్తులకు కూడా ఇన్ఫెక్షన్ అయిందని తేలింది. దీంతో డాక్టర్లు అతడి కాలివేళ్లు కూడా కత్తిరించాల్సి వచ్చింది. అంతేకాకుండా ప్రాణాంతకమైన బ్యాక్టీరియా వల్ల అతని ఎడమ తొడలో సగం వరకు ఇన్ఫెక్షన్ అయింది. అందుకే చర్మ మార్పిడి కూడా చేయించుకోవాల్సి వచ్చింది. ఇలా అతడు కోలుకోవడానికి దాదాపుగా 30 ఆపరేషన్లు జరిగాయి. కాగా ఈ టైగర్ దోమ అనేది చాలా ప్రమాదకరం. ఈ దోమలో ఎడెస్ అల్బోపిక్టస్ అనే ప్రాణాంతక వైరస్ ఉంటుంది.

# ఎయిర్ ఇండియాలో విస్తారా ఎయిర్‌లైన్స్ విలీనం

## ● వచ్చే ఐదేళ్లలో ఎయిర్ ఇండియా నంబర్‌వన్ ఎయిర్‌లైన్స్



**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఎయిర్ ఇండియా టాటాసన్స్ అధీనంలోకి వచ్చిన తర్వాతగ్రూప్‌పరిదిలోనే నడుస్తున్న మరొక వైమానిక సంస్థను విలీనంచేసే ప్రక్రియకు టాటాసన్స్ శ్రీకారంచుట్టింది. టాటాకు అనుబంధంగా నడుస్తున్న విస్తారా ఎయిర్‌లైన్స్‌ను ఎయిర్ ఇండియాలో విలీనంచేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటన విడుదలచేస్తూ వచ్చే ఏడాది మార్చినాటికి విలీనం ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. ఈ విలీనంతో ఎయిర్‌ఇండియా కొత్త సంస్థకు మరిన్ని ఎక్కువ రూట్లు, ఎక్కువ సేవలు అందించేందుకు వీలువుతుంది. అంతేకాకుండా టాటాసన్స్ వైమానికరంగంలో అతిపెద్దబ్రాండ్‌గా నిలిచే అవకాశం ఏర్పడుతోంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు 25శాతం ఎయిర్ ఇండియాలో వాటాలున్నాయి. ఈమొత్తం 2వేల కోట్లతో సమానంగా ఉంటుంది. ప్రస్తుతం 49శాతం విస్తారా వాటాలు, 51శాతం టాటాకు ఉన్నాయి. ప్రభుత్వ ప్రైవేటీకరణ కార్యాచరణతో ఎయిర్ ఇండియాను 18వేల కోట్లకు టాటాసన్స్ కొనుగోలుచేసిన సంగతి తెలిసిందే. ఇపుడు కొత్తగా టాటాసన్స్ తన విస్తారా ఎయిర్‌లైన్స్‌ను వచ్చే మార్చినాటికి ఎయిర్ ఇండియాలో విలీనంచేసి అతిపెద్దసంస్థగా అవతరించాలని నిర్ణయించింది.

ఈలోపు విలీనప్రక్రియకు సంబంధించి ప్రభుత్వంనుంచి అన్ని అనుమతులను తీసుకోవాల్సి ఉంటుంది. టాటాసన్స్‌కు ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఎయిర్‌ఏసియా ఇండియా సంస్థలు ఉన్నాయి. వీటిని కూడా ఎయిర్‌ఇండియా బ్రాండ్‌కిందకు 2024 నాటికి తీసుకురావాలన్న లక్ష్యంతో ఉంది. ఎయిర్‌ఇండియాను ముందు టాటాసంస్థలే స్థాపించాయి. తర్వాత జాతీయం కావడం, సంస్థకు అపారనష్టాలు సంభవిస్తుండటంతో వాటన్నింటినీ కలిపి మళ్లీ టాటాసన్స్ సంస్థలే కొనుగోలుచేయడం వంటివి ఉన్నాయి. ఎయిర్ ఇండియాకు ప్రస్తుతం 113 విమానాలున్నాయి. ఈ సంఖ్యను మూడురెట్లకు పెంచుకోవాలని నిర్ణయించింది. వచ్చే ఐదేళ్లలో ఎయిర్‌ఇండియా నంబర్‌వన్‌బ్రాండ్‌గా నిలివాలన్న లక్ష్యంతోఉన్నట్లు చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెల్లడించారు. ఈ మూడు బ్రాండ్ల విలీనంజరిగిన తర్వాత మరింతగా రూట్లు వస్తాయి. ఎయిర్‌ఏసియా ఇండియాకు 28 విమానాలు, విస్తారాకు 54, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు 24 విమానాలున్నాయి. విలీనంతో మొత్తం విమానాల సంఖ్య 200కిపైగా ఉంటుంది. అంతేకాకుండా టాటాసన్స్ కొత్తగదా 300 చిన్న విమానాలకు ఆర్డర్ ఇస్తోంది. ఈ ఆర్డర్ వైమానికరంగ చరిత్రలోనే భారీ ఆర్డర్ అని చెపుతున్నారు. దశలవారీగా సంస్థలు విమానాలను టాటాసన్స్‌కు అందిస్తాయని తెలుస్తోంది.

## శ్రద్ధా హత్య కేసులో డిఎన్ఎ నివేదిక జాప్యమెందుకు?

**న్యూఢిల్లీ, నవంబరు 29:** సంచలనం సృష్టించిన కాల్ సెంటర్ ఉద్యోగి శ్రద్ధా వాకర్ హత్య కేసులో నిందితుడు ఆఫ్తాబ్ ఆమిన్ పూనావాలను అరెస్టు చేసి రెండు వారాలకుపైనే అయింది. నిందితుడు చెప్పిన వివరాల మేరకు శ్రద్ధావిగా భావిస్తున్న కొన్ని శరీర భాగాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే అవి మృతురాలివేనా? అని చెప్పేందుకు మాత్రం ఇంతవరకూ ఎలాంటి ఆధారాల్లేవు. దీన్ని తేల్చేందుకు చేపట్టిన డిఎన్ఎ పరీక్షల నివేదిక ఇంతవరకూ రాకపోవడంపై ఫోరెన్సిక్ నిపుణులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే సిబ్బంది కొరత కారణంగానే జాప్యం జరుగుతోందని అధికారులు చెబుతుండడం విశేషం. శ్రద్ధా హత్య కేసులో ఆఫ్తాబ్‌ను నవంబరు 12న ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత మెహ్‌రౌలీ అటవీ ప్రాంతంలో శ్రద్ధావిగా భావిస్తున్న కొన్ని శరీర అవశేషాలను గుర్తించిన పోలీసులు వాటిని నవంబరు 13న డిఎన్ఎ పరీక్షలకు పంపించారు. ఈ పరీక్షల్లో వచ్చిన డిఎన్ఎతో శ్రద్ధ కుటుంబసభ్యుల డిఎన్ఎను సరిపోల్చి అవి మృతురాలివా? కాదా? అన్నది తెలుసుకోవచ్చు. అయితే ఈ పరీక్షలకు సంబంధించిన నివేదిక ఇంతవరకూ రాలేదు. దీనిపై అధికారులు కూడా ఎలాంటి సమాచారం ఇవ్వట్లేదు. ఇలాంటి కేసుల్లో మేం అత్యంత గోప్యత పాటిస్తాం. అందుకే ఆ శరీర భాగాల గురించి బయటకు ఎలాంటి వివరాలు చెప్పట్లేదు అని రోహిణి ప్రాంత ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ అసిస్టెంట్ పిఆర్ఒ రజనీశ్ కుమార్ చెప్పారు. అయితే నివేదిక ఆలస్యంపై ఫోరెన్సిక్ నిపుణులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మానవ అవశేషాలు భద్రపర్చని స్థితిలో ఉన్నా, యేడాది క్రితం నాటివైనా వాటి నుంచి డిఎన్ఎను తెలుసుకునేందుకు 24 గంటల కంటే ఎక్కువ సమయం పట్టదు. ఆరు నెలల తర్వాత లభించిన మృతదేహాలకు చర్మం, మాంసం లేకపోయినా ఎముకల్లో ఉండే మజ్జ లాంటి కణజాలం యేడాది వరకు సజీవంగానే ఉంటుంది. దాంతో సులువుగానే డిఎన్ఎను తెలుసుకోవచ్చు అని బనారస్ హిందూ యూనివర్సిటీకి చెందిన జెనెటిక్స్ ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ చౌబే కూడా సభ్యుడిగా ఉన్నారు. అయితే సోమవారం ఫోరెన్సిక్ పరీక్షల అనంతరం ఆఫ్తాబ్‌ను ల్యాబ్ నుంచి జైలుకు తరలిస్తుండగా కొందరు వ్యక్తులు కత్తులతో పోలీసు వ్యాన్‌పై దాడి చేసిన విషయం విదితమే. దీంతో అతడికి భద్రతను పెంచారు. మంగళవారం ఉదయం మిగతా ఫోరెన్సిక్ పరీక్షల కోసం అతడిని మరోసారి ఎఫ్ఎస్ఎల్ రోహిణి ల్యాబ్‌కు తరలించారు. భారీ భద్రత మధ్య అతడిని ఇక్కడకు తీసుకొచ్చారు. ల్యాబ్ ముందు కూడా భారీగా పోలీసులు మోహరించారు.



## మంకీపాక్స్ ఇక ఎంపాక్స్..

### పేరు మార్చిన డబ్ల్యుహెచ్ఒ

**లండన్, నవంబరు 29:** మంకీపాక్స్ వ్యాధిని ఇక నుంచి ఎంపాక్స్‌గా వ్యవహరించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఒ) ప్రకటించింది. మంకీపాక్స్ అనే పేరు జాతి వివక్ష ధ్వనించేలా ఉన్నదని పలు ఫిర్యాదులు అందడంతో డబ్ల్యూహెచ్ఒ ఈ నిర్ణయం తీసుకుంది. నిపుణులు,పలు దేశాల ప్రతినిధులు, పౌర సమాజాల నుంచి వచ్చిన సూచనలతో కొత్త పేరును ప్రకటించింది. అయితే, పాత పేరు, కొత్తపేరుతోపాటు ఏడాది వరకు వాడుకలో ఉండేందుకు డబ్ల్యూహెచ్ఒ అనుమతిచ్చింది. తొలుత ఈ వ్యాధిని 1970లలో కోతుల్లో గుర్తించారు. దాంతో, దీనికి మంకీపాక్స్‌గా నామకరణం చేశారు. మధ్య, పశ్చిమ ఆఫ్రికా దేశాల్లో అప్పుడప్పుడూ కనిపించే ఈ వ్యాధి..ఈ ఏడాది అమెరికా,యుకె, ఫ్రాన్స్‌సహా 100కు పైగా దేశాలకు విస్తరించింది. 80 వేలకుపైగా కేసులు నమోదయ్యాయి. 50మంది ఈ వ్యాధిబారిన పడి మరణించారు. ప్రస్తుతం దీని వ్యాప్తి తగ్గింది. హోమోసెక్సువల్స్‌గా మారిన పురుషుల్లో ఈ వ్యాధిని అధికంగా గుర్తించారు. ఈ వ్యాధి కలిగించే వైరస్ స్మాల్‌పాక్స్ కుటుంబానికి చెందిందేనన్నది గమనార్హం.

## తెలంగాణలో జ్యోతిష్యం ప్రకారమే ఎన్నికలు జరుగుతాయ్: సుప్రీం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** సుప్రీంకోర్టు ధర్మాసనం కెసిఆర్ సర్కార్‌పై కీలకమైన వ్యాఖ్య చేసింది. తెలంగాణలో ఎన్నికలు జ్యోతిష్యం ప్రకారమే జరుగుతాయని వ్యాఖ్యానించింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అనర్హుడిగా ప్రకటించేలా నోటీసులు జారీ చేయాలంటూ టిఆర్ఎస్ నేత,మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ తరపు న్యాయవాది సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్ విచారణ సందర్భంగా రాజాసింగ్‌పై అనేక క్రిమినల్ కేసులున్నందున ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించాలని పిటీషనర్ తరపు న్యాయవాది ధర్మాసనాన్ని కోరారు. రాజాసింగ్‌కు ఇంకా ఏడాది కాలం మాత్రమే పదవి గడువు ఉందని న్యాయవాది పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు ధర్మాసనం తెలంగాణలో ఎన్నికలు జ్యోతిష్యం ప్రకారమే జరుగుతాయని వ్యాఖ్యానించారు. ఈ కేసు విచారించాలంటే అన్ని గ్రహాలు ఒకే వరుసలోకి రావాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2018లో టిఆర్ఎస్ ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్లిన విషయాన్నిఈ సందర్భంగా సుప్రీంకోర్టు గుర్తు చేసింది.

## భారత సైన్యానికి తోడుగా డ్రోన్లను కూల్చే గద్దలు!

**న్యూఢిల్లీ, నవంబరు 29:** శత్రు దేశాల డ్రోన్లను కూల్చేందుకు సరికొత్త ప్రణాళికను భారత సైన్యం సిద్ధం చేసింది. డ్రోన్లను గాల్లోనే వేటాడి కూల్చేలా గద్దలకు శిక్షణ ఇచ్చింది. ఉత్తరాఖండ్‌లోని ఔలీలో సాగుతున్న భారత్... అమెరికా ఉమ్మడి సైనిక శిక్షణ కసరత్తులు 'యుద్ధ అభ్యాస్‌'లో భాగంగా ఈ ట్రైనింగ్ ఫలితాలను ప్రదర్శించింది. ప్రయోగంలో భాగంగా తొలుత ఓ డ్రోన్‌ను గాల్లోకి వదిలారు. దాని



శబ్దాన్ని గ్రహించిన ఆర్మీ డాగ్ సిబ్బందిని అప్రమత్తం చేసింది. ఆ తర్వాత డ్రోన్లను వేటాడే శిక్షణ పొందినో అర్జున్ అనే గద్ద..గాల్లోనే ఆ డ్రోన్‌ని గుర్తించి కూల్చేసింది. ఇప్పటికే భారత ఆర్మీ కుక్కలతోపాటు గద్దలకు శిక్షణ ఇచ్చి సైనిక కార్యకలాపాల కోసం ఉపయోగిస్తోంది. అయితే, డ్రోన్లను కూల్చేందుకు గద్దలకు శిక్షణ ఇవ్వడం మాత్రం ఇదే తొలిసారని సైనికాధికారులు తెలిపారు. పంజాబ్, జమ్మూకాశ్మీర్ తదితర సరిహద్దు రాష్ట్రాల్లోకి కొంతకాలంగా పాకిస్థాన్ వైపు నుంచి డ్రోన్లు చొరబడుతున్న విషయం తెలిసిందే. డ్రోన్ల ద్వారా గూఢచర్యం, స్మగ్లింగ్‌లాంటి పనులకు పాక్ ప్రేరేపిత శక్తులు పాల్పడుతున్నాయి. ఇక అలాంటి చొరబాట్లను అడ్డుకోవడంలో శిక్షణ పొందిన గద్దలు కూడా పాల్గొననున్నాయి.

### ఫాంహౌస్ కుట్ర కేసు:

## విచారణకు విరామం

≫ ధృవీకరించారు. కాగా రఘురామ కృష్ణంరాజును సిట్ అధికారులు వారం రోజుల తరువాత విచారించే వీలుందని సమాచారం. మ రోవైపు ఫాం హౌస్ కుట్ర కేసుగా చెబుతున్న ఎంఎల్ఎలకు ఎర కేసుపై ఇప్పటి వరకు జరిగిన విచారణలో వెల్లడైన అంశాలను సిట్ అధికారులు హైకోర్టుకు నివేదిక రూపంలో సమర్పించారు. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఇప్పటి వరకు కరీంనగర్‌కు చెందిన న్యాయవాది బూసారపు శ్రీనివాస్‌తో పాటు అంబర్‌పేట్‌కు చె ందిన మరో న్యాయవా ది ప్రతాప్ గౌడ్, ఈ కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైలో వున్న నందకుమార్ సతీమణి చిత్రలేఖను, ఎన్‌జిఒ సంస్థ ప్రతినిధి విజయ్‌కుమార్‌ను విచారించారు. ఈ కేసులో అరెస్టయి జైల్లో వున్న రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లతో వీరికున్న సంబంధాలు, పరిచయాలపైనా సిట్ అధికారులు విచారించారు. ముగ్గురు నిందితులతో వ్యాపారపరంగా వున్న లావాదేవీల గురించి కూడా ఆరా తీశారు. ముఖ్యంగా రామచంద్ర భారతితో కలిసి దిగిన ఫోటోలు, ఆ యనతో సెల్‌ఫోన్‌లో మాట్లాడిన వైనంపై ఆరా తీశారు. సెల్‌ఫోన్ కాల్ డేటా ఆధారంగా వీరిని విచారించారు. దీంతో పాటు నందకుమార్ నుంచి శ్రీనివాస్, ప్రతాప్ గౌడ్‌లు తీసుకున్న డబ్బుల గు రించి సిట్ అధికారులు వివరాలు సేకరించారు. ఈ కేసులో నందకుమార్ భార్య చిత్రలేఖ కీలకంగా వ్యవహరించినట్లు సిట్ అధికారులు భావిస్తున్నారు. ఈ కేసుకు సంబ ంధించి సిట్ అధికారులు ఐదుగురికి తాఖీదులు జారీ చేశారు. కేరళకు చెందిన వైద్యుడు జగ్గుస్వామి సోదరుడు మ ణిపాల్‌తో పాటు సిబ్బంది శరత్, ప్రశాంత్, విమల్, ప్రతాపన్ లకు సిఆర్‌పిసి 41 (ఎ) కింద నోటీసులు జారీ చేశారు. ఈ నెల 26 నుంచి 28వ తేదీ లోగా విచారణకు రాకుంటే అంద రిని అరెస్టు చేస్తామని సిట్ అధికా రులు ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. మరోవైపు ఈ కేసులో కీలకంగా వున్న బిజెపి నాయకుడు బిఎల్ సంతోష్, కేరళకు చెందిన వైద్యు డు జగ్గుస్వామి, తుషార్‌లను విచార ణకు రప్పించాలని సిట్ అధికారులు భావించినా వారు ఇప్పటి వరకు హాజరు కాలేదు. ఇందులో సంతోష్ సిట్ నోటీసులపై హైకో ర్టులో స్టే పొందగా తుషార్ తనకు అం దిన తాఖీదులపైనా స్టే ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. జగ్గుస్వామి ఆచూకీ ఇంత వరకు తెలియరాలేదు. జగ్గుస్వామి, తు షార్‌ల కోసం లుకవుట్ నోటీసులు జారీ చేసినా ఎలాంటి ప్రయోజనం కలగలేదు. ఈ కేసును సిబిఐకి అప్పగించాలని బిజెపి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్క రించడం సిట్‌కు ఊరట కలిగించే అంశం. సిట్ విచారణపై ఈ నెల 29వ తేదీ లోగా విజయ్‌సేన్ రెడ్డి ధర్మానానికి ఒక నివేదిక అందించాలని హైకోర్టు ఆదేశించడం తెలిసిందే. హైకోర్టు ఆదేశాల మేరకు రెండు రోజుల ముందుగానే సిట్ అధికారులు నివేదికను అందించారని తెలిసింది. దీనిపై సిట్ అధికారులు గోప్యత పాటించారు. కాగా ఫాం హౌస్ కుట్ర కేసులో తదుపరి ఎవరిని విచారించాలనే దానిపై సిట్ అధికారులు రెండు మూడు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకునే వీలుంది.

**రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లకు దక్కని బెయిలు**

ఇదిలావుండగా ఫాం హౌస్ కుట్ర కేసులో అరెస్టయి నెల రోజులకు పైగా చంచల్‌గూడ జైల్లో వున్న రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లకు ఇప్పటి వరకు బెయిలు లభించలేదు. వీరి బెయిలు పిటిషన్‌ను ఎసిబి కోర్టుతో పాటు హైకోర్టు తిరస్కరించింది. ఈ కేసులో ఈ అంశం కూడా కీలకంగా వుంది. వీరి బెయిలు పిటిషన్‌పై డిసెంబర్ నాలుగవ తేదీన విచారణ సాగనుంది. అదే రోజున బిఎల్ సంతోష్ దాఖలు చేసిన పిటిషన్‌పైనా విచారణ జరగనుంది. తుషార్ పిటిషన్‌పైనా వి చారణ జరగనుంది.

## జైలులో 34 కిలోల బరువు తగ్గిన మాజీ క్రికెటర్ నవజ్యోత్‌సింగ్ సిద్ధూ

**పటియాలా, నవంబరు 29:** జైలు శిక్ష అనుభవిస్తున్నవారు బరువు తగ్గడం సహజమే. కానీ చాలా సందర్భాల్లో అక్కడి భోజనం నచ్చక బరువు తగ్గుతుంటారు. కానీ 34 ఏళ్ల క్రితం జరిగిన ఓ ఘర్షణ కేసులో జైలుకు వెళ్లిన పంజాబ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ క్రికెటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ ఓ ప్రణాళిక ప్రకారం తన బరువు తగ్గించుకున్నారట. కేవలం ఆరు నెలల్లో 34 కేజీలు బరువు తగ్గినట్లు ఆయన సన్నిహితులు, మాజీ ఎమ్మెల్యే నవతేజ్ సింగ్ చీమా సిద్ధూ ఆరోగ్య పరిస్థితిని వివరించారు. 6.2 అడుగుల ఎత్తున్న సిద్ధూ ప్రస్తుతం 99 కిలోల బరువు ఉన్నట్లు నవతేజ్ చెప్పారు. సంపూర్ణ ఆరోగ్యంతో క్రికెటర్‌గా ఉన్నప్పుడు సిద్ధూ ఎలా కనిపించేవారో ఇప్పుడు అలాగే కనిపిస్తున్నారని అన్నారు. ఇంతకీ ఆయన బరువు తగ్గడానికి కారణమేంటో తెలుసా? రోజులో ఆయన కనీసం నాలుగు గంటలపాటు ధ్యానం, మరో రెండు గంటలు యోగా, వ్యాయామాలు చేస్తున్నారట. దాదాపు రెండు నుంచి నాలుగు గంటల పాటు వివిధ పుస్తకాలు చదివి, కేవలం నాలుగు గంటలపాటే నిద్రపోతున్నారని నవతేజ్ చెప్పారు. ఏడాది జైలుశిక్ష పూర్తి చేసుకుని నవజ్యోత్‌సింగ్ సిద్ధూ బయటికి వచ్చే సరికి అందరూ ఆశ్చర్యపోవడం పక్కా. క్రికెటర్‌గా ఉన్నప్పుడు ఆయన ఎంత దృఢంగా, అందంగా ఉండేవారో అలాగే కనిపిస్తారనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఇప్పటివరకు ఆయన 34 కిలోల బరువు తగ్గారు. ఇంకా తగ్గే అవకాశం ఉంది అని నవతేజ్ సింగ్ చెప్పుకొచ్చారు. ఆయన్ను చూసిన తర్వాత చాలా సంతోషం కలిగిందన్నారు. సిద్ధూ నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నారు. దీని నుంచి బయటపడేందుకు ప్రత్యేక ఆహార అలవాట్లను పాటించాలని వైద్యులు గతంలో సూచించారు. ఈ మేరకు ఆయన ఆహార నియమాలు పాటిస్తున్నట్లు నవతేజ్ చెప్పారు. కేవలం రోజు రెండుసార్లు మాత్రమే భోజనం చేస్తున్నారని, కొబ్బరి నీళ్లు, బాదం పాలు ఆహారంగా తీసుకుంటున్నారని అన్నారు. జైలు నిబంధన ప్రకారం రోజులో కొన్ని గంటల పాటు క్లర్క్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. 1988లో జరిగిన ఓ ఘటనకు సంబంధించిన కేసులో సిద్ధూను రూ.1000 జరిమానాతో విడిచిపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ బాధిత కుటుంబం దాఖలు చేసిన రివ్యూపిటిషన్‌పై విచారించిన సుప్రీంకోర్టు సిద్ధూకు యేడాది పాటు జైలు శిక్ష విధించాలని మే నెలలో తీర్పు వెలువరించింది. 1988 డిసెంబరు 27న పాటియాలో పార్కింగ్ విషయంపై 65 ఏళ్ల గుర్నామ్ సింగ్‌కు సిద్ధూ, తన స్నేహితుడు రూపిందర్‌సింగ్‌లకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో గుర్నామ్‌సింగ్ ప్రాణాలు కోల్పోయాడు. దీనికి సంబంధించిన కేసులో ప్రస్తుతం సిద్ధూ జైలు శిక్ష అనుభవిస్తున్నారు.



## 30 యేళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ మధుమేహం నిర్ధారణ పరీక్షలు

### కర్ణాటక ఆరోగ్య మంత్రి సుధాకర్

**బెంగళూరు, నవంబరు 29 :** 30 ఏళ్లు పైబడిన అందరికీ మధుమేహం నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని కర్ణాటక ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ కె.సుధాకర్ తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం నగరాల్లో నమ్మా పేరుతో 438 క్లినిక్‌లు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. మధుమేహానికి గురవుతున్న వారిలో 75 శాతంమంది చికిత్సలు పొందడంలేదన్నారు. రాష్ట్రంలో 6500 ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించామన్నారు. 200కుపైగా నమ్మా క్లినిక్‌లు సిద్ధమయ్యాయన్నారు. బెంగళూర్ బయట ఈ నెలలోనే 100 క్లినిక్‌లను ప్రారంభిస్తామన్నారు. వారం రోజుల తర్వాత బెంగళూర్‌లోనూ ప్రారంభిస్తామన్నారు. మురికివాడలు, పేదలు నివసించే ప్రాంతాల్లోనూ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. దాంతో, పేదలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. గతంలో సగటు ఆయుష్షు 40..52 మధ్య ఉండేది. ఇప్పుడది 65..67కు పెరిగిందని ఆయన గుర్తు చేశారు.

# వచ్చేది బిజెపి సర్కారే

≫ మైసాగా మారుస్తామని ప్రకటించారు. భైంసాలో బాధితులపై పెట్టిన కేసులన్నీ ఎత్తివేస్తామని, ఉద్యోగాలు కూడా ఇప్పిస్తామన్నారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఉచితంగా నాణ్యమైన విద్యా, వైద్యం అందించడంతోపాటు నిలువనీడ లేని వాళ్లందరికీ పక్కా ఇండ్లు కట్టిస్తామని అన్నారు. పంటనష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామన్నారు. మేము కోర్టును, చట్టాన్ని గౌరవిస్తామని స్పష్టం చేశారు. బహిరంగ సభలో 3 వేల కుర్చీలు వేస్తే పోలీసోళ్లు 144 సెక్షన్ పెట్టారని, ఇన్నివేల మంది వచ్చారని, మీ అందరినీ చూసి మాలో జోష్ పెరుగుతోందని ఇక్కడికి వచ్చానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 5 లక్షల కోట్ల అప్పులు చేసి ఒక్కో వ్యక్తిపై 1.2 లక్షల అప్పు మోపిండన్నారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇక ఇంటికి పంపాల్సిన సమయం ఆసన్నదమైందన్నారు.ఈటెల రాజేంధర్ మాట్లాడుతూ ఇకపై తెలంగాణలో ఎక్కడ ఎన్నికలు జరిగినా కాషాయ జెండా రెపరెపలాడించాలన్నారు. బీజేపీ ఏర్పడ్డాక భైంసాను దత్తతత తీసుకుంటామన్నారు. ఇయాళ నీ ప్రభుత్వం ఉంది.. రేపు రాబోయేది మా ప్రభుత్వమేనని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే మనోళ్లగురించి ఆలోచిస్తా.. మీకోసమే కష్టపడుతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడేందుకే కష్టపడుతున్నామని తెలిపారు. భైంసా అంటేనే కేసీఆర్‌కు భయం అని.. ఇక్కడ నిర్వహించిన బహిరంగ సభకు వచ్చిన జనంను చూసి కేసీఆర్ ఫుల్‌బాటిల్ తాగుతడని ఎద్దేవచేశారు.ఇక్కడ ఎగురాల్సిన జెండా పచ్చజెండా కాదు, కేవలం కాషాయ జెండా మాత్రమే ఎగురాలని అన్నారు. భారతీయ జనతాపార్టీని భైంసాకు రావద్దని అన్నారని, ఇక్కడకు రావద్దని నిషేదించారని, భైంసాకు రావడానికి బీజేపీ వీసా తీసుకురావాలని అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులమతాలకు చిచ్చుపెడుతున్నది కేవలం ఎంఐఎం పార్టీ అని, సీతమ్మను, దేవతలను కించపర్చిన పార్టీ ఎంఐఎం అని, ఈ పార్టీని తరిమికొడదామన్నారు. సమాజం బాగుకోసం తెలంగాణలోనే కాదు దేశంలో ఎక్కడైనా సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. హిందూ సంఘటిత శక్తిని తెలంగాణ రాష్ట్రంకు చూపిద్దామని, అందుకు భారతీయ జనతాపార్టీ కష్టపడి పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నరేంద్రమోడి నాయకత్వంలో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ధర్మ రక్షణ కోసం పోరాడిన వారిపై తెలంగాణ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందన్నారు. భాజాపా అధికారంలోకి రాగానే వారిపై ఉన్నటువంటి కేసులన్నీ ఎత్తివేస్తామన్నారు. భైంసాలో అన్యాయంగా పేదలకు సంబంధించిన 12 ఇండ్లను కాలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్‌కు రాజకీయ పార్టీలపైన గౌరవం ఉండదని, ప్రధానిమీద, గవర్నర్ మీద కూడా గౌరవం ఉండదన్నారు. ఉద్యమాల మీద విశ్వాసం ఉండదని పేర్కొన్నారు. యాత్రలను అడ్డుకోవడం, అక్రమ కేసులు పెట్టడం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు.

ఆడపడుచులని చూడకుండా పోలీసులు పాదయాత్రను అడ్డుకున్నారన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసి లిక్కర్ తెలంగాణగా మార్చారన్నారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా జైలుకెల్లడానికైనా సిద్ధమన్నారు. ప్రజలందరూ దీనిని గమనిస్తూనే ఉంటున్నారని, కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా పనిచేస్తున్న రాజకీయ పార్టీలను అణచివేయడానికి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఏ ముఖ్యమంత్రి శాశ్వతం కాదని, తెలంగాణలో కేసీఆర్ పతనం ప్రారంభమైందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కసీటైనా కేసీఆర్‌కు వస్తదా అని ఎద్దేవచేశారు. కేసీఆర్ కేవలం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారన్నారు. వేయి మంది కేసీఆర్‌లు వచ్చినా, వేయి టీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వచ్చినా ప్రధాని నరేంద్రమోడిని అడ్డుకోవడం చాతకాదన్నారు. కేసీఆర్ ప్రతీ అన్యాయాన్ని బీజేపీ భయటపెడుతుందన్నారు. తెలంగాణలో ఆయుష్మాన్ భారత్, గిరిజనులకు రావాల్సినటువంటి రిజర్వేషన్‌లు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో సైన్స్‌సిటీని ఎందుకు రానివ్వడం లేదని ఎద్దేవచేశారు. తెలంగాణ రాష్ట్రంలోని హుజురాబాద్‌లో కేసీఆర్ ఇస్తున్నది దళితబంధు ఈటెల బంధు అని పేర్కొన్నారు.

హైదరాబాద్ కార్పోరేషన్‌లో అన్ని ఇండ్లు ఉచితంగా ఇస్తానని కేసీఆర్ అన్నారుకాని ఎక్కడా కూడా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. టీఆర్ఎస్ చేసిన అవినీతి కుంభకోణంలో ఈ రాష్ట్రం కూరుకుపోయిందన్నారు. కేసీఆర్ తన చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం, తన కుటుంబ పాలన కోసం కేంద్ర ప్రభుత్వాన్ని నింధిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసిన మద్యం మాఫియానే కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో ఒక్క టీచర్ ఉద్యోగం, యూనివర్సిటిని కూడా ఇవ్వలేదన్నారు. ఎనిమిది సంవత్సరాలైన కూడా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. 2018 నుంచి ఈ ప్రాంతంలో ఒక్క పింఛన్ కూడా ఇవ్వలేదన్నారు. కేసీఆర్ ధరణి పేరుతో భూములను కబ్జా చేస్తున్నారన్నారు. ప్రజా పాలన కోసం, దర్మాన్ని రక్షించడం కోసం బీజేపీ ప్రభుత్వం పోరాడుతుందన్నారు. ఈ ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజలు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బండిసంజయ్‌తో పాటు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి,పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేంధర్, పాదయాత్ర ప్రముఖ్ డాక్టర్ జి.మనోహర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ప్రేమెంధర్‌రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్, శృతి, మాజీ ఎంపి రాథోడ్ రమేష్, పాదయాత్ర సహ ప్రముఖ్ టి.వీరేంధర్ గౌడ్, జిట్టా బాలక్రిష్ణారెడ్డి, కుమ్మరి శంకర్, జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, జిల్లా నేతలు రామారావు పటేల్, బోస్లే మోహన్‌రావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతనంలో కిడ్నాప్

### 51 యేళ్ల తరువాత కుటుంబాన్ని చేరిన మహిళ

**వాషింగ్టన్, నవంబరు 29:** ఊహ కూడా తెలియని పసిప్రాయంలోనే ఆ బాలిక కిడ్నాపయింది. తల్లిదండ్రుల ప్రేమకు నోచుకోకుండా పరాయి ఇంట్లోనే పెరిగింది. అయితే విధి ఆమెను మళ్లీ కుటంబంతో కలిసేలా చేసింది. 51 ఏళ్ల తర్వాత ఆ మహిళ తన ఇంటికి చేరుకుంది. అమెరికా టెక్సాస్‌లోని ఫోర్ట్ వర్త్‌లో ఈ ఘటన జరిగింది. అల్టా అపంటెంకో అనే మహిళకు ఓ పాప ఉండేది. ఉద్యోగం వల్ల తీరికలేకపోవడంతో చిన్నారి ఆలనా పాలనా చూసేందుకు ఓ ఆయాను నియమించాలనుకుంది. ఆమె రూమ్‌మేట్ ఓ మహిళ ఉందని చెప్పడంతో వివరాలేవీ తెలుసుకోకుండానే పనిలో పెట్టుకుంది. అయితే వచ్చిన ఆయా ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి పాపను కిడ్నాప్ చేసింది. 1971 ఆగస్టు 23న ఈ ఘటన జరిగింది. చిన్నారి కనిపించకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కానీ వారు ఎంత వెతికినా పాప ఆచూకీ లభించలేదు. తల్లి మాత్రం తన బిడ్డ కోసం అప్పటి నుంచి వెతుకుతూనే ఉంది. చివరకు ఈ యేడాది సెప్టెంబర్‌లో తమ బిడ్డ ఫోర్ట్‌వర్త్‌కు 1100 మైళ్ల దూరంలో ఉందనే విషయం బంధువుల ద్వారా అల్టాకు తెలిసింది. వెంటనే వాళ్లు అధికారులను సంప్రదించి డిఎన్ఎ టెస్టు నిర్వహించాలని చెప్పారు. పాప పుట్టిన తేదీ, పుట్టుమచ్చలు, డిఎన్ఎ ఫలితాల ఆధారంగా 51 ఏళ్ల క్రితం కిడ్నాయింది ఈమె అని అధికారులు నిర్ధారించారు. దీంతో బాల్యంలో తప్పిపోయిన మెలిస్సా హైస్మిత్ అయిదు దశాబ్దాల తరువాత కుటుంబం చెంతకు చేరింది. తన వాళ్లతో కలిసి చర్చిలో నిర్వహించిన వేడుకలో పాల్గొంది. ఇన్నేళ్ల తర్వాత తమ బిడ్డను చూసి తల్లిదండ్రులు, తోబుట్టువులు ఆనందపరవశంలో మునిగిపోయారు. అయితే దర్యాప్తు అధికారులు ఈ కేసును చాలా సార్లు తప్పుదోవ పట్టించారని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. గైనకాలజిస్టు సాయంతోనే తమ బిడ్డ దక్కినట్లు పేర్కొంది. పాప కిడ్నాపై చాలా సంవత్సరాలు కనిపించకపోవడంతో తల్లే ఆమెను హత్య చేసి ఉంటుందనే ప్రచారం కూడా జరిగింది.

# 'పఠాన్' ట్రైలర్ కంటే ముందుగానే ఆడియో

బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్ టైటిల్ పాత్రలో నటిస్తున్న పవర్ ప్యాక్డ్ ఎంటర్ టైనర్ 'పఠాన్'.. బాలీవుడ్‌స్టార్ ప్రొడ్యూసర్ ఆదిత్య చోప్రా, ఏస్ డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ కలిసి ఈచిత్రాన్ని ఇండియా బిగ్గెస్ట్ యాక్షన్ చిత్రంగా , విజువల్ వండర్‌గా మార్చటానికి అడుగులువేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలింస్ ఈచిత్రాన్ని అద్భుతమైన విజువల్స్‌తో ఆశ్చర్యపరిచే యాక్షన్‌తో రూపొందిస్తోంది.. ఆదిత్య చోప్రా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ స్పై యూనివర్సల్ మూవీలో ఇండియా బిగ్గెస్ట్ సూపర్‌స్టార్స్ షారూక్‌ఖాన్, దీపికా పడుకొనే, జాన్ అబ్రహం తదితరులు నటిస్తున్నారు..వచ్చే ఏడాది జనవరి 25న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.. రిసెంట్‌గా విడుదలైన టీజర్ సోషల్‌మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసింది.. నాలుగేళ్ల తర్వాత షారూక్ ఖాన్



నటిస్తున్న ఈచిత్రంలో పిచ్చెక్కించే యాక్షన్ సన్నివేశాలను చూసి ఆడియెన్స్ ఊగిపోయారు.. దీపికా పడుకొనే ఇంతకు ముందెన్నడూ చూడని పాత్రలో కన్పించనున్నారు. దేశాన్ని కాపాడటానికి షారూక్, జాన్ అబ్రహం మధ్యం నడిచే ఫైట్స్ ఇంతకు ముందు సిల్వర్‌స్క్రీన్‌పై చూడని విధంగా ఉంటాయని మేకర్స్ ప్రామిస్ చేస్తున్నారు.. పఠాన్ మూవీ కథంశం దాని చుట్టూ రూపొందించిన ఇతర ఎలి మెంట్స్ ఆడియెన్స్‌ను అబ్బురపరిచేలా ఉంటాయి. ఇప్పటికే సినిమా కోసంప్రేక్షకులు ఎలా ఎదురచూ స్తున్నారనే విషయాన్ని రీసెంట్‌గా వచ్చిన టీజర్, పోస్టర్స్‌కు వచ్చిన స్పందన చూస్తేనే అర్థమవు తుంది.. ఇప్పటికే పఠాన్ ప్రమోషన్స్ జోరుగాసాగుతున్నాయి.. సినిమాపై ఉన్న ఎక్స్ పెక్టేషన్స్‌ను మరింతగా పెంచేలా ట్రైలర్‌ను విడుదల చేయటానికి కంటే ముందే జనవరిలో రెండు అద్భుతమైన పాటలను విడుదల చేయాలని నిర్మాతలు నిర్ణయించుకున్నారు. దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ మాట్లా డుతూ, ఈచిత్రంలో రెండు అద్భుతమైన పాటలున్నాయని అన్నారు. ప్రేక్షకులు ఊహించలేనంత గొప్పగా ఉండటమేకాదు.. ఆ ఏడాదిలో చార్ట్‌బస్టర్‌లో అవే టాప్‌సాంగ్స్‌గా నిలుస్తాయన్నారు. కావున ఆ పాటలనుప్రేక్షకులు ఆస్వాదించటాఇనకి కావాల్సినంత సమయం కూడ ఉండాలని మేం భావించా మని, అందుకునే ట్రైలర్ కంటే ముందే పాటలను విడుదలచేస్తున్నామని తెలిపారు. డిసెంబర్‌లో ప్రపంచమంతా పార్టీ, హాలిడే మూడ్‌లోఉంటుందని,కాబట్టి పాటలను విడుదల చేయటానికి అది కూడ ఓ కారణం అన్నారు. సినిమాపై ఉన్నఅంచనాలను పెంచుతూ, సినిమా రిలీజ్ వరకు ఆ ఎక్స్ పెక్టేషన్స్‌ను క్యారీ చేయటం మా ప్రమోషనల్ స్ట్రాటజీలో ఓభాగం కాబట్టి పఠాన్ మ్యూజిక్‌కు డాన్సులు చేయటానికి సిద్ధంగా ఉండండి..అని అన్నారు.

# ఒకరిని బాధపెట్టే ఉద్దేశ్యం మాకు లేదు:

సమంత టైటిల్ పాత్రలో హరి, హరీష్ దర్శకత్వంలో శ్రీదేవిమూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన చిత్రం 'యశోద'.. నవంబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో అద్భుతమైన విజయాన్ని సాధిం చిన సంగతి తెలిసిందే.. ఈసినిమాలో ఈవా పేరు ఉపయోగించటంతో హైదరా బాద్‌లో ఈవా ఐవీఎఫ్ అసుపత్రి వర్గాలు కోర్టుకు వెళ్లాయి. వాళ్లతో నిర్మాత కృష్ణ ప్రసాద్ మాట్లాడి సమస్యనుసామరస్య పూర్వకంగా పరిష్కరించినట్లు ఆయనతెలిపారు. సినిమాలోఈవా పేరును తొలగించినట్లు పేర్కొనారు.. సమస్య పరిష్కారం కావటంతోఈవా ఐవీఎఫ్ ఎండి మోహన్‌రావుతోకలిసి మంగళవారం

## 'ఈవా ఐవీఎఫ్' ఆసుపత్రితో సమస్య సమసిపోయింది: 'యశోద' చిత్ర నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్





కృష్ణప్రసాద్ మీడియాతో మాట్లాడారు. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, యశోద సినిమాలో మేం సరోగసీ ఫెసిలిటీ అని చూపించామని, దానికి ఈవా అని పేరుపెట్టామన్నారు. దానికి మేం ఇచ్చిన నిర్వచనం వేరని, అయితే హైదరాబాద్ వరంగల్‌కు చెందిన ఈవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ ఆసుపత్రివారు సినిమా అనేది పవర్‌ఫుల్‌మీడియా కావటంతో యశోదలో ఈవా అని చూపించటంతో తమకు ఇబ్బంది కలుగు తుందని కోర్టు ద్వారాన్యాయం కోసం ప్రయత్నించారన్నారు. థియేటర్లలో కాకుండా ఓటిటి వరకు ఆ పేరు వాడకూడదని కోర్టు ఆర్డర్స్ ఇచ్చిందన్నారు.ఆమకుఈ విషయం తెలియదు అని, ఒకరిని బాధ పెట్టే ఉద్దేశ్యం గానీ, ఇతరు మనోభావాలను కించపరిచే ఆలోచన గానీ మాకు అస్సలు లేదని అన్నారు. అందుకని వెంటనే ఈవా ఐవీఎఫ్ ఆసుపత్రి వర్గాలను సంప్రదించానని, సినిమా ఇండస్ట్రీ పట్ల మాకు గౌరవం ఉంది. మమ్మల్ని హర్ట్‌చేసే విధంగా ఉందని అందుకని ఇలా చేశాం అని చెప్పారన్నారు. ఈవా పేరు తీసేస్తామని నేనుచెబితే.. అపుడు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు తెలిపారని అన్నారు. పాజిటివ్ స్పందన వచ్చిందన్నారు. అందుకు గానూ ఈవా ఐవీఎఫ్ యాజమాన్యానికి, ఆసుపత్రి వర్గాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. సినిమాలోఈవా అనే దాన్ని తొల గించామని భవిష్యత్తులో యశోద సినిమాలో ఎక్కడా ఈవా పేరు కన్పించదని అన్నారు. అయితేథియేటర్లలో సినిమా నడుస్తోందని, థియేటర్లలో పేరు మార్చాలంటే సెన్సార్ జరగాలని, ఆ తర్వాత కేడీఎంలు ఛేంజ్ చేయాలని, దానికి కొంత సమయం పడుతుందని ఈ విషయాన్ని ఆసుపత్రి వర్గాలకుచెప్పగా, వారుఅంగీకరించినట్లు తెలిపారు. ఇపుడు సమస్యకు పరిష్కారం లభించిందని, మేం ఇద్దరం హ్యాపీ అని అన్నారు. కార్యక్రమంలో ఈవా ఐవీఎఫ్ ఎండి మోహనరావు మాట్లాడుతూ, యశోద చిత్రంలో నిర్మాత చేసిన మార్పులతో సంతృప్తిగా ఉన్నామని అన్నారు. అలాగే కేసును ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపారు. ఇరువర్గాల అంగీకారంతో కేసు విత్‌డ్రా అయ్యిందన్నారు.

## చీరకట్టులో గోవా బ్యూటీ



అందాల భామ ఇలియానా.. ఈ గోవా బ్యూటీ తన హవా ఏమిద్ర తగ్గించటం లేదు. సినిమా ఆఫర్లు ఎలా ఉన్నా తన హాట్ ఫొటో షూట్స్‌తో అమ్మడు అదరగొట్టేస్తుంది. .ఇటీవల బీచ్‌సైడ్ బికినీ స్టిల్స్‌తో హంగామాచేసిన సంగతి తెలిసిందే. నిత్యం ఆమె ఇన్‌స్టాలో బికినీ ఫొటోషూట్‌లే కన్పిస్తూ బెంబేలెత్తిసు ంటాయనే విషయంతెలిసిందే. దీంతో దేశవ్యాప్తంగా ఆడియెన్స్‌కు మరీముఖ్యంగా కుర్రకారుకు కంటి మీదకునుకు లేకుండా చేసిందీ బ్యూటీ... తాజాగా శారీ లుక్‌తో అమ్మడు అభిమానులకు ఒకింత షాకిచ్చింది. ఇలియానా శారీ లుక్‌నుచూసిన వారు ఎన్నాళ్లకు అమ్మడు శారీలోకన్పించింది..అంటూ కామెంట్లు పెడుతున్నారు.

## తెలుగు నుంచి వస్తున్న మరో క్వాలిటీ మూవీ 'హిట్-2'

# తప్పకుండా హిట్ అవుతుంది: రాజమౌళి

అడివి శేష్ హీరోగానటించిన లేటెస్ట్ ఇన్వెస్టిగేషన్ క్రైమ్‌థ్రిల్లర్ హిట్2... ది సెకండ్ హౌస్.. నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమాపై శైలేష్ కొలను దర్శకత్వంలోప్రశాంతి త్రిపురనేని నిర్మాతగా రూపొందించిన చిత్రమిది.. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించింది. డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా తాజాగా ఈమూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. రాజమౌళి మాట్లాడుతూ, ఇన్ని రోజులు ఇంగ్లీష్‌లో మాట్లాడి మాట్లాడి చిరాకేసిందన్నారు. ఇపుడు తెలుగులో మాట్లాడుతుంటేచాలా హాయిగా ఉందన్నారు. హిట్ అనేది సినిమాలా కాకుండా ప్రాంఛైజీగా తయారు చేసిన నాని, ప్రశాంతి, శైలేష్‌లకు కంగ్రాట్స్ అన్నారు. అదంత ఈజీ కాదని, హిట్ సినిమా చేయొచ్చు కానీ, ప్రాంఛైజీ చాలా కష్టం అన్నారు. సాధారణంగా హీరోకో, దర్శకుడికో అభిమానులు ఉంటారని, కానీ ఓ ప్రాంఛైజీకి ఫ్యాన్స్ ఉండటం అనేది ఇండియాలోనే ఫస్ట్ఐటమ్ అని అనుకుంటున్నానని అన్నారు.. అలాంటి గొప్ప ప్రాంఛైజీ చేసినందుకు టీమ్‌కుఅ భినందనలు అన్నారు.. హిట్ 1లో విశ్వక్‌సేన్, హిట్ 2లో చేసిన అడివి శేష్ ఓ ఎనర్జీని తీసుకొచ్చారన్నారు. హిట్ 2 ట్రైలర్ చూశానని, చాలా చాలా బాగా నచ్చిందన్నారు. ట్రైలర్ చూస్తుంటేనే సినిమాలోని హత్యలను చేసే హంతకుడెవరు , వెంటనే సినిమాచూడాలనిపించిందన్నారు. అలాంటి ఎగ్జయిట్ మెంట్ కల్గించటమే థ్రిల్లర్ జోనర్ మూవీ స్టైల్ శైలేష్ అందులో కంప్లీట్‌గా సక్సెస్ అయ్యాడని అన్నారు. హిట్2 చాలా పెద్ద హిట్ అవుతుందన్నారు.. అందులో డౌట్ అక్కర్లేదని అన్నారు. హిట్3, హిట్4 హిట్5 వరుసగా వస్తాయని అన్నారు. అయితే ప్రతి సినిమా ఒకే సినిమాలో లో రావాలి అని, ఇది హిట్ సీజన్ కావాలన్నారు. అది జనాలకు అర్థం కావాలి అన్నారు. సేమ్ డేట్, సేమ్ వీక్ రావాలి అన్నారు. అందరూ చాలా బాగా చేశారన్నారు.



టెక్నికల్ వాల్యూస్ బాగున్నాయని అభినందించారు. తెలుగుసినిమా నుంచి వస్తున్న మరోక్వాలిటీ సినిమా అనానరు.. డిసెంబర్ 2న ఈచిత్రంతో థియటర్లలో కలుద్దాం అన్నారు. నాని మాట్లాడుతూ, హిట్ 2 సినిమా గురించిఇపుడు ఏమీ మాట్లాడనని, అందరూ అన్నీ విషయాలను చెప్పారని అన్నారు. డిసెంబర్ 2న రిలీజ్ అవుతుందన్నారు.ఈసినిమాపై అందరి ప్రేమ, గౌరవం ఎలా ఉందో చూసే ఉంటారన్నారు. అదే ప్రేమ, రెస్పెక్ట్‌తోహిట్ సినిమాను చేశామన్నారు.. ప్రపంచమంతా తిరిగిన రాజమౌళి గారు రాలేనని చెప్పొచ్చు.కానీ ఈవెంట్‌కు రావాలని అనగానే వచ్చారన్నారు. ఆయన సొంత బ్యానర్‌లా ఫీల్ అవుతారని అన్నారు..ఆయన ఈ వేడుకకు రావటం గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. శేష్ టెర్రిఫిక్ యాక్టర్ అని అన్నారు. అలంటియాక్టర్‌కు శైలేష్ లాంటి ఓ డైరెక్టర్ కలిసినపుడు ఎలా ఉంటుందోఅర్థంచేసుకోవచ్చు అన్నారు.. దీని తర్వాత హిట్ 3 నుంచి హిట్ 7 వరకు ఉంటుందన్నారు. హిట్7లో అందరినీ కలుపుతానని శైలేష్ ఇప్పటికే చెప్పేశాడని అన్నారు.. నేను నిర్మాతగా కంటే ఆడియెన్‌గా చాలా ఎగ్జయిట్ మెంట్‌తో వెయిట్ చేస్తున్నానని అన్నారు. శైలేష్ కొలను మాట్లాడుతూ, ఎక్కడో కూర్చొని ఓయూనివర్స్‌ను క్రియేట్ చేయాలని ఆలోచించానని, ఇపుడది నిజమైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో అడివి శేష్, హీరోయిన్ మీనాక్ష చౌదరి, చిత్ర నిర్మాత ప్రశాంతి త్రిపురనేని, ప్రొడ్యూసర్ శోభు యార్లగడ్డ, హిట్1లో హీరోగా నటించిన విశ్వక్‌సేన్, దర్శకుడు ప్రశాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

**హీరో విష్ణువిశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కిన ఫ్యామిలీ, స్పోర్ట్స్ డ్రామా మట్టి కుస్తీ. ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటించింది.. ఆర్‌టీ టీమ్ వర్క్స్, విష్ణు విశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మించిన చిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతోంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ ఐశ్వర్యలక్ష్మితో ఇంటర్వ్యూ విశేషాలు.**



# కెరీర్‌లోనే ఛాలెంజింగ్ పాత్ర

**మట్టికుస్తీ కథను ఎపుడు విన్నారు?**

మూడేళ్ల క్రితం కోవిడ్‌కు ముందే మట్టి కుస్తీ కథ విన్నాను.. నాకు చాలా నచ్చింది.. అయితే ఇందులో హీరోయిన పాత్ర చాలా సవాల్‌తో కూడుకున్నది. ఆపాత్రకు న్యాయం చేయలేనని అన్పించింది. ఇదే విషయం దర్శకుడికి చెప్పా.. తర్వాత కోవిడ్ వచ్చింది.. మూడేళ్ల తర్వాత స్క్రిప్ట్ మళ్లీ నా దగ్గరకే వచ్చింది.. ఈ గ్యాప్‌లో కొన్ని సినిమాలు చేయటం వలన కాన్ఫిడెన్స్ వచ్చింది.. దీంతో మట్టికుస్తీని చేయాలని నిర్ణయించుకున్నా..

**మీ పాత్ర అంత సవాల్‌గా అన్పించిన అంశాలేంటి?**

పాత్ర చాలా ఫిజికల్ వర్క్‌ను డిమాండ్ చేస్తుంది.. దానికి ఫిజికల్ ప్రిపరేషన్ కావాలి... ట్రైలర్‌లో స్టంట్స్ చూసి ఉంటారు.. ఎమోషనల్ సీన్స్ చేయటం నాకు ఇష్టమే.. కామెడీ అనేది నా వరకు చాలా కష్టం.. మొదటిసారి ఇందులో కామెడీని ప్రయత్నించా.. ఇదివరకు నేను చేసిన పాత్రల్లో కామెడీ లేదు.. మట్టి కుస్తీ.. నాకు ఓ సవాల్ .. ప్రేక్షకులు ఎలా తీసుకుంటారో తెలీదు.. దర్శకుడు నా పెర్ఫామెన్స్ పట్ల చాలా ఆనందంఆ ఉన్నారు.ప్రేక్షకులకు కూడ నచ్చుతుందనే నమ్మకం ఉంది..

**తెలుగుప్రేక్షకుల గురించి మీ అభిప్రాయం?**

తెలుగు ప్రేక్షకులు సినిమాను గొప్పగా ప్రేమిస్తారు.అందుకే తెలుగు చిత్ర పరిశ్రమ ఇండియాలోనే బిగ్గెస్ట్ ఇండస్ట్రీగాఎదిగింది.. టాలీవుడ్, ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీని రూల్ చేస్తోంది.. తెలుగు నుంచి వస్తున్న ప్రతి ప్రాజెక్టుకు గొప్ప ఆదరణ వస్తోంది.. చాలా పరిశ్రమలు తెలుగు ఇండస్ట్రీని ఫాలో అవ్వటం గమనించాను.. తెలుగుప్రేక్షకులకు సినిమా పట్ల ఉన్న అభిమానం , ప్రేమే దీనికి కారణం..

**రవితేజగారు ఈసినిమాకు ఒక నిర్మాత. ఆయన్ని కలిశారా?**

రవితేజగారు షూటింగ్‌కు రాలేదు.. విష్ణువిశాల్‌ని పూర్తిగా నమ్మి కావాల్సింది సమకూర్చి ఫైనల్ ప్రొడక్టును మాత్రమే చూపించమన్నారు..ఫైనల్ అవుట్‌పుట్‌ని చూసి చాలా హ్యాపీగా ఫీలయ్యారు.. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో రవితేజగారిని కలిశాను.


**ఎలాంటి సినిమాలు ఎంపిక చేసుకోవటానికి ఇష్టపడతారు?**

తమిళ్, తెలుగు, మలయాళీ ప్రేక్షకుల అభిమానం లభించింది.. సినిమాల ఎంపికలో నాకుఎలాంటి తొందరలేదు.. మంచి కథ, గుర్తుపెట్టుకునే పాత్రలు చేయాలనేది నా ప్రయత్నం.

# నాని గారితో కచ్చితంగా సినిమా తీయాలి..హిట్ ఇవ్వాలి: శైలేష్ కొలను

**హిట్ ది ఫస్ట్ కేస్.. అనే క్రైమ్ థ్రిల్లర్‌తో దర్శకుడిగా తెరంగేట్రం చేసి టైటిల్‌కు తగ్గట్టే హిట్ సాధించారు శైలేష్‌కొలను.. ఇపుడు ఆయన హిట్ యూనివర్స్‌ను రూపొందించారు.. అందులోభాగంగా హిట్ సినిమాకు ప్రాంఛైజీగా రూపొందించిన మరోచిత్రం హిట్ 2.మూవీ డిసెంబర్ 2 గ్రాండ్ లెవల్లో విడుదలవుతుంది.. ఈసందర్భంగా దర్శకుడు శైలేష్ కొలను ఇంటర్వ్యూ విశేషాలు ఆయన మాటల్లోనే...**

హిట్ ఫస్ట్ పార్ట్‌లోని విశ్వక్‌సేన్ రుద్రరాజుకథ కూడ ఉంది.. కానీకొత్తగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఇలా ప్రాంఛైజీ ప్లాన్‌చేశామన్నారు.. కథను బట్టే క్యారెక్టర్లను ఎంచుకుంటాను.. సెకండ కేస్ కథ క్లైమాక్స్ టైం శేష్ అయితే బాగుంటుందని అనుకున్నాను.. శేష్‌కు కథ చెప్పిన తర్వాత నచ్చింది.. ఆయన ఓకే చెపాపడు. ఓ ఆఫీసర్‌గా పరెక్ట్ సెట్ అవుతాడు..ఇందులో కాస్త వెటకారం కూడజోడించాను.. శేష్‌ను కొత్తగా చూపించొద్దు అని అనుకున్నాను.. ముందుగా ఈ ప్రాంఛైజీని కొత్తలా ప్లాన్‌చేశాం.. ఒక్కో ఆఫీసర్‌ను పరిచయం చేయటం, ఆయన స్టోరీని చెప్పాలని అనుకున్నాను.. కానీ ఇపుడు ఒక్కో ఆఫీసర్‌ను పరిచయం చేస్తూ... చివరకు అందరూ ఆఫీసర్లను కలిపేద్దామని ఫిక్స్ అయ్యాను.. అవెంజర్స్‌లా రాసుకుంటే బాగుంటుందని అనుకున్నాను.. ఇదే విశ్వక్‌సేన్‌కు చెప్పాను.. ఓకే అన్నారడు. ముమ్ముందు విశ్వక్ కూడ కన్పిస్తాడు. హిట్ 2 లో చాలా ట్విస్టులుంటాయి..



ట్రైలర్ ఎంత బాగా కట్ చేస్తే సినిమా మీద అంత బజ్ ఏర్పడుతుంది. ట్రైలర్‌లో ఆ ట్విస్టులు చెప్పటం వల్ల సినిమాకు ఏమీ ఇబ్బంది ఉండదని పించింది.. హిట్‌ఫస్ట్ కేస్ సమయంలో దిశ జరిగింది.. సెకండ్‌కేస్ సమయం లో మళ్లీ ఇలాంటి (శ్రద్ధావాకర్) ఓ ఘటన జరిగింది.. అలాంటి క్రిమినల్స్ సమాజంలో ఉన్నారు. వారి పట్ల మనం అప్రమత్తంగా ఉండాలనే ఆలోచన జనాలకు వచ్చినా నాకు సంతోషమే.. హిట్ సీజన్ క్రియేట్‌చేయమని రాజమౌళిగారు ఇచ్చిన సలహా మాకు కూడ నచ్చింది.. కానీ ప్రతీ ఏడాది ఇక హిట్ సినిమానే తీయాల్సి వస్తుంది.. క్రైమ్ స్టోరీలుచేసినా కూడ ఆసినిమాకోసం నేను చేసే రీసెర్చ్ కొత్తగా ఉంటుంది.. పోలీసు వాళ్లు ఒక్క బుల్లెట్ కాల్చినా కూడ లెక్క చెప్పాల్సి ఉంటుది. అందుకే నా సినిమాలో హీరోల చేతిలో గన్స్ ఉన్నా కూడ ఎక్కువగా కాల్చరు.నాని గారిని కన్విన్స్ చేయటం నాకు పెద్ద కష్టంగా అన్పించలేదు. సినిమా గురించి మా ఆలోచనలు ఒకేలా ఉంటాయి.. ఇద్దరం సింక్‌లోఉంటా.. కానీ శేష్‌ను మాత్రం చాలా కన్విన్స్‌చేయాల్సి వచ్చింది.. కథ చెప్పినపుడు ఎన్నో ప్రశ్నలు అడిగారు. ఐదారు సిట్టింగ్స్ వేశాం.. ఆ తర్వాతే శేష్ ఓకే చెప్పాడు.. క్రిమినల్స్ ఎందకు ఇలా మారతారు? అనే చర్చ ఈసినిమాలోఉంటుంది. ఇది కరెక్ట్ ..ఇది తప్పు అని మాత్రం నేనుచెప్ప లేదు.. ఆడియెన్సే ఆ సీన్‌లోని తప్పేంటి? రైట్ ఏంటి? అన్నది తెలుసుకుంటారు. క్లైమాక్స్‌లో కొత్త శేష్‌నుచూస్తారు. ఎంతోకసిగా చేశారు.కథపరంగా శేష్ నాకు ఎలాంటి సలహాలు అయితే ఇవ్వలేదు.. కానీ ఎందుకు? అనే ప్రశ్న వేసేశాడు.. దాంతో సమాధానాల కోసం నేను వెతుక్కునేవాడిని.. కోడి బుర్ర అనేది నా ఊత పదం.. అదే డైలాగ్‌ను ఇందులోపెట్టాం.. అది హీరో కావాలని అన్నాడా? ఎందుకు అన్నాడు ? అనే విషయంసినిమాచూస్తేతెలుస్తుంది. లవ్‌స్టోరీ కూడ కావాలని పెట్టింది కాదు.. ఒకేసును పోలీసు ఆఫీసర్ టేకప్ చేస్తే ఆయన పర్సనల్ లైఫ్‌లో ఎలాంటి పరిస్థితులు ఏర్పడతాయి? అనేది కూడ చూపించాం. థ్రిల్లర్ జానర్ అయినా కూడ ఫ్యామిలీ అంతా కనెక్ట్ అయ్యేలా కథను రెడీ చేశాను. ముందుగా నేను నానిగారికే కథ చెప్పాను.. ఆయనతోనే సినిమా తీయాలని అనుకున్నాను.. కానీ ఆయన మాత్రం నిర్మిస్తాను అన్నారు.. కానీ ఆయనతో ఒక సినిమా చేయాలి.. కచ్చితంగా ఆయనకు హిట్ ఇవ్వాలి. మూడో పార్ట్ కోసం పెద్దగా ప్లాన్ చేస్తున్నాం.. త్వరలోనేచెబుతా. వేరే కథలుకూడ రెడీగా ఉన్నాయి. డిఫరెంట్ జానర్స్ కథలున్నాయి.. బౌండ్ స్క్రిప్టులు కూడ ఉన్నాయి.. డిసెంబర్ 2 తర్వాత నెక్స్ట్ ప్రాజెక్టు ఏంటోచెబతాను.

**టాలెంటెడ్ వెర్సటైల్ యాక్టర్ యంగ్‌హీరో సత్యదేవ్, మిల్కీ బ్యూటీ తమన్నా, కావ్యశెట్టి , మేఘా ఆకాష్, ప్రియదర్శి, సుహాసిని తదితరులు నటించిన సినిమా 'గుర్తుందా శీతాకాలం'.. కన్నడ దర్శకుడు, నటుడు నాగశేఖర్ తెలుగుకు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని వేదాక్షర ఫిల్మ్స్, నాగశేఖర్ మూవీస్, మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నిర్మాతలు చింతపల్లి రామారావు, భావనరవి, నాగశేఖర్‌లు సంయుక్తంగా నిర్మించారు.. ఈసినిమాను చినబాబు, ఎం.సుబ్బారెడ్డి సమర్పించగా, కాలభైరవ సంగీతం అందిస్తున్నారు.**

**అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని డిసెంబర్ 9న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలచేస్తున్న సందర్భంగా ఈచిత్రంలో సెకండ్ లీడ్‌రోల్‌లో హీరోయిన్‌గా నటించిన కావ్య శెట్టి మీడియాతో మాట్లాడారు.**

# 'మనందరి లవ్‌స్టోరీస్ గుర్తొస్తాయి:

మాది కన్నడ,. ఇప్పటి వరకు నేను ఎక్కువగా కన్నడ సినిమాలు చేశాను. రీసెంట్‌గా కన్నడలో నేను నటించినలవ్ మాక్టైట్ సినిమా నాకు మంచి పేరు తీసుకొచ్చింది. తెలుగు ఆడియెన్స్‌కుకూడ ఈసినిమా నచ్చింది. అలాగే మలయాళంలో ఒకటి, తమిళంలో3 సినిమాలు చేశాను. అయితే తెలుగులో మాత్రం నాకిది మొదటి చిత్రం.. మనకు స్కూల్ నుండి వింటర్ సీజన్ ఉన్నట్టే చాలా నాచురల్‌గా మూడు లవ్‌స్టోరీస్ (త్రీ ఏజ్ గ్రూప్స్) కలిపిన ఒక మంచి లవ్‌స్టోరీనే ఈచిత్రం.. ఇందులోముగ్గురు హీరోయిన్లు ఉన్నా కూడ ఇందులో ఉండే లవ్‌స్టోరీస్ ఏదోనార్మల్‌గా ఉండవు.. మీ హార్ట్‌ని టచ్‌చేసేలా ఉంటాయి.. ఇందులో నేను కాలేజ్ గర్ల్‌గా అమ్ములు పాత్రలో నవ్విస్తాను.. కాలేజ్ నేపథ్యంలో సాగే నా పాత్ర మాత్రం ప్రేక్షకులకు చాలా ఎంజాయ్‌మెంట్ ఇస్తుంది.. ఆ తర్వాత తమన్నాతోఎమోషనల్ , ఆ తర్వాత ఏజ్ గ్రూప్‌మోర్ ఫన్ ఇందులో ఉంటుంది.. నేను డీ గ్లామర్ పాత్రలో ఒక సినిమా చేశాను కానీ నాకు గ్లామర్‌రోల్స్ అంటేనే ఎక్కువ ఇష్టం.. అయితే గుర్తుందా శీతాకాలం మాత్రం నా కెరీర్‌కి చాలా ఇంపార్టెంట్ చిత్రంగా నిలుస్తుందని భావిస్తున్నాను.. ఈసినిమా విడుదలకోసంచాలా ఎక్సయిటింగ్‌గా ఉన్నాను. అలాగే ఇపుడు తెలుగులో విడుదల అవుతున్న ఈసినిమా నాకు పర్ఫెక్ట్ లాంచ్ అనుకుంటున్నాను.. నా కోస్టార్ సత్యదేవ్‌గారు చాలా హార్డ్‌వర్కర్.. ఈసినిమాలో నాకున్న డైలాగ్స్‌కుఎక్కువగా తనే హెల్ప్ చేశారు.. తనతోనటించటం చాలా హ్యాపీగాఉంది.. అయితే తమన్నాతోనాకు ఎటువంటి సీన్స్‌లేవు.. కానీ ప్రియదర్శితో సీన్స్ ఉన్నాయి.. కాలభైవర సంగీతం అద్భుతంగా ఉంటుంది..ఇందులోనాకురెండు సాంగ్స్ ఉంటాయి. కోవిడ్‌కారణంగా ఈసినిమా డిలే అయినా నిర్మాతలు రామారావు చింతపల్లి, భావన రవి, నాగశేఖర్, వాటలన్నింటినీ తట్టుకుని నిలబడ్డారు. నాకుకూడ ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. ఈసినిమా ఎక్కువగా హైదరాబాద్, బెంగళూరుల్లో మంచి మంచి లొకేషన్స్‌లో షూట్ చేశారు. యూత్‌కు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమాలో నటించేఅవకాశం కల్పించిన దర్శక,నిర్మాతలకు ధన్యవాదాలు.. కమర్షియల్‌గా ఈచిత్రం పెద్దవిజయం సాధిస్తుందని నమ్ముతున్నా.. ఈసినిమా తర్వాత నెక్స్ట్ మూడు కన్నడ సినిమాలు, అమెజాన్‌లో ఒక వెబ్‌సిరీస్ ఉంది. ఇంకా కొన్ని లైనప్‌లో ఉన్నాయి. ఈ డిసెంబర్9న శీతాకాలంలో వస్తున్న మా 'గుర్తుందా శీతాకాలం' సినిమాను థియేటర్లలోచూడండి ..మీ గుండెల్లో నిలిచిపోతుంది.



# మిసెస్ ఆసియా యూఎస్ఏగా విశాఖ మహిళ




అమెరికాలోని కాలిఫోర్నియాలో ఈ నెల 19న జరిగిన మిసెస్ ఆసియా యూఎస్ఎ 2023 పోటీల్లో విశాఖపట్టణానికి చెందిన అల్లూరి సరోజ విజేతగా నిలిచి కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. ఫలతంగా ఈ టైటిల్ గెలుచుకున్న దక్షిణాదికి చెందిన తొలి భారత మహిళగా రికార్డులకెక్కింది. అలాగే, 'మిసెస్ ఆసియా' టైటిల్‌తోపాటు 'మిసెస్ పాప్యులారిటీ', 'పీపుల్స్ ఛాయిస్' అవార్డులు కూడా అందుకున్నారు. అమెరికాలో ఐటి ఉద్యోగం చేస్తున్న సరోజ.. భర్త, ఏడేళ్ల కుమారుడు, రెండేళ్ల కుమార్తెతో కలిసి లాస్‌ఏంజెలెస్‌లో నివసిస్తున్నారు. ఫ్యాషన్ డిజైనర్ అయిన సరోజ మంచి డ్యాన్సర్ కూడా, డాక్టర్ జిఆర్ అంబేద్కర్ జిల్లా సఖినేటిపల్లికి చెందిన సరోజ తల్లిదండ్రులు రాంబాబు, పార్వతి ఉద్యోగరీత్యా విశాఖలో స్థిరపడ్డారు. ❑

# మరుగుజ్జు బిడ్డ అమ్మకు ఇచ్చిన కానుక..

వైకల్యం ఆమెని కుదురుగా కూర్చోనిచ్చేది కాదు. మరుగుజ్జు రూపం. ఏ పనైనా పడుకొనే చేయాల్సిన దయనీయత. అలాంటి అమ్మాయిని పసిబిడ్డగానే భావించి కాలేజీ వరకూ మోసుకెళ్లిన ఆ అమ్మకు ఆ బిడ్డ ఇచ్చిన కానుకేంటో తెలుసా! యూజిసినెట్‌లో 99.31 శాతం మార్కులు ఇంతకంటే ఆ అమ్మకు ఏం కావాలి?



**నేను కడుపులో పడగానే..** భూమ్మీదకు ఎప్పుడెప్పుడు వస్తానా? బుజ్జి బుజ్జి అడుగులు వేస్తూ ఎప్పుడు సందడి చేస్తానా అని అమ్మ ఎంతగానో ఎదురు చూసిందట. అయితే పుట్టాక చూసి అమ్మ ఎంత కుమిలిపోయిందో నాకే తెలుసు. ఆ బాధను కొంతైనా తగ్గించాలంటే నేను ఉన్నతంగా స్థిరపడాలనుకున్నా' అంటోంది పియాషా. అందుకే ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకుని బోధనా వృత్తిలో స్థిరపడటానికి బాటలు వేసుకుంటోంది. ఆ ప్రయత్నంలోనే 'యూజిసి నెట్' రాసింది. 99.31 శాతం స్కోరుతో శభాష్ అనిపించింది.


**వదిలించుకోమన్నారు...** పియాషా వాళ్ల నాన్న ఉత్తమ్ మహల్దార్ కోల్‌కతాలో పోలీసు. తల్లి సుప్రియా. తను గర్భంలో ఉన్నప్పుడే 'ఫోకో మెలియా' అనే వ్యాధి బారిన పడింది. దాంతో చేతులూ, కాళ్లూ, మరుగుజ్జు ఆకృతిలో ఉండిపోయాయి. నడవడం కాదు కదా, ఏ సాయమూ లేకుండా పట్టుమని ఒక్క నిమిషమూ కూర్చోలేదు. దాంతో అమ్మే అన్నీ తానయ్యింది. చాలామంది ఆ పసిబిడ్డని వదిలించుకోమంటూ సలహాలు ఇచ్చారు. అయినా సరే. అమ్మ మనసు మారలేదు. ఆ తండ్రీ బరువనుకుని వదిలేయాలనుకోలేదు.

**వీపున మోస్తూ...** పియాషాకి చిన్నప్పటి నుంచీ జ్ఞాపకశక్తి ఎక్కువ. తమ్ముడు చదువుతుంటే.. విని ఇట్టే గుర్తు పెట్టుకునేది. అది గమనించారు అమ్మా నాన్న. అయితే బళ్లో చేర్పించడానికి భయపడ్డారు. ఆమె తపనని చూసి ఎంత తిరిగినా, ఏ బడిలోనూ చేర్చుకలేదు. చివరికి ఓ ప్రభుత్వ పాఠశాల హెడ్‌మాస్టారు పెద్ద మనసు చేసుకున్నారు. అదే పియాషా జీవితాన్ని మలుపు తిప్పింది. రోజూ అమ్మ సుప్రియ తనని వీపున మోస్తూ బడికి తీసెకెళ్లి, తీసుకొచ్చేది. అక్కడ తను బెంచీ మీద పడుకునే పాఠాలు వినేది. పరీక్షలు రాసేటప్పుడూ ఇలానే. సైన్స్ చదవాలన్నది పియాషా కల. కానీ ప్రాక్టికల్స్, ల్యాబొరేటరీల్లో ఇబ్బందని ఆర్ట్స్‌లో చేరింది. ఎంత కష్టమైనా ఏ రోజూ కాలేజీ మానలేదు. ఇంటర్ రెండో ఏడాదిలో తరగతి గది మొదటి అంతస్థులోకి మారింది. తనని మోసుకెళ్లడానికి అమ్మ పడే ఇబ్బంది గమనించి.. ఇంట్లోనే చదువు కుంది. 75 శాతం మార్కుల తో పాసయింది. సహాయ కుడి సాయం తీసుకునే అవకాశం ఉన్నా పరీక్షలన్నీ సొంతగానే రాసింది అలాగే డిగ్రీ,కల్యాణీ యూనివర్సిటీ లో ఎమ్మే చదివింది. ఇప్పుడు పిహెచ్‌డి చేయనుంది. ఇన్ని అడ్డంకుల్నీ చిరునవ్వుతో అధిగమించిన ఆమె కన్నా స్ఫూర్తి ప్రదాత ఎవరుంటారు? ❑



# చలిలో బుజ్జాయి చర్మం జాగ్రత్త..

చలి గాలులు పెరుగుతున్నాయి. వీటితో పాపాయి చర్మం పొడారే ప్రమాదం ఉంది. దీంతో దురద, పగుళ్ల వంటి పలు చర్మ సమస్యలు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తాయి. ఈ చలి కాలంలో పాపాయి సున్నితమైన చర్మాన్ని సంరక్షించాలంటే ఏం చేయాలో చెబుతున్నారు



**నిపుణులు..** ఏడాదిలోపు పాపాయి చర్మం మృదువుగా, సున్నితంగా ఉంటుంది. అందుకే చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. గోరు వెచ్చని నీటితోనే స్నానం చేయించాలి. అరగంట ముందు గోరువెచ్చని కొబ్బరినూనెను ఒళ్లంతా రాసి మృదువుగా మర్దనా చేయాలి. దీంతో రక్తప్రసరణ మెరుగ్గా జరిగి, చర్మాన్ని తేమగా మారుస్తుంది. లేదంటే చలిగాలులకు పాపాయి చర్మం త్వరగా పొడిబారి దురద మొదలవుతుంది.

**తేమగా...** చలికాలంలో సబ్బుతో బుజ్జాయిని స్నానం చేయించకూడదు. సహజపదార్థాలైన పెసరపిండిలో కొన్ని చుక్కల నీటిని కలిపి పేస్టులా చేసి ఒంటికి రాయాలి. చేతులను తడిచేసుకొని మృదువుగా ఒంటినంతా మర్దనా చేసి స్నానం చేయిస్తే చాలు. చర్మ కణాల్లోని మురికి దూరమై, శుభ్రపడి తేమగానూ ఉంటుంది. మెత్తని కాటన్ వస్త్రంతో తుడిచి, అరచేతిలోకి నాలుగుచుక్కల బాదంనూనె తీసుకొని పాపాయి ఒంటికంతా మృదువుగా రాయాలి. ఇది మంచి మాయిశ్చరైజర్‌లా పనిచేసి పొడారడాన్ని తగ్గిస్తుంది.

**ఓట్‌మీల్‌తో...** కప్పు ఓట్స్‌ను మిక్సీలో వేసి మెత్తని పొడిగా చేసి జల్లించి నీటిని కలిపి పేస్టులా చేయాలి. చిన్న టబ్‌లో గోరువెచ్చని నీటిని నింపి అందులో ముందుగా చేసి ఉంచిన ఓట్స్ ముద్దను నీటిలో కలపాలి. ఆ తర్వాత ఈ నీటిలో బుజ్జాయిని కూర్చోబెట్టి మృదువుగా రుద్దాలి. మరోసారి గోరువెచ్చని నీటితో స్నానం చేయిస్తే, చర్మం తేమగా, మృదువుగా మారుతుంది.

**మాయిశ్చరైజర్‌తో..** స్నానం తర్వాత రాసే మాయిశ్చరైజర్‌ని ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. దీనివల్ల రసాయనాల బాధ తప్పుతుంది. కప్పు చొప్పున ద్రాక్ష గింజల నూనె, బాదం, ఆలివ్ ఆయిల్‌ను గిన్నెలోకి తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమానికి రెండు లేదా మూడు విటమిన్ ఈ గుళికలు కట్ చేసి వేసి మరోసారి కలిపి పొడి గాజుసీసాలో నింపాలి. ఇది రెండు వారాల పాటు నిల్వ ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఈ మాయిశ్చరైజర్‌తో పాపాయి చర్మానికి అవసరమైన పోషకాలు అందుతాయి. స్నానం తర్వాత మృదువుగా ఈ నూనెతో మర్దనా చేస్తే చాలు. చర్మం పొడిబారదు. ❑

## చెలి చిట్కా

గట్టిపడిన బూట్‌పాలిష్‌కు కొద్దిగా టర్పంటైన్ చేరిస్తే చాలు.. మళ్లీ సులువుగా వాడుకోవచ్చు.



# అందాన్ని పెంచే నూనెలు ..



పెంపొందించుకోవడానికి మనం రకరకాల ప్రయత్నాలు చేస్తుంటాం. ఇంట్లో పాటించే చిట్కాలతో పాటు పార్లర్‌లో ఫేషియల్స్, క్లెన్సింగ్, బ్లీచింగ్.. వంటివి చేయించుకుంటాం. కానీ మీరెప్పుడైనా సహజసిద్ధమైన నూనెల్ని ఉపయోగించారా? ఎందుకంటే ఇవి చర్మానికి పోషణ నందించి లోలోపలి నుంచి చర్మానికి మెరుపును అందిస్తాయి. తద్వారా చర్మం మరింత ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ఇంతకీ అందాన్ని సంరక్షించే న్యాచురల్ ఆయిల్స్ ఏంటి? వాటివల్ల కలిగే ప్రయోజనాలేంటి తెలుసుకుందాం.



**రోజ్ అయిల్...** పొడి చర్మం, సున్నితమైన చర్మం కలిగిన వారికి రోజ్ ఆయిల్ బాగా నప్పుతుంది. కొంతమందికి చిన్న వయసులోనే చర్మం ముడతలు పడిపోతూ ఉంటుంది. ఇలా జరగడానికి చర్మ కణాలు దెబ్బతినడం కూడా కారణం కావచ్చు. రోజ్ ఆయిల్‌లోని యాస్ట్రింజెంట్ గుణాలు దెబ్బతిన్న చర్మ కణాలను రిపేర్ చేస్తాయి. అలాగే ఈ నూనెలో ఉన్న యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఫ్రీరాడికల్స్‌ని తొలగించి చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి. ఫలితంగా చర్మం ఎప్పుడూ యవ్వనంగా కనిపిస్తుంది.



**చందనం నూనె...** చందనం నూనెతో ముఖంపై ఏర్పడిన ముడతలు, గీతలను తొలగించుకోవచ్చు. అలాగే చందనంలో ఉన్న పోషకాలు చర్మాన్ని మృదువుగా మారుస్తాయి. దీన్ని కేవలం చర్మానికే కాకుండా జుట్టుకి కూడా రాసుకోవచ్చు. ఫలితంగా వెంట్రుకలు మృదువుగా మారడంతో పాటు నల్లగా నిగనిగలాడతాయి.

**యూకలిప్టస్ నూనె....** అందం విషయంలో దాదాపు మహిళలందరూ ఎదుర్కొనే సమస్య మొటిమలు. వీటిని తగ్గిచడంలో యూకలిప్టస్ నూనె ప్రభావవంతంగా పనిచేస్తుంది. దీనిలో ఉన్న యాంటీ బ్యాక్టీరియల్ గుణాల కారణంగా చర్మానికి బ్యాక్టీరియా వల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా కాపాడుతుంది.

**క్యారట్ సీడ్ నూనె...** క్యారట్ సీడ్ నూనెలో ఉన్న కెరోటినాయిడ్స్ ఎండ ప్రభావానికి గురైన చర్మాన్ని తిరిగి మామూలు స్థితికి తీసుకొస్తాయి. అలాగే దీనిలో ఉండే డీటాక్సిఫికేషన్ గుణాల వల్ల మొటిమలు తగ్గుముఖం పట్టడంతో పాటు ఎగ్జిమా, సొరయాసిస్ లాంటి చర్మ వ్యాధుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.

**అవకాడో నూనె....** అవకాడో నూనెలో విటమిన్లు 'ఎ, ఇ' ఉంటాయి. ఇవి చర్మానికి పోషణనిచ్చి ఛాయ పెరిగేలా చేస్తాయి. అలాగే ఈ నూనెలోని పోషకాలు శరీరంలో కొలాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఫలితంగా చర్మం ఎప్పుడూ యవ్వనంగా కనిపిస్తుంది. అలాగే ఈ నూనెతో మర్దన చేసుకోవడం వల్ల వయసు ప్రభావం చర్మంపై పడకుండా జాగ్రత్తపడచ్చు. ❑



# కెరీర్‌లో బ్రేక్ తీసుకున్నారా?

ఈ రోజుల్లో చాలామంది మహిళలు మూసధోరణులు, గ్లాస్ సీలింగ్స్ని బద్దలుకొడుతూ తమదైన ప్రతిభతో ముందుకు వెళుతున్నారు. అయితే వివిధ కారణాల వల్ల మధ్యలోనే ఉద్యోగాన్ని వీడుతున్నవారు కూడా ఉంటున్నారు. ఓ సర్వేలో ప్రతి 10 మందిలో ఏడుగురు మహిళలు ఉద్యోగం వీడుతున్నారని వెల్లడైంది. దీనికి పని వేళలు అనుకూలంగా లేకపోవడంతో పాటు ప్రసవానంతరం విరామం తీసుకోవడం వంటి కారణాలూ ఉంటున్నాయి. ఇలాంటి వారు ఫ్రీ లాన్సింగ్, వర్క్ ఫ్రం హోమ్ ద్వారా ఇంటి దగ్గరే పనిచేసుకోవచ్చని అంటున్నారు నిపుణులు. అలాంటి అనువైన కొన్ని ఉద్యోగాల గురించి తెలుసుకుందాం..

**వర్చువల్ అసిస్టెంట్..** తల్లైన తర్వాత పిల్లల బాధ్యతలను చూసుకునే క్రమంలో ఆఫీస్‌కు వెళ్లే అవకాశం తక్కువగా ఉంటుంది. ఇలాంటివారు తిరిగి కెరీర్ ప్రారంభించడానికి ఇంటి దగ్గరే ఉండి చేసే ఉద్యోగాలు ఎంతో ఉపయోగపడతాయి. ఇందులో వర్చువల్ అసిస్టెంట్ ఒకటి. దీనిని పూర్తిగా ఇంటి దగ్గరే ఉండి చేసుకోవచ్చు. వర్చువల్ అసిస్టెంట్ వ్యక్తిగతంగా లేదా బృందాలకు అడ్మినిస్ట్రేటివ్ సహాయాన్ని అందిస్తుంటారు. ఈ-మెయిల్స్ పంపడం, సోషల్ మీడియా ఖాతాలు నిర్వహించడం, వివిధ కార్యక్రమాలు, పర్యటనలకు సంబంధించిన వివరాలను షెడ్యూల్ చేయడం వంటివి ఇందులో భాగంగా ఉంటాయి. కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఉన్నవారికి ఈ ఉద్యోగం సరైన ఎంపిక. దీనిని పార్ట్‌టైమ్ లేదా ఫుల్‌టైమ్‌గానూ చేయచ్చు.



**గ్రాఫిక్ డిజైనర్...** గ్రాఫిక్ డిజైనింగ్‌లో మంచి ఉపాధి అవకాశాలున్నాయి. గ్రాఫిక్ డిజైనింగ్ సాఫ్ట్‌వేర్‌లపై అవగాహన ఉండి, సృజనాత్మకంగా ఆలోచించే వారికి ఇది మంచి అవకాశంగా మారుతుంది. గ్రాఫిక్ డిజైనర్లు వినియోగదారులను ఆకర్షించే లోగోలు, బ్రోచర్లు, బ్యానర్లను డిజైన్ చేస్తుంటారు. అలాగే వివిధ వెబ్‌సైట్లకు డిజైనింగ్ సపోర్ట్ కూడా ఇస్తుంటారు. ఈ నైపుణ్యాలు ఉన్నవారు ఇంటి దగ్గరే ఉండి ఫ్రీ లాన్సింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. అనువైన పనివేళలు కావాలనుకునేవారు దీనిని ఎంచుకోవచ్చు. ❑

# పొట్ట తగ్గించేస్తాయ్!

బరువున్న వాళ్లకే కాదు.. సన్నగా ఉన్న అమ్మాయిలకూ పొట్ట దగ్గర కొవ్వు పెద్ద



సమస్యే! చీర, జీన్స్ ఏది వేసుకున్నా ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. పని, మారుతున్న జీవన శైలీ ఇందుకు కారణమే. తగ్గించుకోవాలా.. ఇవి సాయపడతాయి.

**మెంతులు ..** జీర్ణప్రక్రియను మెరుగుపరచడంతోపాటు బరువును తగ్గించడంలోనూ సాయపడతాయి. వీటిలో ఉండే గ్యాలక్టోమనన్ ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగించి, త్వరగా ఆకలవ్వకుండా చేస్తుంది. మెటబాలిజమ్‌ను మెరుగుపరచి పొట్టతోపాటు ఇతర అవయవాల్లోని అదనపు కొవ్వు తగ్గేలా చేస్తాయి. వీటిని రోజూ ఆహారంలో చేర్చుకుంటే సరి.

**జాజికాయ..** వంటకాల రుచిని పెంచడంలో సాయపడే ఈ సుగంధ ద్రవ్యంలో ఔషధ గుణాలెక్కువ. శరీరంలో పేరుకొన్న కొవ్వును తగ్గించడంతోపాటు సుఖ నిద్రనీ అందిస్తుంది. దీనిపొడిని ఆహారంగా లేదా నీటిలో కలిపి తాగినా ప్రయోజనకమే.

**దాల్చినచెక్క...** ఉదయాన్నే టీ, నీటితో కలిపి.. ఎలా తీసుకున్నా ఆరోగ్యదాయకమే. దీనిలోని యాంటీ



వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు చాలా జబ్బుల్ని దరి చేరనీయవు. యాంటీ ఆక్సిడెంట్లు మెటబాలిజమ్‌ను మెరుగుపరచి కొవ్వును తగ్గించడంలో సాయపడతాయి.

**సోంపు..** భోజనమయ్యాక కాస్త సోంపు తింటే గానీ చాలామందికి తృప్తిగా అనిపించదు. దీనిలో ఫైబర్, విటమిన్‌సి, ఐరన్, పొటిషియం ఉంటాయి. భోజనానికి అరగంట ముందు దీనితో చేసిన టీ లేదా సోంపును నేరుగా తీసుకున్నా ఆకలిని తగ్గిస్తుందట. తద్వారా కొవ్వు కరిగేలా చేస్తుంది. వృద్ధాప్య ఛాయల్ని, గుండె జబ్బుల్ని దూరంగా ఉంచుతాయి. ❑

# క్యాలీఫ్లవర్ సూప్‌తో ప్రయోజనాలెన్నో !

తేలికగా జీర్ణమయ్యే సూప్‌లను ఏ కాలంలోనైనా ఇష్టంగా లాగించేస్తుంటారు చాలామంది. చికెన్, మటన్.. వంటి వాటితో పాటు రకరకాల కూరాయలతో తయారుచేసే సూప్‌లు ఆరోగ్యానికి చాలా మంచివి. అలాంటి వాటిల్లో క్యాలీఫ్లవర్ సూప్ కూడా ఒకటి. ఫైబర్ పుష్కలంగా ఉండే దీనిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. పైగా దీని తయారీకి పెద్దగా శ్రమించాల్సిన అవసరం కూడా లేదు. మరి ఈ రుచికరమైన సూప్ తయారీ గురించి మనమూ తెలుసుకుందాం రండి..



**క్యాలీఫ్లవర్ సూప్...**

కావాల్సిన పదార్థాలు : క్యాలీఫ్లవర్ - 300 గ్రాములు, ఉల్లిపాయ- ఒకటి, వెల్లుల్లి - 10 నుంచి 12 రెబ్బలు

3. రెడ్ చిల్లీఫ్లేక్స్-అర టీస్పూన్, ఆలివ్ నూనె - 2 నుంచి 3 టేబుల్ స్పూన్లు, వెన్న-ఒక టేబుల్ స్పూన్, వెజిటబుల్ స్టాక్ 'కూరగాయలు ఉడికించిన నీరు) - 4 కప్పులు, ఛీజ్-పావు కప్పు, ఫ్రెష్ క్రీమ్-2 టేబుల్ స్పూన్లు, ఒరెగానో ఆకు, నల్ల మిరియాలు పొడి, ఉప్పు- రుచికి సరిపిడినంత.

**తయారీ విధానం :...** క్యాలీఫ్లవర్ ముక్కలు, ఉల్లిపాయ, వెల్లుల్లి, నల్ల మిరియాల పొడి, చిల్లీఫ్లేక్స్‌ను తీసుకోవాలి. వీటికి ఆలివ్ నూనెను కలిపి సుమారు 200 డిగ్రీల వద్ద 10-15 నిమిషాల పాటు వేయించాలి. వీటిని ఓ బౌల్‌లోకి మార్చుకోవాలి. అప్పుడు వెన్న, ఒరెగానో ఆకు, వెజిటబుల్ స్టాక్ కలిపి అయిదు నిమిషాల పాటు ఉడికించాలి. క్యాలీఫ్లవర్ ముక్కలు బాగా ఉడికిన తర్వాత ఎలక్ట్రిక్ బ్లెండర్ సహాయంతో మెల్లగా బ్లెండ్ చేయాలి. ఆ తర్వాత ఛీజ్, క్రీమ్ వేసి బాగా కలిసిపోయేవరక ఉడికించాలి. చివరగా సర్వింగ్ బౌల్‌లోకి సూప్ తీసుకుని ఆలివ్ నూనె, మిగిలిపోయిన క్రీమ్, వేయించిన క్యాలీఫ్లవర్ ముక్కలు, వెల్లుల్లి, చిల్లీఫ్లేక్స్‌తో గార్నిష్ చేస్తే, రుచికరమైన క్యాలీఫ్లవర్ సూప్ సిద్ధం.

**ఆరోగ్య ప్రయోజనాలు...** క్యాలీఫ్లవర్ సూప్‌ను ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆరోగ్య పరంగా ఎన్నో ప్రయోనాలున్నాయి.

- శరీరంలో చెడు కొవ్వును కరిగించే లక్షణాలు క్యాలీఫ్లవర్‌లో సహజంగా ఉంటాయి.
- ఇందులోని ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు మలబద్ధకం లాంటి జీర్ణ సంబంధ సమస్యలను దూరం చేస్తాయి.
- విటమిన్-బి, సి, కెలతో పాటు క్యాల్షియం, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం తదితర పోషకాలు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియా, యాంటీ వైరల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని కాపాడతాయి.
- ఇందులోని సల్ఫోరఫేన్ అనే యాంటీఆక్సిడెంట్ వివిధ రకాల క్యాన్సర్లు, గుండె జబ్బులను నివారిస్తుందని వివిధ అధ్యయనాల్లో తేలింది.
- దీనిలోని కొలీన్ మెదడు పనితీరుని మెరుగుపరచడంతో పాటు అల్జీమర్స్ లాంటి సమస్యలు రాకుండా రక్షణ కలిగిస్తుంది. ❑



## ఆధ్యాత్మికం


# మహామహిమాన్వితుడు



దేవతారాధనలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి ఆరాధన అత్యంత విశిష్టమైనది, శ్రేష్ఠమైనది. నిత్య జీవితంలో ఎదురయ్యే ఎన్నో విషమ సమస్యలు, అనారోగ్యాలు ఈ స్వామివారి ఆరాధనతో తీరిపోతాయని చెబుతారు. సుబ్రహ్మణ్యుడు షణ్ముఖుడు. అంటే ఆరు ముఖాలు కలిగినవారు. మార్గశిర షష్ఠి తిథినాడు ఆయన జన్మించాడు. కార్తికేయుడన్నా, కుమారస్వామి అన్నా, సుబ్రహ్మణేశ్వరుడు అనే పేర్లతో పిలవబడే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మహామహిమాన్వితుడు. ఒక చేత్తో మహాశక్తి, మరో చేతిలో ప్రకాశ వంతమైన వజ్రాయుధం, ఇంకొక చేతిని కటికపైన వుంచి, మరొక చేతిని అభయ హస్తంగా దర్శనమిస్తాడు సుబ్రహ్మణ్యేశ్వరుడు. స్వామి వారిని నియమాలతో కూడిన దీక్షతో, అచంచల ఆత్మ విశ్వాసంతో, ప్రగాఢమైన భక్తి ప్రపత్తులతో శరణు వేడిన ప్రతి భక్తుని హృదయంలో అనిర్వచనీయమైన ఆనందానుభూతిని కలిగిస్తాడు. సుబ్రహ్మణ్య షష్ఠినాడు ఆయన్ని పూజిస్తే, మనం తలపెట్టిన కార్యాలన్నీ నెరవేతాయని భక్తుల నమ్మకం, ముఖ్యంగా సర్వదోషాలన్నీ తొలగిపోతాయంటారు. సంతానం లేనివారికి సంతానం కలుగుతుందని, నేత్ర, కర్ణ, కంఠ వ్యాధులన్నీ తొలగిపోతాయని చెబుతారు. నవగ్రహాలతో అంగారకుడు అని పిలువబడి కుజుడికి అధిదేవత సుబ్రహ్మణ్యేశ్వరుడు, ఈ స్వామిని పూజిస్తే, కుజదోషాలు పోతాయని, అలాగే ఋణ బాధలు తీరిపోతాయని భక్తుల విశ్వాసం.

- కాయల నాగేంద్ర.

# బాంబు పేలుడుతో
# ఇంగ్లండ్ జట్టుకు భద్రత పెంపు


పాకిస్థాన్‌లోక్రికెట్ ఆడేందుకు ఏదేశం కూడా సిద్ధపడలేదు. ఇపు డిపుడే పాక్‌లోక్రికెట్ ఆడేందుకు ప్రపంచదేశాలు ముందుకొస్తున్నాయి. ఇంగ్లండ్ పాక్ టెస్టు సిరీస్ ప్రారంభానికి ముందు తెహ్రీక్ ఎ తాలిబన్ పాకిస్తాన్ సంస్థబాంబు పేల్చింది. గతజూన్‌లోప్రభుత్వం కుదుర్చుకున్న కాల్పులవిరమణ ఒప్పందం రద్దుచేసుకుంటున్నట్లుప్రకటించింది. దేశమంతటా దాడులుచేయాలని టిటిపి తన సభ్యులకు ఆదేశాలుజారీచేసింది. ఇంగ్లండ్‌జట్టు చేరుకున్న మరుసటి రోజే పాక్ తాలిబన్లు ఈ ప్రకటన చేయడం పిసిబిని కలవరపరుస్తోంది. పాకిస్థాన్ వ్యాప్తంగా ఇస్లాంను కఠినంగా అమలుచేయడమే లక్ష్యమని టిపిపి 2007లో ఆవిర్భవించింది.

**కరాచి:** సుదీర్ఘవిరామంతర్వాత పాకిస్థాన్‌లో ఇంగ్లండ్‌జట్టు టెస్టు క్రికెట్‌కు వచ్చింది. 2005లో పాక్‌గడ్డమీద టెస్టుసిరీస్ ఆడిన ఇంగ్లీష్ జట్టు మూడు టెస్టుల సిరీస్‌లో పాకిస్థాన్‌తో తలపడింది. రెండునెలలక్రితమే ఇంగ్లండ్‌జట్టు పాకిస్థాన్‌లో ఏడు టి20ల సిరీస్ ఆడింది. గత ఏడాదే ఇంగ్లండ్ జట్టు పాక్‌లో పర్యటించాలి. కానీ న్యూజిలాండ్ జట్టుభద్రతా కారణాలతో తొలి వన్డేకుముందే చివరినిమిషంలో తమ పర్యటనను రద్దుచేసుకోవడంతో ఇంగ్లండ్ కూడా రద్దుచేసుకుంది. ఇప్పటికే పాకిస్థాన్‌లో భద్రత అంతంతమాత్రంగానే ఉంది. పంజాబ్‌ప్రావిన్స్‌లోని వజీరాబాద్‌లో మాజీ ప్రధాని ఇమ్రాన్‌పై కాల్పులు జరపడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం కలిగిన సంగతి తెలిసిందే. 2008లో లాహోర్‌లోని గడాఫీ స్టేడియం సమీపంలో శ్రీలంక ఆటగాళ్ల వెళుతున్న బస్సుపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన తర్వాత వచ్చేనెల 1వ తేదీ రావల్పిండి వేదికగా టెస్టు ప్రారంభం అవుతుంది. తాలిబన్లు కాల్పులవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాలని చేసిన ప్రకటనతో ఇంగ్లండ్‌క్రికెటర్ల భద్రతను పాక్‌ప్రభుత్వం మరింత పటిష్టంచేసింది. ఇక జట్టుపరంగా పాక్‌లో బాబర్‌ఆజమ్, వమ్మద్‌రిజ్వాన్, సర్ఫరాజ్ అహ్మద్, అబ్దుల్లా షఫీక్, అబ్రార్ అహ్మద్, అజహర్‌అలీ, ఫహీమ్ అష్రాఫ్, హారీస్ రవూఫ్, ఇమామ్ ఉల్‌హక్, మహ్మద్ అలీ, మహ్మద్‌నవాజ్; మహ్మద్ వసీం జూనియర్, నసీమ్‌షా, నౌమన్ ఆలీ, సల్మాన్ ఆలీ ఆఘా, సౌద్ షకీల్ షాన్‌మసూద్, జహీద్ ముమ్మూద్‌లుంటారు. ఇక ఇంగ్లండ్ జట్టులో బెన్‌స్టోక్స్, జేమ్స్ ఆండర్సన్, హ్యారీబ్రూక్, జాక్‌క్రాలీ, బెన్‌డకెట్, బెన్‌ఫోక్స్, విల్‌జాక్స్, కీటన్ జెన్నింగ్స్, జాక్‌లీచ్, లియామ్ లివింగ్‌స్టోన్, జెమీ ఓవర్టన్, ఒలిపోప్, ఒలిరాబిన్‌సన్, జోరూట్ మార్క్‌వుడ్‌లుంటారు.

## ఫిఫా స్టేడియంలోకి దూసుకొచ్చిన నిరసనకారుడు



**దోహా:** ఇరాన్‌లో హిజబ్ వ్యతిరేకంగా మహిళల హక్కులకోసం జరుగుతున్న పోరాటం ఇప్పుడు ప్రపంచకప్‌టోర్నీకి తాకింది. సోమవారం పోర్చుగల్, ఉరుగ్వేమధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఒక వ్యక్తి మైదానంలోకి దూసుకొచ్చి ఇరాన్ ఆందోళనలు సహా పలు అంశాలపై నిరసన తెలిపాడు. మ్యాచ్‌రెండో అర్ధభాగంలో ఓవ్యక్తి మైదానంలోకి దూసుకొచ్చాడు. ఇరాన్ మహిళలను గౌరవించండి అని రాసి ఉన్న టీషర్ట్‌ధరించి రెయిన్‌బో రంగులజెండాపట్టుకుని దాదాపు 30 సెకన్లపాటు మైదానంలో పరుగెత్తాడు. ఆతడి టీషర్ట్ ముందుభాగంపై సేవ్ ఉక్రెయిన్ అని కూడా రాసి ఉంది. వెంటనే అప్రమత్తం అయిన భద్రతా సిబ్బంది వెంబడించి మైదానం వెలుపలికి తీసుకొచ్చారు. ప్రపంచకప్పుచుట్టూ ఏంజరుగుతుందో మాకు తెలుసు. ఇలాంటి ఘటనలు మామూలే. ఆ నిరసనకారుడి ఉద్దేశ్యాన్ని మేం అర్థంచేసుకున్నాం. మనందరం ఇరాన్, ఇరాన్‌మహిళలకు మద్దతుగా ఉన్నాం. ఇలాంటివి మరోసారి జరగవని ఆశిస్తున్నాం అని పోర్చుగల్ ఆటగాడు రూబెన్ అన్నాడు. మైదానంలో నిరసన చేపట్టిన వ్యక్తిని ఇటలీకి చెందిన మారియో ఫెర్రీగా గుర్తించారు. గతప్రపంచకప్‌టోర్నీల్లోకూడా ఆతడు అలాగే నిరసనలు చేసాడన్నారు. స్వలింగ సంపర్కం ఖతార్‌లో చట్టవిరుద్ధం. వారి హక్కులకోసం ఇలా రెయిన్‌బో జెండాతో ఈప్రపంచకప్‌లో నిరసనలు చేపట్టడం నిర్వాహకులకు తలనొప్పిగా మారింది.



## క్రికెట్ నాకెంతో ఇచ్చింది.. కొంతైనా తిరిగివ్వాలికదా!
### పాక్ వరద బాధితులకు బెన్‌స్టోక్స్ మ్యాచ్‌ఫీజు విరాళం

**లండన్:** ఇంగ్లండ్‌క్రికెట్‌జట్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ తన మంచి మనసును చాటుకున్నాడు. పాక్‌లో టెస్టుసిరీస్‌కు వచ్చిన ఈ బ్యాట్స్‌మాన్ తన మ్యాచ్‌ఫీజు మొత్తం పాక్ వరదబాధితులకు విరాళంగా ప్రకటించాడు. మూడు టెస్టుల సిరీస్‌లోభాగంగా తాను తీసుకోబోయే మ్యాచ్‌ఫీ మొత్తం వరదబాధితులకు ఇస్తున్నట్లు ట్వీట్‌చేసాడు. ఆట నాకు చాలా ఇచ్చింది. తిరిగి ఇవ్వాలికదా అంటూ తన మంచి తనం హుందా తనాన్ని చాటుకున్నాడు. 17 ఏళ్లతర్వాత పాక్‌లో ఓటెస్టుసిరీస్ ఆడేందుకు స్టోక్స్ నాయకత్వంలోని ఇంగ్లండ్‌జట్టు ఆగడ్డమీద అడుగుపెట్టింది. ఈసిరీస్‌కోసం మొదటిసారి పాకిస్థాన్‌కు రావడం గొప్పగా ఉంది. ఆటపై బాధ్యతతోపాటు అదనపు బాధ్యతకూడా ఉంది. తోటి ఆటగాళ్లు, మాకు ఆతిథ్యం ఇస్తున్న ఆటగాళ్ల బాధ్యతలను పంచుకోవడం మనల్ని మరింతప్రత్యేకంగా మారుస్తుందని బెన్‌స్టోక్స్ తనపోస్టులో వెల్లడించాడు. ఈ టెస్టుసీరిస్‌నుంచి నామ్యాచ్‌ఫీజుమొత్తం పాక్ వరదబాధితులకు విరాళంగా ఇస్తానని స్టోక్స్ ట్వీట్‌చేసాడు. మొదటి టెస్టు రావల్పిండిలో ఒకటవ తేదీ, రెండోటెస్టు ముల్తాన్‌లో డిసెంబరు తొమ్మిదినుంచి 13వరకూ మూడో టెస్ట్ కరాచిలో డిసెంబరు 17నుంచి 21వ తేదీవరకూ జరగనున్న సంగతి తెలిసిందే.

## బిసిసిఐ సెలక్టర్లకోసం 50 దరఖాస్తులు



**న్యూఢిల్లీ:** చేతన్‌శర్మ నేతృత్వంలోని సెలక్షన్‌కమిటీని బిసిసిఐ రద్దుచేసిన సంగతి తెలిసిందే. కొత్త సెలక్టర్లకోసం దరఖాస్తులను ఆహ్వానించగా 50 మందికిపైగా దరఖాస్తుచేసారు. వీరిని సిఎసి ఇంటర్వ్యూచేసి ఎంపికచేయనున్నది. దరఖాస్తు గడువు సోమవారం సాయంత్రం ఆరు గంటలతోముగిసింది. ఐదుపోస్టులకోసం 50మందికిపైగా దరఖాస్తు చేసారు. మాజీ లెఫ్ట్ ఆర్మ్‌స్పిన్నర్ మనిందర్‌సింగ్; మాజీ ఓపెనర్ శివ్‌సుందర్‌దాస్, వినోద్ కాంబ్లిలున్నారు. ఇక మాజీపేసర్ అజిత్ అగార్కర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అయ్యే ఛాన్స్ ఉంది. అయితే అగార్కర్ దరఖాస్తుచేసిందీ లేనిదీ తెలియలేదు. ముంబయి జోన్‌నుంచి కాంబ్లితోపాటు సీనియర్‌ముంబయి జట్టు ప్రస్తుత ఛైర్మన్ సలీల్ అంకోలా, మాజీ వికెట్‌కీపర్ సమీర్‌లు దరఖాస్తుచేసారు. 50 మందిలో మనిందర్‌సింగ్ 35 టెస్టులు, 59 వన్డేలు,ఎస్‌ఎస్‌దాస్ 21 టెస్టులు, నాలుగు వన్డేలు ఆడినట్లు అందరికీ తెలిసిందే. వినోద్‌కాంబ్లి 17 టెస్టులు, 104 వన్డేలు ఆడాడు. మనిందర్‌సింగ్ 2021లోనూ దరఖాస్తుచేయగా ముఖాముఖిపోటీలో అర్హత సాధించలేదు. మదన్‌లాల్ నాయకత్వంలోని క్రికెట్ సలహా కమిటీ చేతన్‌శర్మకు మొగ్గుచూపించింది. చేతన్, మనిందర్ ఒకేకాలంలో క్రికెట్ ఆడారు. ఈసారి సెలక్టర్‌పదవికోసం దరఖాస్తుచేసానని మనిందర్‌జెప్పాడు. దక్షిణజోన్‌నుంచి హైదరాబాద్ మాజీ స్పిన్నర్ కున్వాల్‌జీత్‌సింగ్ దరఖాస్తుచేసారు.

## ఒకేరోజు ముగ్గురు శ్రీలంక క్రికెటర్ల పెళ్లిళ్లు

**కొలంబో:** ముగ్గురు శ్రీలంక క్రికెటర్లు ఒకేరోజుపెళ్లిళ్లు చేసుకున్నారు.అదికూడా ఆఫ్ఘనిస్థాన్‌తో సిరీస్‌మధ్యలో కావడం విశేషం. ప్రస్తుతం శ్రీలంక జట్టు ఆఫ్ఘన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడుతుండగా రెండో వన్డే ముగిసాక మూడురోజుల రెస్ట్ లభించింది. ఈ బ్రేక్‌లో శ్రీలంక క్రికెటర్లు కసున్ రజిత, పతుమ్‌నిస్సక, చరిత్ అసలంకలు పెళ్లిళ్లు చేసుకున్నారు. ఈ ముగ్గురికి శ్రీలంక క్రికెట్‌బోర్డు ట్విట్టర్‌ద్వారా అభినందనలు తెలిపింది. పెళ్లి తంతు ముగిసిన తర్వాత శ్రీలంక జట్టు గ్రాండ్‌గా వేడుకలునిర్వహించింది. ఆటగాళ్లు హిందీ పాటలకు డ్యాన్స్‌చేస్తూ సరదాగా గడిపారు.పార్టీకి సంబంధించిన ఫోటోలు విడియోలను శ్రీలంకక్రికెటర్ లాహిరు మధుశంక షేర్‌చేసాడు. బాలీవుడ్ చార్ట్‌బస్టర్ దేశీ గర్ల్ పెళ్లికొడుకు రజితతోపాటు రమేష్ మెండిస్, ప్రవీణ్‌జయవిక్రమ, దిల్షాన్ ముదషంక,లసిత్ ఎంబల్దేనియా స్టేప్పులేస్తుండటాన్ని విడియోతీసారు. ఈస్టెప్పులు నెట్టింట్ వైరల్ అయ్యాయి. శ్రీలంక అఫ్ఘనిస్థాన్‌మధ్య చివరివన్డే బుధవారం క్యాండీలో జరగనుంది. తొలిమ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ విజయం సాధించగా రెండోమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీనితో ఆఫ్ఘన్ జట్టు 1:0 ఆధిక్యంలో ఉంది. చివరిమ్యాచ్‌లో శ్రీలంక గెలిస్తేనే సిరీస్ సమం అవుతుంది. తొలి వన్డేలో శ్రీలంక ఓడినప్పటికీ నిస్సంక 85 పరుగులతో ఒంటరిపోరాటంచేసాడు. అయినా ఆతిత్యజట్టు 60 పరుగులతేడాతో ఓటమి పాలయింది.



## టి20 జట్టు ప్రక్షాళనపై బిసిసిఐ కసరత్తు




**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌లోనే ఇంటిదారిపట్టడంపై సీరియస్‌గా ఉన్న బిసిసిఐ టి20 జట్టులో పూర్తి ప్రక్షాళనకు నిర్ణయించింది. సీనియర్లను పూర్తిగ ఆపక్కన పెట్టి వచ్చే టి20 ప్రపంచకప్‌నాటికి కుర్రాళ్లతో పోరుకు సిద్ధంకావాలనినిర్ణయించింది. సీనియర్ల భవిష్యత్తుపై హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ మౌనంగా ఉన్నప్పటికీ టి20లనుంచి సీనియర్లను తప్పించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. టి20ల్లో జట్టు పగ్గాలను హార్ధిక్ పాండ్యకు అప్పగిస్తారని అంచనా వేస్తున్నారు. జట్టులోని సీనియర్లు టెస్టులు, వన్డేలపై ఫోకస్‌పెడతున్నారు. క్రికెటర్లు ఎవరినీ రిటైర్‌కావాలని కోరకపోయినా నెమ్మదిగా దశలవారీగా సీనియర్ ఆటగాళ్లను టి20లనుంచి పక్కనపెట్టిఫ్రెష్ టీమ్‌ను 2024 టీ20 ప్రపంచకప్‌కి రెడీచేయాలని బిసిసిఐ నిర్ణయించింది. రిటైర్మెంట్ అనేది క్రికెటర్ల వ్యక్తిగతమని 2023లో పెద్దగా టి20 సిరీస్‌లేవీ లేవని, సీనియర్లు చాలామంది వన్డేలు టెస్టుమ్యాచ్‌ల్లోఫోకస్‌పెడతారని బిసిసిఐ అధికారి చెప్పారు. రిటైర్‌కావొద్దనుకుంటే రిటైర్మెంట్‌ప్రకటించాల్సిన పనిలేదని, వచ్చే ఏడాది చాలామంది సీనియర్లు టి20లు ఆడబోరని ఆయన అన్నారు. 2023లో వన్డేవరల్డ్‌కప్‌తో ఫోకస్‌మొత్తం 50వ ఓవర్ల ఫార్మాట్‌పై ఉంది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న భారత్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగుతుంది. టి20ల్లోలాగే ఇప్పటికీ వన్డేల్లోనూ టీమిండియాకు కచ్చితమైన ప్లేయింగ్ ఎలెవన్ లేకపోవడం సమస్యగా మారనున్నది. 30 ఏళ్లుపైబడిన ఆటగాళ్లను టి20లనుంచి తప్పిస్తారని గతంలోకూడా ప్రచారంజరిగింది. అదేజరిగితే రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లితోపాటు సూర్యకుమార్‌యాదవ్‌సైతం టి20లకు దూరం కావాలి. బంగ్లాదేశ్‌తో సిరీస్‌ముగిసిన తర్వాత టి20 కెప్టెన్సీనుంచి రోహిత్ వైదొలిగే ఛాన్స్‌లేకపోలేదు.

## బిలియనీర్స్‌లో కొత్తగా 9 మంది!

**న్యూఢిల్లీ, నవంబరు 29:** ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు అసాధారణంగా ఉన్నప్పటికీ కుబేరుల సంపద మాత్రం పెరుగుతూనే ఉంది. ఫోర్బ్స్ 100 మంది సంపన్నుల ఉమ్మడి విలువ 25 బిలియన్ డాలర్లు పెరిగి మొత్తం 800 బిలియన్ డాలర్లకు చేరకుంది. రూపాయి బలహీనపడుతున్న తరుణంలో కొంత ప్రతికూల వాతావరణం ఉంది. తొలిపది మంది సంపన్నుల జాబితాలో గౌతమ్ అదానీ రూ.1,211,460.11 కోట్ల సంపదతో మొదటి స్థానంలో నిలిచారు. 2022లో తొలిసారిగా భారతదేశంలో ధనవంతుల జాబితాలో మొదటి స్థానంలో నిలిచారు. ఆ తర్వాతి స్థానంలో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ విలువ రూ.7,10,732.26 కోట్లుగా ఉంది. 2013 తర్వాత తొలిసారిగా ఆయన రెండవ స్థానానికి దిగజారారు. ఇక మూడవ స్థానంలో డీమార్ట్ రిటైల్ చైన్ అధిపతి రాధాకిషన్ ధమానీ రూ.2,22,908.66 కోట్ల సంపదతో నిలిచారు. ప్రస్తుతం డీమార్ట్ కంపెనీ దేశవ్యాప్తంగా 271 రిటైల్ స్టోర్లను కలిగి ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సిన్ తయారీదారు సిరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా చైర్మన్ సైరప్ పూనావాలా ఆస్తుల విలువ రూ.1,73,642.62 కోట్లుగా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ చైర్మన్ శివ్ నాడార్ నాలుగో స్థానంలో రూ.1,72,834.97 కోట్ల సంపదను కలిగి ఉన్నారు. ఒపి జిందాల్ గ్రూప్ చైర్మపర్సన్ మాత్రమే మహిళా బిలియనీర్ సావిత్రి జిందాల్ మొత్తం ఆస్తుల విలువ రూ.1,32,452.97 కోట్లుగా ఉంది. టాప్ పది మందిలో ఉన్న సన్‌ఫార్మాస్యూటికల్‌స వ్యవస్థాపకుడు దిలీప్ షాంఘ్వీ నికర విలువ 1,25,184.21 కోట్లుగా ఉంది. ఇక ఎనిమిదో స్థానంలో ఉన్న హిందూజాబ్రదర్స్ ఆస్తుల విలువ రూ.1,22,761.29 కోట్లుగా ఉంది. తొమ్మిదో స్థానంలో టెక్స్‌టైల్స్ నుంచి సిమెంట్ వరకు అనేక వ్యాపారాలను కలిగి ఉన్న కుమార మంగళం బిర్లా ఆస్తుల నికర విలువ ఫోర్బ్స్ ప్రకారం రూ.1,21,146.01కోట్లుగా ఉంది. చివరగా బజాజ్ కుటుంబం రూ.1,17,915.45కోట్ల ఆస్తులతో పదవస్థానంలో నిలిచింది. 2022 ఫోర్బ్స్ జాబితాలో కొత్తగా తొమ్మిదిమంది చోటు సంపాదించుకున్నారు. ఫల్గుణి నాయర్ జాబితాలో 44వ స్థానంలో ఉండగా, ఎథ్నిక్ గార్మెంట్ మేకర్ రవి మోడీ 50వ స్థానంలో నిలవగా, మెట్రోబ్రాండ్‌లను లిస్ట్ చేసిన షూ మేకర్ రఫీక్ మాలిక్ 89వ స్థానంలో ఉన్నారు.



## పెట్రో డీజిల్ ధరలు ఇలా..

**ముంబై, నవంబరు 29:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర స్వల్పంగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 84.05 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియల్‌లో ఈ ధర 77.24 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. క్రితం ముగింపుతో పోలిస్తే రెండు చోట్ల రెండు నుంచి మూడు డాలర్ల మేర పెరుగుదల కనిపించింది. ఇదివరకటితో పోలిస్తే ఈ ధర చాలా తక్కువే. ఈ పరిస్థితుల మధ్య ఆయిల్ కంపెనీలు పెట్రోల్ డీజిల్ ధరలు జారీచేశాయి. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, డీజిల్ ధర రూ.89.62, ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి 106.35కు దిగివచ్చింది. డీజిల్ ధర రూ.97.27 నుంచి 94.28కి తగ్గింది. కోల్‌కతాలో లీటరు పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో లీటరు పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో లీటరు పెట్రోల్ ధర రూ.101.24, డీజిల్ ధర రూ.87.89, లక్నోలో లీటరు పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38లుగా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38లుగా రికార్డయింది. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.109.66 డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04, తిరువనంతపురంలో పెట్రోల్ 107.87, డీజిల్ ధర రూ.96.67గా నమోదైంది.



## హెచ్‌సిఎల్ టెక్‌కు స్విస్ సంస్థ భారీ ఆర్డర్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** స్విట్జరాండ్ కంపెనీ ఎస్ఆర్ టెక్నిక్స్ నుంచి కొన్నేళ్లపాటు అమల్లో ఉండే కాంట్రాక్ట్‌ను కుదుర్చుకున్నట్లు దేశీయ ఐటి దిగ్గజం హెచ్‌సిఎల్ టెక్నాలజీ తాజాగా పేర్కొంది. ఆర్డర్‌లో భాగంగా టెక్నిక్స్ కార్యకలాపాలను డిజిటల్ రూపేణా మార్పు చేసేందుకు అనుగుణమైన సర్వీసు లందించే టెక్నిక్స్ కొన్ని సర్వీసులు అందించనున్నట్లు తెలియచేసింది. వైమానిక నిర్వహణ, రిపేర్, ఓవర్‌హాల్ భాగస్వామ్య సంస్థలతో కలిసి పనిచేస్తోంది. యూరప్, అమెరికా, ఆసియా, మధ్యప్రాచ్యంలో బిజినెస్ డెవలప్‌మెంట్ కార్యాలయాలను కలిగి ఉంది. ప్రపంచవ్యాప్తంగా 500 కస్టమర్లకు విమానాల ఇంజిన్లు, ఎయిర్‌ఫ్రేమ్, విడిభాగాలు, సాంకేతిక మద్దతుతో పాటు అవసరమైన సేవలు సమకూరుస్తోంది. కాగా హెచ్‌సిఎల్ టెక్నాలజీ డీల్ విలువను వెల్లడించలేదు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరో సెషన్‌లోనూ లాభపడ్డాయి. మంగళవారం ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు ఇంట్రాడేలో సరికొత్త జీవనకాల గరిష్టాన్ని నమోదు చేశాయి. సెన్సెక్స్ 62,887.40 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరి చివరికి 177.84 పాయింట్లు పెరిగింది. నిఫ్టీ కూడా 55.30 పాయింట్లు పెరిగి 18,618.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.67 వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, డాక్టర్ రెడ్డీస్, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్ కంపెనీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఐటిసి వంటి షేర్లు లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్ సర్వ్, మారుతి సుజుకి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టపోయాయి. చమురు ధరలు దిగిరావడం, రూపాయి విలువ స్థిరంగా నమోదవడం వంటివి మార్కెట్లకు దోహదం చేశాయి. మరోవైపు మంగళవారం ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి వంటి దిగ్గజషేర్లు రాణించడం కూడా మార్కెట్లకు అండగా నిలిచింది. గత రెండు రోజుల్లో జెకె టైర్ స్టాక్ ధర 18శాతానికిపైగా లాభపడింది. గత ఐదు నెలల్లో ఈ స్టాక్ విలువ రెండింతలు కావడం విశేషం. ఇంట్రాడేలో ఈ షేరు 3.5శాతం పెరిగి రూ.204 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరకు 0.90 శాతం పెరిగి రూ.195.30 వద్ద నిలిచింది. భవిష్యత్తు వృద్ధి ఆందోళనల నేపథ్యంలో లారస్ ల్యాబ్ షేర్లకు మంగళవారం అమ్మకాల సెగ తగిలింది. దీంతో షేరు ధర 9.29 శాతం క్షీణించి రూ.408.50 వద్ద నిలిచింది. ఐడిబిఐ బ్యాంకు ప్రైవేట్ రంగ బ్యాంకుగానే కొనసాగుతుందని ఆర్థికశాఖ పునరుద్ఘాటించిన నేపథ్యంలో సంస్థ షేరు గత నాలుగు రోజుల్లో 15శాతం పెరిగింది. ఇంట్రాడేలో 55.60 రూపాయల వద్దకు చేరి యేడాది గరిష్టాన్ని అధిగమించింది.




## వాణిజ్యం

## యుకెలో వారానికి నాలుగు రోజులే పని

**లండన్, నవంబరు 20:** మల్టీ నేషనల్ కంపెనీలలో వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు కావడం తెలిసిందే. కానీ యునైటెడ్ కింగ్‌డమ్‌లోని వంద కంపెనీలు దీనిని మరింత కుదించాయి. వారానికి నాలుగు రోజులు పని చేస్తే చాలని తమ ఉద్యోగులకు ఆఫర్ ఇచ్చాయి. అది కూడా జీతంలో ఎలాంటి కోత పెట్టకుండా, పని గంటలను సర్దుబాటు చేయకుండా, నాలుగంటే నాలుగు రోజులు మాత్రమే పనిచేయాలని సూచించాయి. ఈ కొత్త విధానాన్ని కంపెనీలో శాశ్వత ప్రాతిపదికన అమలు చేయాలని నిర్ణయించాయి. దీని వల్ల ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని, కంపెనీ ఉత్పాదకతలో మార్పులేదని వెల్లడించాయి. నాలుగు రోజుల పని విధానాన్ని అమలు చేస్తున్న వంద కంపెనీల్లో రెండు ప్రముఖ కంపెనీలు కూడా ఉన్నాయని 'ది గార్డియన్' ఓ కథనాన్ని ప్రచురించింది. అవి ఆటమ్ బ్యాంకు, గ్లోబల్ మార్కెటింగ్ కంపెనీ అవిన్. ఒక్కో కంపెనీలో సుమారు 450 మందికిపైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ కొత్త పాలసీని అమలు చేశాక కంపెనీ పనితీరు ఎలా ఉందనేది అవిన్ సిఇఒ ఆడమ్ రాస్ వెల్లడించారు. ఉద్యోగుల పనివేళలను నిజాయితీగానే తగ్గించినట్లు రాస్ చెప్పారు. ఐదు రోజుల పని గంటలను కుదించి నాలుగు రోజులను సర్దుబాటు చేయలేదని వివరించారు. ఈ కొత్త పాలసీని అమలు చేశాక కంపెనీ ఉత్పాదకత కొంచెం కూడా తగ్గలేదని తెలిపారు. తమ ఉద్యోగులు సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్నారని, నిపుణులైన ఉద్యోగులు సంస్థలోనే కొనసాగుతున్నారని చెప్పుకొచ్చారు. ఉద్యోగుల వలసలను ఇది అడ్డుకుంటుందని వివరించారు. కాగా యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జి, ఆక్స్ ఫర్డ్, బోస్టన్ యూనివర్సిటీలకు చెందిన పరిశోధకులు సుమారు 3,300 మంది ఉద్యోగులు ఉన్న 70 కంపెనీలలో ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తూ, ఫలితాలను పరిశీలిస్తున్నారు.



## దేశవ్యాప్తంగా జియో సేవలకు బ్రేక్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** దేశవ్యాప్తంగా రిలయన్స్ జియో నెట్‌వర్క్‌లో సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. కొంత మంది యూజర్లు సోమవారం నుంచే ఈ అనుభవాలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో తమ ఇబ్బందులను సోషల్ మీడియా వేదికలపై ఇతరులతో పంచుకుంటున్నారు. కాల్స్, ఎస్ఎంఎస్‌లు చేసుకునేందుకు నెట్‌వర్క్ పనిచేయడం లేదు. అలాగే ఇంటర్నెట్ బ్రౌజింగ్‌లోనూ సమస్యలు ఉన్నట్లు యూజర్లు మొత్తుకుంటున్నారు. వోల్టే సింబల్ మంగళవారం ఉదయి నుంచి కనిపించడం లేదు. దీంతో కాల్స్ చేసుకోలేని పరిస్థితి ఉంది. సాధారణంగా కాల్స్‌కే సమస్యలు ఎదురవుతున్నప్పుడు 5జి సేవలను అందించేందుకు మీరు ఎలా ప్లాన్ చేస్తున్నారు? అంటూ ఓ యూజర్ ప్రశ్నించాడు. కొందరు యూజర్లకు ఇంటర్నెట్ బ్రౌజింగ్‌లోనూ సమస్యలు ఉన్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు జియో నెట్‌వర్క్‌లో సమస్యలు ఎదురైనట్లు తెలుస్తోంది. మొబైల్ నెట్‌వర్క్‌లో సమస్యలను ట్రాక్ చేసే డౌన్ డిటెక్టర్ పోర్టల్ చెబుతున్న దాని ప్రకారం, 37 శాతం మంది యూజర్లు తమకు సిగ్నల్ రావడం లేదంటున్నారు. 37శాతం మంది కాల్స్, ఎస్ఎంఎస్‌లు చేసుకోలేక పోతున్నట్లు, 26శాతం మంది యూజర్లు మొబైల్ ఇంటర్నెట్‌లోనూ సమస్యలు ఉన్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా ఢిల్లీ, అహ్మదాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా పట్టణాల నుంచి యూజర్లు ఈ సమస్యలను ఎత్తి చూపుతున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.